సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 23 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 241

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ త్రయోదశి రా. 8.52, కృత్తిక మ.2.20 వర్జ్యం తె.5.19 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.23 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.59 నుండి 3.51 వరకు

## ఉద్రిక్తతలను తగ్గించడం
# మీ లక్ష్యం కావాలి



● ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రధాని ● ఇరాన్ అధ్యక్షుడితో దౌత్యం కోసం ప్రధాని మోడీ పిలుపు ● అణు సౌకర్యాలను వాడుతామనటం సరికాదని వెల్లడి ● యురేనియంను అభివృద్ధి చేయకుండా నిరోధించే లక్ష్యంవైపుగా పయనించాలి ● ఖమేనీతో తన సంభాషణపై ఎక్స్‌లో ప్రధాని పోస్టులు

ఇరాన్ భూగర్భ అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఇరుకున పడిన దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్తో మాట్లాడుతూ, "తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, సంభాషణలు మరియు దౌత్యం" కోసం పిలుపునిచ్చారు. ఇటీవలి ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితి గురించి మేము వివరంగా చర్చించాము. ఇటీవలి ఉద్రిక్తతలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుకు సాగడానికి మరియు ప్రాంతీయ శాంతి, భద్రత మరియు స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి తక్షణ ఉద్రిక్తత తగ్గింపు, సంభాషణ మరియు దౌత్యం కోసం మా పిలుపును పునరుద్ఘాటించారు" అని ప్రధాని మోదీ ఎక్స్‌లో రాశారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి ఇజ్రాయెల్ చేస్తున్న ప్రయత్నంలో తనను తాను చొప్పించుకుని, అమెరికా నేడు దేశంలోని మూడు ప్రదేశాలపై దాడి చేసింది.

వివరాలు లోపలి పేజీల్లో

## సింగయ్య మృతి కేసులో
# ఏ-2గా జగన్

సంఘటనలో పాల్గొన్న వ్యక్తుల కోసం పోలీసుల అన్వేషణ



2లో

బాంబులేస్తే నోబెల్ శాంతి
## బహుమతి ఇచ్చేస్తారా?
లాజిక్ వాదనలు వినిపిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్



వివరాలు-6లో



## సజ్జలపై క్రిమినల్ కేసు
రాజధాని మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యం

వివరాలు లోపలి పేజీల్లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా
## అభివృద్ధి చేస్తాం



3లో

● జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి ● ఆయిల్ పామ్ పంట విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు ● శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి ● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## నెల్లూరు వీఆర్ హైస్కూలు
# పునరుద్ధరణ...

మంత్రి నారా లోకేశ్ స్పందన

నెల్లూరు నగరంలో రెండున్నర శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెంకటగిరి రాజా వారి (విఆర్) ఉన్నత పాఠశాలను పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరి నారాయణను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా తన స్పందనను తెలియజేశారు.

వివరాలు-2లో



## నాన్ టాక్స్ రెవెన్యూపై
# దృష్టి సారించండి

● సచివాలయంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటల్ సబ్ కమిటీ సమావేశం
● సబ్ కమిటీ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటల్ సబ్ కమిటీ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమవేశం నిర్వహించారు.



3లో

## అంతా ఇంతే!




ఇరాన్ అధ్యక్షుడు సార్, ట్రంప్‌కు ఫోన్ చేసి ఓ మాట చెప్పమంటున్నారు

సంక్షేమం, అభివృద్ధి
## వికసిత్ భారత్ లక్ష్యం



2లో

● మహిళల అభ్యున్నతికి పలు పథకాలు ● బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పురందేశ్వరి

## వేగంగా స్థలాల గుర్తింపు పూర్తి

● మొదటి త్రైమాసికంలోనే రికార్డు స్థాయిలో స్థలాల గుర్తింపు ● త్వరలో నూతన జీపీ, అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన- మంత్రి సీతక్క



3లో

## బీసీల ఉద్యమానికి
# మద్దతు ఇవ్వండి



3లో

● గత 50ఏళ్లకు పైగా మీరు చేస్తున్న పోరాట ఫలితమే బడుగుల జీవితాలకు వెలుగు ● బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం : కవిత ● బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్ధతు కోరిన కవిత ● రాజ్యాధికారంలో బీసీలకు వాటా రాజ్యాంగం కల్పించిన హక్కు : కృష్ణయ్య ● 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ ● కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అమలు చేయాలి

## సీఎం యోగా
# గేమ్ ఛేంజర్



● యోగాను ప్రోత్సహించేలా కార్యాచరణ ప్రణాళికలు ● యోగాను, పర్యాటకాన్ని అనుసంధానం చేస్తాం ● హోం మంత్రి అనిత

వివరాలు-2లో



## సీఎం యోగా గేమ్ ఛేంజర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగా గేమ్ ఛేంజర్ అని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. యోగా ప్రాధాన్యతను ఆయన లోకానికి తెలియ చేశారని, పీఎం నరేంద్ర మోది ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఎంతో సంతోషించారని ఆమె మీడియాతో ఉన్నారు. ప్రస్తుతం వురుగుమందులు, ఎరువులతో భూమి విషతుల్యమైందని, ఇటువంటి భూమిలో పండే ఆహారం మనం తీసుకుంటున్నాం. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన పంజాబ్ నుంచి రోజూ ఢిల్లీకి క్యాన్సర్ రోగులు వెళ్తున్నారని చెప్పారు. కాలు విరిగినా, గుండెకు ఆపరేషన్ జరిగినా శరీరం దెబ్బతింటుంది. అందుకే రోజు గంటపాటు యోగా చేయాలి. యోగాను ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందిస్తాం. యోగా, నేచురోపతి, ఆయుర్వేదం, ప్రకృతి వ్యవసాయం గేమ్ చేంజర్ అవుతాయి. యోగాతో హింసాప్రవృత్తి తగ్గి, శాంతి కలుగుతుంది. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో యోగా మరింత విస్తృతమవుతోంది. యోగా, పర్యాటకాన్ని అనుసంధానం చేస్తాం. దీంతో ఎక్కువమంది యువతకు ఉపాధి లభిస్తుంది. ఆయిల్ వాడకం, ఉప్పు తినడం తగ్గించాలనే ప్రధాని సూచన అందరం పాటించాలి. ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆస్పత్రికి వెళ్లాల్సిన పని ఉండదు. వైద్యం, వ్యవసాయ రంగాల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఏర్పాట్లు, నిర్వహణ భేష్ విశాఖలో యోగా డే నిర్వహణకు అవకాశం ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు. మంత్రులు, అధికార యంత్రాంగం బాగా పనిచేశారు. ప్రత్యేకించి విశాఖ జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో చిన్నపాటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లుచేశారు. టెక్నాలజీ ఉపయోగించి కంట్రోల్‌రూమ్‌ల ద్వారా పర్యవేక్షించారు. ప్రజాప్రతినిధులంతా సంఘీభావంతో పనిచేశారు. విశాఖ అంటే నాకు అమితమైన అభిమానం. విశాఖ కలెక్టరేట్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. హుద్‌హుద్ సమయంలో నగరం సాధారణ స్థితికి చేరుకునేంత వరకూ 11 రోజులు ఇక్కడే బస చేశాను. హుద్‌హుద్ తుఫాన్ తరువాత దీపావళి పండుగ రోజు బాణసంచా కాల్చవద్దని పిలుపునిస్తే విశాఖలో ఒక్కరు కూడా టపాసులు కాల్చలేదు. ఇప్పుడు యోగాలో పాల్గొనాలని పిలుపునిస్తే అర్ధరాత్రి రెండు గంటల నుంచే ప్రజలు వచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశాను.

# నేడు తొలి అడుగు సమీక్ష

- అన్ని జిల్లాల కలెక్టర్లు, హెచ్‌వోడీలు, సెక్రటరీలు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు హాజరు
- ఏడాది సంక్షేమంపై సమీక్ష.....అభివృద్ధిపై అవలోకనం భవిష్యత్ పై కార్యాచరణ
- తొలి ఏడాది ప్రోగ్రెస్ వివరించి.... రెండో ఏడాది లక్ష్యాలపై చర్చించేందుకు సమావేశం
- సమస్త అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా కార్యక్రమం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిన సందర్భంగా పై సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రత్యేక సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. సోమవారం సాయంత్రం 4 గంటలకు రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమం జరగనుంది. వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సుపరిపాలనలో తొలి అడుగు సమావేశాన్ని నిర్వహించనున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిన జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించినా.. అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం దృష్ట్యా వాయిదా వేశారు. రేపటి సమావేశంలో ఏడాదిలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, అందించిన సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని సమీక్షించుకునేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలన్న అంశంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. అమరావతిలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్వోడీలు, సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు హాజరు అవుతారు.

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలపైనా దృష్టి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక, పాలనా విధ్వంసాలను సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా నడిపిస్తోంది. స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ లాంటి దీర్ఘకాలిక ప్రణాళికల్ని కూడా కూటమి ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి పరిశ్రమలు-పెట్టుబడులను తీసుకురావటం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన తదితర అంశాల్లో వేగంగా అడుగులు వేస్తోంది. ఏడాదిలో చేసిన సుపరిపాలనను సమీక్షించుకునేందుకు-రాష్ట్ర భవిష్యత్ కోసం చేసిన ప్రణాళికల్ని వివరించేలా 'సుపరిపాలనలో తొలిఅడుగు' అనే పేరిట ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఇదే సమయంలో ఈ ఏడాది ఏం చెయ్యాలి...ఎలాంటి లక్ష్యాలను సాధించాలి అనే అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత ఏడాది ప్రోగ్రెస్ రిపోర్ట్ వివరిస్తూ....ఈ ఏడాది చేపట్టే కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి వచ్చే అధికారులతో సమావేశం ముగిసిన తరువాత..అందరితో కలిసి సిఎం, మంత్రులు అక్కడే డిన్నర్ చేయనున్నారు.

# నెల్లూరు వీఆర్ హైస్కూలు పునరుద్ధరణ...

## మంత్రి నారా లోకేశ్ స్పందన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు నగరంలో రెండున్నర శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెంకటగిరి రాజా వారి (విఆర్) ఉన్నత పాఠశాలను పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరి నారాయణను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా తన స్పందనను తెలియజేశారు.

మంత్రి నారాయణ ఎంతో పట్టుదలతో, ఆయన విద్యాభ్యాసం చేసిన పాఠశాలను పూర్తిస్థాయిలో డిజిటల్ మయం చేసి, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారని లోకేశ్ ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ లోపాలతో మూసివేసిన ఈ చారిత్రక పాఠశాలలో ప్రస్తుతం అడ్మిషన్లు పూర్తయ్యాయని బోర్డు పెట్టే పరిస్థితి రావడం నిజంగా గొప్ప మార్పునకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇది విద్యాభివృద్ధి పట్ల ప్రస్తుత ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్లో ఒక ఆదర్శవంతమైన విద్యా వ్యవస్థను రూపొందించేందుకు గత ఏడాది కాలంగా తాను చేస్తున్న కృషికి, మంత్రి 'నారాయణ మాస్టారు' అందిస్తున్న సహకారం ఎంతో ప్రశంసనీయమని లోకేశ్ ఈ సందర్భంగా కొనియాడారు. విద్యారంగంలో నారాయణ గారి అనుభవం, మార్గనిర్దేశం రాష్ట్ర విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి, పాతూరి నాగభూషణం, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలని, వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమని, అందరికీ సంక్షేమం, దేశం అభివృద్ధి సాధించడమే వికసిత్ భారత్ లక్ష్యమని ఆమె అన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి వికసిత్ భారత్ లక్ష్యం

- మహిళల అభ్యున్నతికి పలు పథకాలు
- బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పురందేశ్వరీ

**డ్రోన్‌ల కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. :** రైతులు, యువత, మహిళలను అభివృద్ధి పథంలో నడపాలని, యువతకు వివిధ రూపాల్లో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయూతను ఇస్తున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు పెట్టుకునే అవకాశం కల్పించారని, డ్రోన్‌ల కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. అందులో ఎనిమిది లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రెండు లక్షలతో వ్యవసాయానికి ఈ డ్రోన్‌లు వాడుకోవచ్చునని ఆమె అన్నారు.

**రైతులకు ప్రతి ఏడాది రూ. 6వేలు.. :** రైతుల కోసం ప్రతియేడాది రూ. 6 వేలు కేంద్రం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అదనంగా డబ్బులు ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఫసల్ భీమా యోజన ద్వారా రైతులకు సహకారం అందిస్తోందని, రైతు సుభిక్షంగా ఉంటే.. దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్ట బద్ధత ఇచ్చి, బిసీ కులాలకు అండగా నిలిచారన్నారు. ఎస్సీ కులాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తోందని, బీజేపీ అంటే ఎస్సీలకు వ్యతిరేకం అని విపక్షాలు ప్రచారం చేశాయని.. అయినా ప్రజలు మోదీ సమర్థవంతమైన పాలనను నమ్మారని అన్నారు. అంబేద్కర్‌ను గౌరవించిన ఏకైక పార్టీ, ఆయన ఆశయాలను అమలు చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని పురందేశ్వరి పేర్కొన్నారు.

**అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ రాజకీయం.. :** వాజ్‌పేయి హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చారని, ఆయన నడయాడిన నేల, నివాసం ఉన్న ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందని పురందేశ్వరి అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయం చేసిందని.. అంబేద్కర్ కోసం అసలు కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ జమానా నుంచి కాంగ్రెస్ వాళ్లు అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేను ప్రధాని అయ్యానని మోదీ గర్వంగా చెప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 22 సార్లు సవరించినా.. అది ప్రజల కోసమేనని చెప్పారు. ప్రభుత్వాలను కూలదోయడానికి, వాక్ స్వాతంత్ర్యం హరించడానికి రాజ్యాంగాన్ని మార్చలేదని, ఎస్సీ మోర్చా సమావేశం ద్వారా ఈ పరిణామాలను తాము ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. యోగా డే సందర్భంగా రెండు గిన్నిస్ రికార్డులు ఏపీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. 23వ తేదీన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా నివాళులు అర్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ దివస్‌తో పాటు, తల్లి పేరుతో ఒక్ మొక్కను నాటే కార్యక్రమం చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు చేపట్టి ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో స్మార్ట్ దోపిడీ రోజురోజుకు అధికమవుతుంది. ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా స్మార్ట్ మీటర్ల బిగింపు వడివడిగా సాగిపోతుంది .ఒక్క సిపిఎం మినహా ఈ విధానాన్ని వ్యతిరేకించే పార్టీ రాష్ట్రంలో కానరావడం లేదు . పాలక ప్రతిపక్షాలు నోరెత్తలేని స్థితిలో ఉన్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలపై బండెడు భారంపడుతుంది. మన దేశం పెట్టుబడి దారీ వ్యవస్థ గుత్తాధిపత్యం లోకి జారుకుంటోంది. అందుకు ప్రభుత్వాలు ఒక్కో రంగాన్ని ప్రైవేటు పరం చేస్తోంది. కొన్ని కొన్ని వస్తువులు, కొన్ని అవసరాలు ప్రజలకు బాగా చేరువయ్యాయి. అవి లేనిదే ఒక గంట కాదుగదా ఒక్క నిముషం కూడా గడిచేది లేదు అన్నట్లుగా వుంది. అవి మన శరీరంలో ఒక భాగమై పోయాయి. సెల్ ఫోన్ , ఇంటర్ నెట్ లేనిదే ఒక్క క్షణం గడవదు. మరి వీటన్నిటినీ నడిపించే వస్తువు ఒకటి వుంది. అదే విద్యుత్.ఈ విద్యుత్ వినియోగం అనేది రోజు రోజుకు పెరుగుతోంది. సామాన్యునికి బాగా చేరువయ్యింది. ప్రభుత్వాలు కూడా బడుగు , బలహీన వర్గాల గృహాలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నాయి. దానితో ఇది ఒక లాభసాటి వ్యాపారంగా గుర్తించిన పెట్టుబడి దారీ వర్గం ముందు విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి ప్రవేశించి , విద్యుత్తును ప్రభుత్వాలకు అమ్ముకోవడం మొదలు పెట్టాయి. నేడు నూరు శాతం ప్రైవేటీకరణకు సిద్ధమైన ప్రభుత్వాలు ఇప్పుడు పంపిణీ రంగంలోకి అడుగులు వేసాయి. మొత్తం విద్యుత్ రంగ వ్యవస్థనే గుప్పిట పెట్టుకునేందుకు పావులు కదువుతున్నాయి. విద్యుత్తుకు ముడి సరుకయిన బొగ్గు కోసం బొగ్గు గనుల కేటాయింపు మొదలు , బొగ్గు ఎగుమతులు దిగుమతుల కొరకు అవసరమైన ఓడలు , ఓడ రేవులను ఒక్కొక్కటిగా ఆక్రమించుకున్న అదానీ , ఇప్పుడు ఎ.పి లో విద్యుత్ పంపిణీ రంగంలోకి అడుగులు వేసారు . రాబోయే కాలంలో ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థ లైన ఎస్.పి.డి.సి.ఎల్ , సి.పి.డి.సి.ఎల్ , ఇ.పి.డి.సి.ఎల్ లాంటివి అదానీ పవర్, అంబానీ పవర్ గా మారబోతున్నాయి. ట్టుబడి దారీ వర్గానికి చేరువ చెయ్యడానికి సంస్కరణల పేరిట విద్యుత్ శాఖను మొదటగా వ్యూహాత్మకంగా విడగొట్టి ఇప్పుడు ఒక్కొక్కటిగా మింగి వేస్తున్నారు. రాజకీయ పార్టీలు వీటికి కొమ్ముకాస్తూ వారికి అనుకూల నిర్ణయాలు చేస్తున్నాయి. రాజకీయ పార్టీలు అధికారంలో ఉంటే ఒక మాట , ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట మాట్లాడు తుంటాయి. అంతిమంగా పెట్టుబడిదారీ పెత్తందార్ల రంగ ప్రవేశంతో అందరూ నోరు మూసుకుంటారు. బి.జె.పి విధానాలకు

# స్మార్ట్ మీటర్ల దోపిడీ

- ప్రజలపై బండెడు భారం
- వడివడిగా మీటర్ల బిగింపు
- నోరెత్తని రాజకీయ పార్టీలు

గత వై.సి.పి ప్రభుత్వం దాసోహం అయ్యింది. కారణం వై.సి.పి అధినేతపై ఉన్న కోర్టు కేసుల బూచి దృష్ట్యా లొంగి పోయింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టి.డి.పి విద్యుత్ పంపిణీ లెక్కించే మీటర్ల మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ మీటర్లను పగులగొడతామని హెచ్చరించడం జరిగింది. ఎన్నికలు దగ్గరపడుతున్న దృష్ట్యా వై.సి.పి మీటర్ల బిగింపు ఆపింది.

ఇదిలావుండగా ప్రభుత్వం. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తామని, ధరలు పెంచబోమని, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చింది టి.డి.పి అని , ఇప్పుడు విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు చాపకింద నీరులా మొదలు పెట్టిందని , అప్పుడు వ్యతిరేకించిన వారు , నేడు ఎలా అమలు చేస్తున్నారని సిపిఎం నాయకులు రోడ్డెక్కారు. అదానీ స్మార్ట్ మీటర్లను ముందుగా పరిశ్రమలకు , ప్రభుత్వ కార్యాలయాలకు బిగింపు పూర్తి చేసారు. ఈ స్మార్ట్ మీటర్లు అధికంగా తిరుగు తున్నాయని బిల్లింగ్ ఎక్కువ వస్తోందని పారిశ్రామిక వేత్తలు గగ్గోలు పెడుతున్నారు. అది నిజమవ్వొచ్చని అధికారులు చెబుతున్నారు. కెపాసిటర్లు బిగించుకుంటే రీడింగ్ మాములుగా వస్తుందని అధికారులు చెబుతున్నారు. మరలా ఆ ఖర్చు ఆయా సంస్థలే భరించు కోవాలని అధికారులు చెబుతున్నారు. వాటి ఖర్చులు చాలా అధికమని పారిశ్రామిక వర్గాలు వాపోతున్నాయి. ఇప్పుడు ఇళ్లకు ప్రీ పెయిడ్ మీటర్లు బిగింపు మొదలు పెట్టారు.అక్కడితో కలకలం బైలుదేరి అక్కడక్కడా నిరసన కారులు మీటర్లను పగుల గొట్టడంతో , కొన్నిచోట్ల మీటర్లను లాక్కుని బిగింపు దార్లను వెళ్లగొట్టడంతో కొన్ని అరెస్టులు జరిగాయి. ప్రతిపక్షాలకు ఆయుధం దొరికింది. విద్యుత్తును వినియోగించకున్నా మీటర్లు తిరుగుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. వై.సి.పి ప్రభుత్వ కాలంలో ముందుగా రైతులకు స్మార్ట్ మీటర్లు బిగింపుకు బైలుదేరగా , కొన్ని చోట్ల అడ్డగించగా , అసలు వ్యవసాయానికి విద్యుత్ వినియోగం ఎంత ఉందో తెల్సుకుంటామని , వాటి లెక్కలు తేల్చుతామని చెప్పి బిగింపుకు బైలుదేరారు.అదే విధంగా గృహ , పారిశ్రామిక. వాణిజ్య రంగాలకు ప్రీపెయిడ్ మీటర్ల బిగించాలని నిర్ణయించారు. అసలు ఈ మీటర్లు ఎందుకు బిగించవల్సి వస్తోంది అనే దానికి వై.సి.పి ప్రభుత్వం చెప్పిన సాకు, కేంద్ర ప్రభుత్వ రీ వ్యాంప్డ్ డిస్టిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (రా ) కింద చేరితేనే ఇంధన సంస్థల అభివృద్ధికి నిధులు లభిస్తాయని చెప్పింది. దరిమిలా స్మార్ట్ మీటర్ల బిగింపుకుటెండర్లు పిలిచారు. ఈ టెండర్లలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన గుండా లో ( పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ) ఎన్ ప్యానల్ అయిన సంస్థలు మాత్రమే టెండర్లు దాఖలు చేసే అవకాశం కల్పించారు. అంటే బైటి సంస్థలు పోటీకి రాకుండా మొగ్గలోనే తుంచివేసారు. టెండర్లు తెరిచి షిర్డీ సాయి, అదానీ సంస్థలు బిడ్లు దక్కించు కున్నాయని ప్రకటించి, సంప్రదింపుల చర్చల అనంతరం గ్రామీణ ప్రభుత్వంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కు , పట్టణ ప్రాంతంలోని వాణిజ్య , పారిశ్రామిక సంస్థలకు , నెలకు 200 పైగా వాడే గృహ వినియోగ దారులకు అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగింపుకు ఆదేశాలిచ్చింది వై.సి.పి ప్రభుత్వం. ఇందులకు సింగిల్ పేజ్ వినియోగ దారులకు నెలకు 86/- రూ.లు , త్రీ పేజ్ వినియోగ దారులను నెలకు 196/- రూ.ల చొప్పున 92 నెలల పాటు చెల్లించాలని ఆదేశాలిచ్చారు. మీటర్ రీడింగ్ లో ఎలాగు త్రీ పేజ్ వారికి ధరలు ఎక్కువగా ఉంటాయి. మీటర్ బిగింపులో రెండు రకాల ధరలు ఎందుకో ఎవరికీ అర్థం కాదు. మీటర్ ఖరీదు బహిరంగ మార్కెట్ లో 3 వేలు కూడా చేయదు , సింగిల్ పేజ్ కు 7,912/- , త్రీ పేజ్ కు 16,192/- భారం మోపారు. టెండర్లు పూర్తయ్యే సమయానికి ఎన్నికలు సమీపించడంతో , అంతకు ముందే యూనిట్ ధరలను 7,8 సార్లు పెంచడంతో వ్యతిరేకత రావడంతో బిగింపును వాయిదా వేయడం జరిగింది. ఈ నిర్ణయం వై.సి.పి ఓటమికి కొంత మేర కారణమైనది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చింది. హానీమూన్ పీరియడ్ ముగిసింది. కేంద్రంలో వుంది బి.జె.పి కూటమి ప్రభుత్వం . దానికి దత్త పుత్రుడు అదానీ. ఇక ఆయన ఊరు కుంటాడా ? అదానీ సంస్థ వత్తిడి తేవడం మొదలు పెట్టింది. అనేక తర్జన భర్జనల అనంతరం రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని అంచనా వేసిన ప్రభుత్వం రైతుల బోర్లకు మీటర్ల బిగింపును నిలుపుదల చేసింది. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ తో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది కూటమి ప్రభుత్వం. పట్టణ ప్రాంతాల్లోని వాణిజ్య , పారిశ్రామిక , ప్రభుత్వ కార్యాలయాలకు, నెలకు 200 పైగా వినియోగించే గృహస్తులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పనిని మూడు ప్రభుత్వ విద్యుత్ సంస్థలు మొదలు పెట్టాయి. మొదట పరిశ్రమలు , వాణిజ్య వినియోగ దారులకు అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించగా బిల్ రీడింగ్లు ఎక్కువ వస్తోందని గగ్గోలు పడసాగారు. మీటర్లు ఎలా పనిచేస్తున్నాయో క్షేత్ర స్థాయి పరిశీలనా లేకుండా , అప్పటి కప్పుడు తెచ్చి బిగించడేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. కెపాసిటర్లను వాడితే విద్యుత్ తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. సంస్కరణలు చేపట్టకపోతే నిధులు కేంద్రం ఇవ్వదని ఒక పక్క చెబుతూ , వ్యవసాయ దారులకు బిగింపు ఎలా ఆపివేశారని, వారికి ఎలా ఆపారో. మాకు అలా ఆపాలని వినియోగదారులు వాదిస్తున్నారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ రద్దు చేయగా లేనిది అదానీ మీటర్లను ఎందుకు రద్దు చెయ్యరని ప్రశ్నిస్తున్నారు. గతంలో మీటర్లను పగుల గొట్టాలని టి.డి.పి చెప్పి , ఇప్పుడు ఎందుకు బిగిస్తున్నారని సిపిఎం పార్టీతో పాటు ఇతర ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ఇక్కడ విశేషం ఏమిటంటే వై.సి.పి నిరసనలను చెయ్యదు. చేస్తే అక్కడ మోడీకి కోపం వస్తుంది. కూటమి ప్రభుత్వం కాబట్టి టి.డి.పి కి అమలు చేయించ వల్సిన ప్రత్యేక పరిస్థితి. ఆదానీపై ఈగ వాలనివ్వదు మోడీ ప్రభుత్వం. నష్టం వచ్చే ఏ పనినీ అదానీ నెత్తి నెట్టుకోడు. ఇతరుల సంస్థలను గుంజుకోవడమే ఆయన పని. మరి సొంతంగా వేసిన టెండర్లను రద్దు చేస్తే ఊరుకుంటాడా ? మహారాష్ట్ర ప్రభుత్వం గృహస్తులకు జూన్ 15 నుండి ప్రీ పెయిడ్ మీటర్ల బిగింపును తాత్కాలికంగా విరమించింది. సెల్ ఫోన్ మాదిరి ప్రీపెయిడ్ మీటర్లలో ముందే డబ్బు చెల్లించాలి. డబ్బు సరిపడా ఉన్నంత వరకే విద్యుత్ సరఫరా జరిగి , డబ్బు సున్నాకు రాగానే విద్యుత్తు ఆగిపోతుంది. వెంటనే మనం డబ్బు ఆన్ లైన్ లో వేయగానే విద్యుత్ వస్తుంది.కాకపోతే ఎంత విద్యుత్తును వినియోగిస్తున్నామో రోజువారీ చేతిలో ఉన్న సెల్ఫోన్ లో తెలిసిపోతుంది. దాన్ని బట్టి విద్యుత్ ఆగిపోకుండా ముందే డబ్బు జమచేస్తూ ఉండాలి. సెల్ ఫోన్స్ లేని చదువు రాని వారు ఏమి చెయ్యాలి ? ఒకవేళ అందరికీ స్మార్ట్ ఫోన్లు ఉండక పోవచ్చు. ఒకవేళ ఫోన్ ఉన్నా ఆన్ లైన్ సేవలు వారికి తెలియక పోవచ్చు. బిల్ ఎక్కువ రాకుండా వేల ధరల్లో ఉన్న కెపాసిటర్లు సొంత ఖర్చుతో అదనంగా బిగించు కోవాలని విద్యుత్ శాఖ అధికారులు చెలవిస్తున్నారు .

## తమిళనాడులో పవన్
## మురుగ భక్తర్గళ్ మానాడులో హాజరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడులో ప్రష్ణ నిమిత్తం మ్ధురై చేరుకున్నారు. మురుగ భక్తర్గళ్ మానాడులో పాల్గొనేందుకు అయ్న వెళ్లారు. ఈ మురుగన్ సదస్సుకు లక్షలాది మంది సుబ్రమణ్య స్వామి భక్తులు విచ్చేయనున్నారు. ఇక్కడికి యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సైతం రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం మధురై విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్, తమిళనాడు అబ్జర్వర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, తమిళనాడు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.బీజేపీ తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి, రాష్ట్ర నాయకులు అమర్ ప్రసాద్ రెడ్డి , మధురై జిల్లా అధ్యక్షులు మారి చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ శ్రీనివాసన్, సీనియర్ రాజకీయ నాయకులు రాధాకృష్ణన్ తదితరులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ప్రజల ప్రాణాల మీద
# జగన్ శవ రాజకీయాలు

### బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి జగన్ కారణం : షర్మిలా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల ప్రాణాలు తీసే హక్కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కి ఎవరు ఇచ్చారని ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిలా ప్రశ్నించారు. జగన్ వాహనం కింద పడి నలిగిపోయిన సింగయ్య దృశ్యాలు భయానకంగా ఉన్నాయని ఆమె వివరించారు. ఈ ఘటప ఒళ్ళు గగుర్పొడిచేలా ఉందన్నారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? ఆమె ప్రశ్నించారు. 100 మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి జగన్ చేతులూపడం ఏంటన్నారు. ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఆయనకు ఎవరిచ్చారన్నారు. బెట్టింగ్ లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు వెళ్లి ఇద్దరిని బలి ఇసుకున్నారని తెలిపారు. ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం ? మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా అని ఆమె అన్నారు. ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా ? కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా ? ఇది పూర్తిగా జగన్ బాధ్యత రాహిత్యాని అద్దం పడుతుందన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి జగన్ కారణమయ్యారని తెలిపారు. పర్మిషన్ కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారు ? ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారు ? - ఎందుకు ఇంటలిజెన్స్ వ్యవస్థను నిద్ర పుచ్చారు ? ప్రజా సమస్యలపై పోరాడితే ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? కాంగ్రెస్ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌజ్ అరెస్ట్ లు చేస్తారని తెలిపారు. దీక్షలను భగ్నం చేస్తారు. ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని చెప్పారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు జగన్ ఏం సమాధానం ఇస్తారు ? కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుంది ? ఏం చర్యలు తీసుకుంటున్నారు ? అని ప్రశ్నించారు.

# సింగయ్య కేసులో ఏ-2గా జగన్

### సంఘటనలో పాల్గొన్న వ్యక్తుల కోసం పోలీసుల అన్వేషణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కారు కింద పడి సింగయ్య మరణించిన కేసులో కారు డ్రైవర్ రమణారెడ్డిని గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కారు డ్రైవర్ రమణారెడ్డిని, రెండవ ముద్దాయిగా వైఎస్ జగన్‌ను, మూడవ ముద్దాయిగా కారు యజమానిని చేర్చాలని పోలీసులు నిర్ణయించారు. యాక్సిడెంట్‌లో సింగయ్య చనిపోయిన రోజు ఐపీఎస్‌లోని 304ఏ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెమెరా విజువల్స్‌లో అది జగన్ ప్రయాణిస్తున్న కారు అని తేలడంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు.

ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఆర్‌లో అదనంగా 304 పార్ట్ 2 సెక్షన్ వర్తించే అవకాశం ఉంది. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం కూడా ఉంది. ఎఫ్ఐఆర్‌లో సెక్షన్స్ మార్చి కోర్ట్ మెమో పంపాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులు అందరూ భేటి అయ్యారు. ఈ సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. అప్పుడు బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందిని కూడా ఉన్నతాధికారులు పిలిపిస్తున్నారు.

# సజ్జలపై క్రిమినల్ కేసు

### రాజధాని మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాజధాని దళిత జేఏసీ నేత కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారు సంకరజాతి వారని సజ్జల చేసిన వ్యాఖ్యలపై శిరీష ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టుని సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. అయితే సజ్జలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు వీలు లేదని హైకోర్టులో శిరీష తరవున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఇంప్లీడ్ పిటీషన్ వేశారు. ఈ రోజు ఉదయం కేసు రిజిస్టర్ కావడంతో పోలీసుల చర్యలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



# వేగంగా స్థలాల గుర్తింపు పూర్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు, మరో రెండు అంగన్వాడీ భవనాల చొప్పున నిర్మించాలని టార్గెట్ పెట్టుకున్న తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆ దిశలో వేగంగా అడుగులు వేస్తుంది. భవనాల నిర్మాణం కోసం అవసరమైన స్థలాల గుర్తింపును వేగంగా పూర్తి చేస్తుంది. గత ఏడాది నవంబర్ లో టార్గెట్ పెట్టుకోగ..స్థలాల గుర్తింపు, అప్పగింత లో జాప్యం కారణంగా అనుకున్న స్థాయిలో భవనాల నిర్మాణాలు పూర్తి కాలేదు. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే జీపీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. మరీ ముఖ్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణాల కోసం స్థలాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా, ఎప్పటి కప్పుడు పంచాయతీ రాజ్ కమిషనరేట్ అధికారులు, జిల్లా డీఆర్డీఏలతో సమీక్షలు నిర్వహిస్తూ వచ్చారు. దీంతో మొదటి త్రైమాసికంలోనే గణనీకంగా భవనాల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించారు. మొత్తం ఈ ఏడాది 1148 అంగన్వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోగా...ఇప్పటికే 813 అంగన్వాడీ భవనాల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించారు. మరో 98 చోట్ల స్థలాలను గుర్తించాల్సి ఉంది. మిగిలిన భవనాలకు సంబంధించి గతంలో భవనాల నిర్మాణం మొదలుపెట్టగా నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

ఇక జీపీ భవనాలకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి మండలానికి రెండు చొప్పున మొత్తం 1144 జీపీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకోగా మొదటి త్రైమాసికం ముగియక ముందే 549 గ్రామాల్లో స్థలాలను గుర్తించారు. మిగిలిన 84 చోట్ల ఇంకా స్థలాలను గుర్తించాల్సి ఉంది. మిగిలిన గ్రామాల్లో జీపీ భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. అయితే ప్రధానంగా యాదాద్రి భువనగిరి. వికారాబాద్, సంగారెడ్డి వంటి హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలు.. ఏజెన్సీ ప్రాంతాలున్న ఆదిలాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో స్థలాల గుర్తింపునకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీనాభివృద్ధి డైరెక్టర్ జీ సృజన జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడుతూ..స్థలాల గుర్తించి అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరి కొద్ది రోజుల్లో స్థల సేకరణ పూర్తవుతుందన్న నమ్మకంతో అధికారులున్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం

● జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి ● ఆయిల్ పామ్ పంట విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు ● రాబోయే 3.5 సంవత్సరాలలో శాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ● ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి ● శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి ● ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్, పని తీరుపై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల, హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి తుమ్మల కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్ పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝ, సత్య ప్రసాద్, పామేలా సత్పత్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరి చేస్తూ ఆర్థికపరమైన వెసులుబాటు చేసుకొని పాలన సాగిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మేలైన పాలన అందించాలని, ఎక్కడా ఎటువంటి అవినీతి ఆస్కారం లేకుండా పాలన చేయాలని అన్నారు. జూలై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తక్కువ సరఫరా చేస్తుందని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని, అధికంగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతుందని, భూమికి నష్టం జరుగుతుందని, దీని పై రైతులకు రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగు పై మరింత శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చిన రైతుల అనుభవాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలని అన్నారు. హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏ.ఈ.ఓ, ఏ.ఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకోని పని చేయాలని మంత్రి ఆదేశించారు. నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు. విద్యా శాఖ పట్ల జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని, మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్కులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, ఎక్కడైనా శిథిలావస్తలో పాఠశాలలు ఉంటే వెంటనే అక్కడి నుంచి తరలించాలని, వర్షా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించవద్దని అన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని, గతంలో జరిగిన అస్త్యవ్యస్థ పాలన ను సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుతం మన పై ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ లకు జిల్లా అధికారులు మాత్రమే ఆహ్వానించాలని, కింది స్థాయిలో ఫీల్డ్ అధికారులను డిస్టర్బ్ చేయవద్దని అన్నారు. జిల్లాల పరిధి తగ్గిపోయిందని కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పనిచేసే అవకాశం లభించిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పాలనపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు.

ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.

**9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమః మంత్రి పొన్నం**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, పెద్ద రైతులను గుర్తించి వారిచే ముందు కన్వెర్ట్ చేయాలని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా వ్యవసాయ సాగు జరగాలని అన్నారు. వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్, హార్టికల్చర్ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల మొదటి రోజులోనే పంపిణీ చేయాలని అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఐక్యంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని, ఎక్కడ అనర్హులకు ఇండ్లు రావద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ల అదనపు కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాన్ టాక్స్ రెవెన్యూపై దృష్టి సారించండి

● సచివాలయంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ సమావేశం ● సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్ ని అన్ని శాఖల, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలి. డిపార్ట్మెంట్ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచబడాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి. డిపార్ట్మ ఖర్చులను కూడా రేషనలైజేషన్ చేసుకుని ప్రయారిటీల అధారంగా ముందుకు వెళ్లాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాకలు, డిపార్ట్ మెంట్లపై సీరియస్ గా దృష్టి సారించాలి. అవసరాల మేరకు ఖర్చును చేయాలని సూచించాను. స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్ గా ఖర్చులను చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెవెన్యూను పెంచడం, నాన్ టాక్స్ రెవెన్యూపై అధికారులంతా సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. పబ్లిక్ ఇంట్రస్ట్, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని అన్నారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలి. స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్యారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

# కలం యోధుల ఆత్మీయ కలయిక

● పత్రిక ఆగినా మిత్రుల కలయిక ఆగదు ● ఉదయం పూర్వ పాత్రికేయ మిత్రమండలి సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఉదయం దినపత్రిక మూతబడి 30 సంవత్సరాలు గడిచినా అందులో పనిచేసిన వరంగల్ జిల్లా పాత్రికేయులు, ఇతర సిబ్బంది ఉదయం మిత్రమండలి పేరుతో ఇప్పటికే కలుస్తుండడం తనని ఆశ్చర్యానికి గురి చేసిందని ఉదయం దినపత్రిక మాజీ న్యూస్ కోఆర్డినేటర్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ అన్నారు. ఉదయం దినపత్రిక మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ తృతీయ సర్వసభ్య సమావేశం ఆదివారం మహబూబాబాద్ లోని లయన్స్ క్లబ్ భవనంలో ఉదయం మిత్ర మండలి అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ పత్రిక మూతబడినా ఆనాటి పాత్రికేయులు, సిబ్బంది తమ మధ్య ఉన్న ఆత్మీయ బంధాన్ని మరింత దృఢ పరుచుకోవడానికి ఆనాటి స్టాఫ్ రిపోర్టర్ దాసరి కృష్ణారెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఆనాటి పత్రికేయుల, సిబ్బంది సంక్షేమం కోసం ఆర్థిక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం కూడా ప్రశంసనీయమన్నారు. తాను ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు స్టాఫ్ రిపోర్టర్లు, సిబ్బంది, స్ట్రింగర్లతో ఆత్మీయంగా వ్యవరించేవాడినన్నారు. ఆనాడు ఉదయం దినపత్రిక ప్రజల పక్షం వహిస్తూ ప్రజల మన్ననలు చూరగొన్నది అన్నారు. అనేక సమస్యలను వార్తల ద్వారా పరిష్కరించిన ఘనత ఉదయంకు దక్కిందన్నారు. ఆనాడు ఉదయంలో పనిచేసిన పాత్రికేయులు అందరూ జీవితంలో స్థిరపడినా తాము పనిచేస్తున్న పత్రికను గుర్తుపెట్టుకొని అసోసియేషన్ గా ఏర్పడి తరచుగా కలుసుకుంటూ ఉండడం ఆనందంగా ఉందన్నారు. ఉదయం మిత్ర మండలికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నా పరశురాములు, కోశాధికారి అచ్యుత రఘునాథ్, ఉపాధ్యక్షులు మహేందర్,సంయుక్త కార్యదర్శి ముల్లంగి మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు శర్మ, రామ్మూర్తి, ఉదయం జ్ఞాపిక సంపాదకులు ఆర్. లక్ష్మణ్ సుధాకర్, పూర్వ పాత్రికేయులు సత్యనారాయణ, రమేష్, గొడుగు శ్రీనివాస్,రామారావు, శ్రీధర్, ఓంకార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

● గ్రామ గ్రామాన జెండాలు ఆవిష్కరించాం ● ప్రజల నుండి అద్భుత స్పందన లభించింది ● ప్రజల సహకారంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం ● ఉద్యమంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడతాం ● భవిష్యత్తులో బీసీ ఉద్యమంలో పెద్ద అలజడి సృష్టిస్తాం ● మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని మరింత జాగృతం చేసి ప్రజలను చైతన్య పరిచి బీసీ ఉద్యమ చరిత్రలో అలజడి సృష్టిస్తామని బీసీ ఉద్యమ నేత మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. ఆదివారం మాస్ మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర మొదటి కార్యవర్గ సమావేశం నాగోల్ లోని మాస్ ప్రధాన కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు మాట్లాడుతూ మన ఆలోచన స్థాపించిన నేపథ్యాన్ని వివరిస్తూ రాష్ట్రంలో బీసీ ఉద్యమానికి నూతన అధ్యాయానికి శ్రీకారం చెబుతామని అన్నారు భవిష్యత్తులో మాస్ కార్యవర్గ సభ్యులు బీసీ ఉద్యమ విషయంలో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని, తీసుకున్న నిర్ణయాలు అమలు పరుస్తాం అని అన్నారు. ఉద్యమ సంస్థలు పనిచేసే వారి ప్రవర్తన, ప్రవర్తన నడవడిక, తీరు బాగుండాలన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసేవారు అనవసరమైన విషయాలు మాట్లాడకూడదనీ, ఆలోచన చేసినప్పుడు నిర్మలంగా, నిశ్చలంగా ఉంటుందన్నారు. అందరి నైపుణ్యతతో ముందుకు సాగితేనే మాస్ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మన ఆలోచన సాధన సమితి గ్రామ గ్రామానికి వెళ్తే బీసీ ఉద్యమంలో పెద్ద అలజడి ఆలోచన చేయబోతుందన్నారు. పార్టీలకతీతంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ బెస్త, నేరెళ్ల దేవేందర్ జి, లు పాల్గొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ రావు మాట్లాడుతూ గ్రామాలలో అనైక్యతగా ఉన్న బీసీ (కుల వృత్తులు చేసుకునే) కులాలు మధ్య సఖ్యత, మరియు సామాజిక, ఆర్థిక, రాజకీయ, చైతన్యం తీసుక రావడానికి మాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని పిలువునివ్వడం జరిగింది.

అదేవిధంగా నెల రోజులపాటు మొదటి విడత గ్రామ బాట కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా 37 నియోజకవర్గాలలో 135 గ్రామాలు మండలాలలో మున్సిపాలిటీలలో నియోజకవర్గ కేంద్రాలలో మాస్ జెండాలను ఆవిష్కరించిన సభ్యులను అభినందించడం రెండో విడుత గ్రామ బాట కార్యక్రమం గురించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. గ్రామాలలో మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆకర్షితులై పెద్ద ఎత్తున వచ్చిన బీసీ యువకులకు, నాయకులకు, శిక్షణా శిబిరాలు, ఓరియంటేషన్ తరగతుల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఈ యొక్క సమావేశం లో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ యొక్క సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కోరంగి దుర్గ రాణి రజక, గుండ్ల ఆంజనేయులు గౌడ్, గుంటిపాటి పూసల, విద్యాసాగర్ ముదిరాజ్, కోరంగి దుర్గారాణి రజక, పంతంగి విటలయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోదా మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శులు గౌటి రమాదేవి, గాది కృష్ణయ్య నాయి, పన్నీరు సత్యం పూసల, వట్టిపల్లి వెంకటేష్ రజక, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నక్క కాశీనాథ్ నేత చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, ప్రచార కార్యదర్శిలు, పెద్దపూర బ్రహ్మయ్య రజక, జక్కుల బాలరాజ్ యాదవ్, పెండం లక్ష్మణ్ నేత, అధికార ప్రతినిధుల, ఆవుల వెంకట్ యాదవ్, కోశాధికారులు వడ్డేపల్లి దశరథ్ సాగర్, నాంపల్లి రవి ప్రజాపతి, ముఖ్య అతిథులుగా కొండల్ రావు (సీనియర్ న్యాయవాది), బాసబత్తిని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ట్రిబ్యునల్‌పై కేంద్రం యోచన

● గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ● కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారులతో చర్చ ● సాధ్యా సాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త ట్రిబ్యునల్ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందులో భాగంగానే తెరపైకి గోదావరి ట్రిబ్యునల్ వచ్చింది. ఇటీవల కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారులతో చర్చించారు. మహారాష్ట్ర ,తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో గోదావరీ నదీ పరివాహక ప్రాంతం ఉంది. గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్టకు సంబంధిత రాష్ట్రాలు ప్రణాళికలు వేసుకుంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వినియోగంపై వివాదాలు వస్తున్నాయి. తాజాగా గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టకు ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ విషయంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. మరోవైపు గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ప్రాజెక్టకు చత్తీస్గఢ్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రాల మధ్య వివాదాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతుండటం, ఫిర్యాదులు కూడా పెద్ద ఎత్తున వస్తోండటంతో ఏం చేయాలనే దానిపై కేంద్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా చూస్తామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ దిశలో గోదావరి నది జలాల ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని కేంద్ర జల మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోంది. గతంలో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వివాదాలను పరిష్కరించి అవార్డ్ ఇచ్చిన బచావత్ నేతృత్వంలోని గోదావరి నది జలాల వివాద ట్రిబ్యునల్ ఏర్పాటైంది. 1980లో అవార్డ్ ప్రకటించిన అనంతరం గోదావరి నది జలాల వివాద ట్రిబ్యునల్ మనుగడలో లేకుండా పోయింది. కృష్ణానది జలాల వినియోగానికి కూడా గతంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకటించింది. కృష్ణానది జలాల వినియోగానికి సంబంధించి వివాదాలు తలెత్తుతుండటంతో బ్రిజేష్ కుమార్ నేతృత్వంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇప్పుడు మళ్లీ గోదావరి నది జలాల వివాద ట్రిబ్యునల్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి

# పేద పిల్లలకు వైద్య సేవలు అభినందనీయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరంవిశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదన ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మి కమలాకర్ లో అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ మణి, డాక్టర్ దయాకర్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ప్రిన్సి, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ భవన్‌కు ఎమ్మెల్సీ కవిత

# బీసీల ఉద్యమానికి మద్దతు ఇవ్వండి

● గత 50ఏళ్లకు పైగా మీరు చేస్తున్న పోరాట ఫలితమే బడుగుల జీవితాలకు వెలుగు ● బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం ● బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు కోరిన కవిత ● రాజ్యాధికారంలో బీసీలకు వాటా రాజ్యాంగం కల్పించిన హక్కు అన్న కృష్ణయ్య ● 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ ● కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అమలు చేయాలని వినతి ● కేంద్రంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తే.. బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నమోసం పై తెలంగాణ జాగృతి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ కవిత కోరారు. గత 50 ఏళ్లకు పైగా మీరు చేస్తున్న పోరాట ఫలితమే బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత విద్యానగర్లోని బీసీ భవన్కు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తూ..ఎన్నికలకు వెళ్లాలని కవిత డిమాండ్ చేశారు. బీసీల పక్షాన ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు వేలాదిగా ఉద్యమాలను నిర్వహించిన కృష్ణయ్య బీసీల ఆశాజ్యోతి అన్నారు. ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతుందని, రిజర్వేషన్లపై మంత్రులు తలో మాట ప్రకటించడంతో రిజర్వేషన్ల అంశం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రభుత్వం పై చేసే పోరాటానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం మద్దతు కావాలని కృష్ణయ్యను కోరారు. బీసీ భవన్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు చట్టపరమైన హామీతో కల్పించాలని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తు, జిల్లా పరిషతలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానం అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపామన్నారు. దీనిని కేంద్రంకు పంపవలసిన అవసరం లేదు వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. అందుకోసం వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది. 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. హక్కు యుంటి అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తి అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తి ఆగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంతంతో బీసీలందరూ కోరేది ఒకటి 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు ఉండవని, పెంచిన రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశానంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య సతీమణి శబరిదేవి ఎమ్మెల్సీ కవితను పట్టు చీరతో సత్కరించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 23 జూన్ 2025

suryaeditpage@gmail.com

## ఆనందపు మజిలీలు ఎక్కడా?



మన గమ్యం ఒకటే కావచ్చు
లోన అనేక మార్గాల అన్వేషణలు
ఓపికను ఒళ్లంతా చుట్టుకొని
తీరువు అనుభూతిని పొందాలి...
సూర్యోదయాన్ని నెత్తిన పెట్టుకొని
కిరణాల వెలుగును ఆస్వాదిస్తూ
వేడి వేడిలో మార్గాన్ని వెతుక్కుంటూ
చేరాల్సిన తీరానికి అడుగులు వేయాలి...
గుండెలో దుఃఖాన్ని దిగ మింగుతూ
కళ్ళల్లో దిగులు కనిపించకుండా
లోపలి కుంపటిని ఆర్పుకుంటూ
కనిపించని దినచర్యలో నడవాలి..
కదిలే కాళ్లకు అడ్డంకులు ఎన్నో
శకునాల్లా ముంగిట వాలుతుంటే
ఆశలెన్నో మంచులా కరుగుతుంటే
అలల మీద ప్రయాణం సాగడం లేదు..
గుచ్చుకొనే మొగ్గలు రాలిపోయే
పసి బాల్యం ఆనందం కోల్పోయింది
రాక్షసత్వం క్రీడలో రెక్కలు వాలిపోయే
రాగల భవిష్యత్తు కూలిపోయింది..
ఆనందపు మజిలీలు ఎక్కడా
ఎవడు దిగుడు జీవన యాత్రలో
నిత్య తపస్సులో తపన తప్ప
ఆశల పల్లకిలో తిరగడమే జీవనమా..?

-కొప్పుల ప్రసాద్
9885066235

# గజేంద్రమోక్షం

## శ్రీ మహాభాగవత కథ-41





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెదిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమ్మెరపురి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్భిష్క్రతి 'జ్వాలా' మతినై

క్షీరసాగరంలో త్రికూటం అనే ఒక పర్వతం ఉన్నది. ఆ పర్వతం మీద అనేక రకాల, వృక్షాలు, లతలు, తీగలు ఉన్నాయి. దాని దగ్గరున్న అరణ్యంలో భయంకరంగా ఉండే మత్తగజాలు దిగ్గజాలను మించి ఉన్నాయి. అవి భయంకరంగా విహరిస్తుంటే వాటిని చూసి అడవి జంతువులన్నీ పారిపోతాయి. అల అటుకనాడు అవి సైర విహారం చేస్తున్నాయి. ఆ సమయంలో ఆ ఏనుగుల గుంపు ముందుకు సాగిపోతుంటే, ఆ సమూహంలోనే ఉన్న గజరాజు వెనుకబడ్డాడు. దాని భార్యలైన ఏనుగులు మాత్రం దాని పక్కనే కనిపెట్టుకుని అనుసరిస్తున్నాయి. అలా వెళ్తుంటే ఆ గజరాజుకు ఒక పెద్ద కొలను కనిపించింది. తన్మయత్వంతో ఆహ్లాదకరమైన ఆ కొలనులోకి ఏనుగుల సమూహం ప్రవేశించాయి. అందులో గజరాజు ఆనందంగా ఈదులాడాడు. అప్పుడు ఆ గజరాజును ఆ మడుగులో దాగివున్న ఒక మొసలి చూసింది. సరస్సు నుండి కుప్పించి ఒక్క ఎగురు ఎగిరి, మకరరాజు కరిరాజును పట్టుకుంది. గజరాజు దాని పట్టు విడిపించుకోవడానికి పోరాడాడు. మొసలి ఏనుగును నీళ్లలోకి లాగుతుంటే, ఏనుగు మొసలిని గట్టుమీదికి లాగింది. దాన్ని వర్ణిస్తూ పోతన గారు ఇలా రాశాడు:

కం: కరి దిగుచు మకరి సరసికి, గరి దరికిని మకరి దిగుచు గరకరి బెరయున్
గరికి మకరి మకరికి గరి, భర మనుచును నతల కుతల భటు లరుదు పడన్

ఇలా కరి, మకరి భీకరంగా పోరాడుతుంటే, నీళ్లలో జీవించే మొసలికి సహజంగా బలం, పట్టుదల అంతకంతకూ పెరిగసాగాయి. గజరాజు బలం క్షీణించసాగింది. మొసలి ఏనుగు కుంభస్థలం మీదికి దూకింది. కంఠాన్ని, వెన్నునూ గాయపరచింది. అలా గజేంద్రుడిని రకరకాల బాధించింది. అయినా అలసిపోకుండా, వెనుకడుగు వేయకుండా, గజరాజు తన పరాక్రమంతో వేయి సంవత్సరాల కాలం ఆ మొసలితో పోరాడింది. చివరకు ఓపిక క్షీణించడంతో, దాన్ని గెలవడానికి తన శక్తి చాలదని నిర్ణయించుకున్నాడు. లోకాల సృష్టికి, సంరక్షణకు, లయం కావడానికి, మూలకారకుడైన ఆ పరమేశ్వరుడిని శరణు వేడుకోవాలని అనుకుంది. ఆ భావనను, ఆలోచనను, పోతన మహాకవి ఇలా పద్యరూపంలో వర్ణించాడు:

ఉ: ఎవ్వనిచే జనించు జగ, మెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వని యందు డిందు పరమేశ్వరుడెవ్వడు, మూలకారణం
బెవ్వ, డనాదిమధ్యలయు డెవ్వడు, సర్వము దానయైన వా
డెవ్వడు, వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేడెదన్

కర్మ, గుణ, భేదాలు లేని ఆ పరమేశ్వరుడిని అనేక విధాల ప్రార్థించిందా ఏనుగు. చివరకు ఒక సందర్భంలో ఇలా అనుకుంది: దీనులపాలిట ఉంటాడు ఆ భగవంతుడు అని అంటారు. పరమయోగీశ్వరులైన వారి చెంతనే ఉంటారని చెప్తారు. అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడు అనే ఆ భగవంతుడు నిజంగా ఉన్నాడా? లేడా? అని సందేహిస్తుంది గజరాజు. ఇంతలో తన మీద ఎందుకు దయచూపడు, ఎందుకు వేగంగా రాడు అనుకుంటుంది. చివరకు దీనంగా ప్రార్థిస్తూ, భగవంతుడు తప్ప తనకు ఎవ్వరూ లేరనీ, నిస్సహాయ స్థితిలో ఉన్న తనను మన్నించి కాపాడమనీ, రక్షించి పిలుస్తోంది. ఈ సందర్భంలో పోతన రాసిన రెండు పద్యాలు ఆబాలగోపాలానికి చిరపరిచయమైనవే!

ఆ రెండు పద్యాలు:

కం: కల దందురు దీనుల యెడ, గల దందురు పరమయోగి గణముల పాలం
గల దందురు దిక్కుల దిశలను, గలడు కలండనెడు వాడు గలడో లేడో!

శా: లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావే! యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా!

అప్పుడు విశ్వమంతా వ్యాపించి ఉన్న విష్ణుమూర్తి గజరాజును కాపాడాలని నిశ్చయించుకున్నాడు. ఆ సమయంలో విష్ణువు ఎలా వైకుంఠపురంలో ఉన్నాడు, ఎలా లక్ష్మీదేవితో వినోదిస్తున్నాడు, 'పాహి పాహి' అన్న గజేంద్రుడి మొర వినగానే ఎలా బయల్దేరిందీ, ఆయన వెనకాలే ఎలా లక్ష్మీదేవి, అంతఃపుర పరివారం, గరుత్మంతుడు, వైకుంఠపురంలో ఉన్నవారందరూ వచ్చేసిందీ, అమోఘంగా మూడు పద్యాలలో వర్ణించారు పోతన కవి ఇలా:

మ: అల వైకుంఠపురంబులో నగరిలో నా మూల సౌధంబు దా
పల మందారవనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలో
త్పల పర్యంక రమావినోది యగు నాపన్న ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము 'పాహిపాహి' యనఁ గుయ్యాలించి సంరంభియై.

మ: సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిన్ బన్నింపఁ డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు వివాద ప్రోత్థిత శ్రీ కుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై.

మ: తన వెంటన్ సిరి, లచ్చి వెంట నవరోధ వ్రాతమున్, దాని వె
న్కను బక్షీంద్రుడు, వాని పొంతను ధనుఃకౌమోదకీ శంఖ చ
క్ర నికాయంబును, నారదుండు, ధ్వజినీకాంతుండు రా వచ్చి రొ
య్యన వైకుంఠపురంబునం గలుగు వారా బాలగోపాలమున్.

విష్ణువు మొసలిని ఖండించడానికి చక్రాయుధాన్ని పంపాడు. అది ఆ మొసలిని సమీపించింది. మొసలి తల నరికింది. ఏనుగు రక్షించబడ్డాననే ఆడ ఏనుగులు గజరాజును జలంతో అభిషేకించాయి. విష్ణువు ఏనుగును బయటకు తీసుకువచ్చి దాని దుఃఖం పోగొట్టాడు. అలా గజేంద్ర మోక్షం కలిగింది. మొసలికి శాపవిమోచనం కలిగి గంధర్వరూపం పొంది, హరికి మొక్కి తనలోకానికి చేరుకున్నాడు. అనంతరం శ్రీహరి తన చేత్తో ఒక్కసారి స్పృశించేసరికి గజరాజు తన అజ్ఞానాన్ని పోగొట్టుకుని విష్ణురూపాన్ని పొందాడు. మొసలితో యుద్ధం చేసిన గజేంద్రుడు పూర్వజన్మలో ఇంద్రద్యుమ్నుడనే రాజు. గొప్ప వైష్ణవ భక్తుడు. ఒకసారి ఆయన అచ్యుతుడిని మనస్సులో మౌనంగా ధ్యానిస్తూ అక్కడికి వచ్చిన అగస్త్య మహామునికి తగిన సపర్యలు చేయలేకపోయాడు. కోపంతో రాజును ఏనుగై పుట్టమని శపించాడు ముని.

ఆ తరువాత విష్ణుమూర్తి గరుడ వాహనం ఎక్కి తన లోకానికి వెళ్లి పోయాడు. ఎవరైతే ఈ గజేంద్ర మోక్ష గాథను భక్తిగా వింటారో, చదువుతారో వారికి సకల శుభాలు కలుగుతాయని, ప్రాణం పోయే సమయంలో ఉత్తమ గతులను ప్రసాదిస్తాననీ విష్ణుమూర్తి అంటాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## మనిషి గుర్తుల కోసం మరో ప్రపంచం..!



ఉత్తర దక్షిణ ధ్రువాల్లాగా, తెలుగును ఇంగ్లీషును కలగలిపిన కవితాయ స్కాంతం చందలూరి నారాయణ రావు. తరగతి గదిలో తన విద్యార్థులకు అంతర్జాతీయ భాషను బోధిస్తూనే, సమాజంలో తెలుగు భాషను అంతర్జాతీయ స్థాయిలో రాస్తూ గౌరవిస్తు న్నారు. విశ్వ మానవీయతను తన ఆలోచనల టానిక్ లతో నింపి సమాజానికి శాస్త్రీయత, హేతుబద్ధత, విశ్వ శాంతి తదితర భావోద్వేగాల భావన లను తనదైన శైలిలో అస్త్రాలుగా, అక్షరాలుగా, అభ్యుదయాలుగా మరియు మానవత్వపు శబ్దాలుగా కవితా గగనాన ఓ భానుడిలా ప్రసరిస్తూనే ఉన్నారు."మనిషి గుర్తుల్ని బతికించుకుందాం" అంటూ గాఢమైన తన ఆత్మీయతతో యావత్ ప్రపంచాన్ని స్వాగతిస్తూ, చిరునవ్వుల జలపాతాల్ని మనపై కురిపిస్తూనే ఉన్నారు. ఆలస్యం ఎందుకు..?ఆనందంగా ఆ జలపాతపు ఝరి లో తడిసిపోదాం రండి..!

"ఏ సమస్య పట్టైనా బాధ్యతగా స్పందించడం ఓ బరువైన పనే.కానీ తేలిగ్గా చదివి పారేసే వారికి కవిత్వమన్నా ,కవి అన్నా అంతే తేలిక మరి!అదే చదవడం తెలిసిన వారికి ఒక్కో కవితా వాక్యం కాలాన్ని బంధించి పదిలపరచిన అమృత భాండం....ఆ శక్తిని గౌరవించడంలోనే అక్షరంతో ఓ మానసికబంధాన్ని పొందుతాడు.ఆ బంధానికి,ఆ బాధ్యతకు బంధువు కావాలని,చుట్టరికం కలపాలనే ఘనమైన నా కలం కోరిక" అంటూ ఆయన మనసులోని అంతర్లీన భావనను తెలిపినప్పుడు నాకు తెలియకుండానే నాలో నేనే కదిలిపోయాను..!చలించాను! జ్వలించాను! తిలక్,గుంటూరు శేషేంద్ర శర్మ, శ్రీశ్రీ వంటి మహానుభావుల ఆలోచనల్లో ఆయన అక్షరాలు నడుస్తున్నాయంటేనే... చందలూరి రచనలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

జీవితంలో మనిషి అన్ని భాగాల్లో వేర్లు పాకిన టచ్ ఫోన్లతో ప్రపంచం ఇంట్లోకి వస్తూ "ఒంటరితనమనే"వైరస్ ను తెచ్చింది మనిషి మనిషిని మరచే లక్షణం మనిషి ముఖచిత్రాన్ని మార్చింది అంటూ ప్రశ్నిస్తూ...

జవాబులు మనలో మనల్నే వెతుక్కోమంటున్నారు. కాసేపు ఆలోచించి మనలోని మనిషి తత్వాన్ని మేల్కొల్పమంటున్నారు. మనుషులుగా జీవించమని, సమూహాన్ని పరిశీలించమని మనకు చాలా సింపుల్ గా బోధిస్తున్నారు.

ఉనికిని వీడిన ఉమ్మడి కుటుంబాలు
స్వార్థం పునాదిగా వేరుకుంపటితో
జీవితాలు చెక్కుకుంటున్నాయి ఉల్లాసం అభినయిస్తున్నాడు మనిషి. కుటుంబ వ్యవస్థ తీరును నాడు నేడు అంటూ ఏకాంత ద్వీపం లా మనకు గుర్తు చేస్తున్నాడు.ఆనందంలోని ఆవేదనను, ఆవేదనలోని ఆనందంను ఒకేసారి వ్యక్తపరుస్తున్నారు.

ఈ నిర్బంధ హింస ఎవరిది? సమాజానిదా? ప్రభుత్వా నిదా? కళదా? కళాకారులదా? అందరిదా?ఇలాం టి ప్రశ్నల పరంపర ఈ పుస్తకం నిండా చాలా సార్లు మనల్ని ఘాటుగానే ప్రశ్నిస్తాయి. అప్పు మీద పడి జీతం ప్రాణం మీదకు వస్తుందంటూ ఉంటాయి. జీవితం ఉప్పెన గీతమై పాడించడం రాయించడం కదిలించడం ఇలా కొనసాగుతూనే ఉంటుంది కవితా ప్రవాహం..!

దేశానికి ఊపిరి.లోకానికి వెలుగు. సకల జీవకోటికి పునాది మట్టి. మట్టికి పుట్టిన రైతు ఈ లోకానికి ఏమవుతాడు? సజీవంగా నా దేశంలో రైతు బతుకు బానిసరూపంలో బతికే ఉంది. అంటూ ఆవేదన చెందుతాడు రైతును రాజును చేసి సాగు పండుగ కావాలని,రాలే గింజ వరమై కురువాలని, దేశమంతా ఆకుపచ్చగా విరియాలని, మట్టి బంగారమై మెరవాలని ఆకాంక్షిస్తున్నారు.

ఏనాటికైనా పత్రికలో ఓ రోజు శ్రీ శ్రీ పదం లాంటి ఓ పతాక శీర్షికతో ఓ ఘనమైన వార్తతో గుబాళించి నన్ను నేను నిరూపించుకుంటా.. అంటూ తన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించిన చందులూరి ప్రతీ వారం సాహితీ పేజీలో ప్రముఖంగా కనిపిస్తూనే వుంటూ అన్న మాటను నిలబెట్టుకుం టూనే ఉన్నారు. ప్రచురించిన చిత్రాన్ని కత్తిరించి తన గుండె గోడకు చాలా జాగ్రత్తగా అంటించుకుంటూనే ఉన్నారు.

కళ్ళు వెక్కి వెక్కి నవ్వాయి, ఈ నలుగురే అతని వెలుగు, తన మాటను గెలిపిస్తూనే ఉంది,కవితల చెట్టు, తెలియనిది జీవితం, గుండె గూటిపై పిడుగు మాటకు,చివరి సంతకం వంటి విభిన్న టైటిల్స్ తో కవితలను రాస్తూ చివరగా మనిషి గుర్తుల్ని బతికిస్తూనే ఉన్నారు..! ఊరు చిన్నప్పుడు భలే చల్లగుండేది గుడి శిఖరం, చర్చ్ శిలువ,మసీదు ఆర్చిల చల్లని నీడలో... మన దేశపు మతసామరస్యాన్ని ప్రతిధ్వనిస్తూనే ఉన్నారు.పుస్తకాన్ని మళ్లీ మళ్లీ చదువుతూనే ఉన్నాను. ఆశ్చర్య పోవడం, ఆస్వాదించడం పునరావృతంగా జరుగుతూనే ఉంది.అందుకే నా మదిలోని చందలూరి వారి అక్షరాల తడిని మీ అందరితో పంచుకోవాలని ఓ నాలుగు మాటలు రాసి, ఖచ్చి తంగా వీలు చేసుకొని పుస్తకాన్ని చదవమం టున్నాను.ఎందుకంటే.. %Imagination is more important than knowledge% అన్న ఐన్ స్టీన్ మాటలతో ఒక్క నిమిషం అని మనల్ని మెల్లగా పిలుస్తూ,తన ప్రపంచంలోకి లాగేసుకుంటు న్నారు మన నారాయణ రావు గారు.

## శత వత్సరాలు నిలిచే ఆదివాసీ కవిత్వం



కళింగాంధ్ర అభ్యుదయ కవుల్లో 'సిరికి స్వామినాయుడు' ఒకరు. పవర్ ఫుల్ పొయిట్రీ రాయడంలో సిద్ధహస్తులు. వస్తువు, శిల్ప, శైలీ వైవిధ్యాలతో కవిత్వ నిర్మాణం చేపట్టగల సమర్థులు. ప్రత్యేకించి అభివ్యక్తిలో విభిన్నత ఇతని స్వంతం. గతంలో మంటిదివ్వె, మట్టిరంగు బొమ్మలు అనే కవితా సంపుటలు వెలువరించుకున్నారు. ఈ రెండింటా ప్రపంచీకరణ, కార్పొరేటీకరణ నేపథ్యంలో కళింగాంధ్రంతటా సహజ వనరుల దోపిడీ కావడం, దానివెనక దాగియున్న కుట్రను బహిర్గతం చేస్తూ కవితా శరాలను సంధించారు. పై రెండింటిలో మైదాన ప్రాంత విస్తాపనను ప్రస్తావించిన కవి, భిన్నంగా పూర్తి అటవీ విస్తాపనను, ఆదివాసీ జీవనాన్ని ఎరుక పరుస్తూ, ఇటీవల 'శతర' కవితా సంపుటిని ఆవిష్కరించుకున్నారు.

సిరికి మైదానప్రాంత సన్నకారు రైతు కుటుంబంలో పుట్టారు. మైదాన కర్షకుల, కార్మికుల వెతలను ఎరిగినవారు. ఐతే ఇరవై ఎనిమిదేళ్ళ నుండి గిరిజన తండాల్లోనే ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. అనేకమంది అడవిబిడ్డలను అక్కున చేర్చుకొన్నవారు. వారి వేళ్ళు పట్టుకొని అక్షరాభ్యాసం చేసినవారు. సామాజిక ఉపాధ్యాయునిగా గుర్తింపునొందారు. అమాయక గిరిజనుల కుటుంబాల ఉన్నతికి తనవంతు సహాయసహకారాలందించిన వ్యక్తి. ఆదివాసుల కష్టాలు-కన్నీళ్లు, బాధలు-బందీలు, పండుగలు-పబ్బాలు, పోరాటాలు-ఆరాటాలు, ఆకలి-దప్పికలు దగ్గరగా చూసిన వ్యక్తి కాబట్టి, సిరికి ఆదివాసీ కవిత్వం రాయడానికి నూటికి నూరుపాళ్ళు అర్హుడు. ఈ నేపథ్యంలోనే 'శతర' ను శత వత్సరాలు నిలిచే ఆదివాసీ కవిత్వంగా తీర్చిదిద్దారు. బహుశా ఇంతవరకూ పూర్తిస్థాయి ఆదివాసీ కవిత్వం ఒక పుస్తకంగా రాలేదేమో! ఈ కవిత్వం నిండా కొండకోనల్లో కొండను నమ్ముకుని జీవిస్తున్న మూలవాసుల దుర్భర పరిస్థితులు గోచరిస్తాయి. అవిద్య, పేదరికం, పీడనలు కనిపిస్తాయి. వీరి హక్కులను కాపాడే చట్టాలకు బదులు, కాలరాసే చట్టాలను రాజ్యం తీసుకురావడం కన్పిస్తుంది. ఈ క్రమంలోనే వారి వీరోచిత పోరాటాలు ప్రభవిస్తాయి. అడవంతా అల్లకల్లోలం చేసే రాజ్యం తుపాకీ గుళ్ళ శబ్దం వినిపిస్తోంది. మానప్రాణాలు లెక్క చేయక పోరాటంలో అసువులు బాసిన వీరుల శరీరాలనుండి రక్తపుటేర్లు ప్రవహిస్తాయి. వారి జీవన ఆరాట పోరాట మరణ మృదంగాలు భీకరంగా ధ్వనిస్తాయి. మొత్తంగా చూస్తే పర్వత శిఖరాలు, లోయలలో నివసిస్తున్న ప్రజల విధ్వంసం హృదయ విదారకంగా కనిపిస్తుంది. కవి పరిచయ పలుకుల్లో నిజాయితీ తాండవిస్తోంది. సహానుభూతి కొట్టొచ్చినట్టు కనబడుతుంది. కాలంతో పరిగెత్తేవాడే కవి. కాలంలో కొట్టుకుపోతున్న విషయాలను పట్టుకొని సానుభూతిగా వ్యక్తం చేసేవాడే కవి. ఈ బాధ్యతను గుర్తెరిగి సిరికి ఆదివాసీ కుటుంబ సభ్యుడుగా తాదాత్మ్యం చెందాడు. వారి ఆకాంక్షలను, ఆవేదనలను, ఆలోచనలను ఎరుకపరిచాడు.

గిరిజనులు మూలవాసులు, అడవితల్లి బిడ్డలు. కొండకోనల్లో పెరిగేవారు. అడవే వారికి సర్వస్వం. వారి సమస్త అవసరాలను తీర్చేది కూడా. అమ్మానాన్నల కంటే వారికి అడవే ఎక్కువ. గిరిజనులు నిత్యమూ ప్రకృతితో మమేకమౌతారు. చెట్టూపుట్టా, పిట్టాపురుగులతో అన్యోన్యతగా ఉంటారు. గిరిజనులు అమాయకులు. మాయామర్మం, కల్లాకపటం ఎరుగనివారు. నమ్మినవారి కోసం అవసరమైతే ప్రాణాలర్పిస్తారు. వేషభాషలలో ప్రత్యేకత గలవారు. పండుగూపబ్బాల నిర్వహణలో స్వంతరీతులు గలవారు. మైదాన ప్రాంత ప్రజల సంస్కృతికి భిన్నంగా బ్రతుకుతారు. కేవలం సంపాదనే ధ్యేయంగా బ్రతకరు. కష్టపడే తత్వం గలవారు. ఉన్నదాంట్లో సంతృప్తి చెందుతారు. ఇంతటి విశిష్టత కలిగిన జాతి నేడు అనేక విధ్వంసాలకు గురౌతున్నది. విస్తారంగా ఉన్న అటవీ ప్రాంతం విస్తాపన చెందుతున్నది. కార్పొరేట్ల, పాలకుల కుయుక్తులకు బలవౌతున్నది. అభివృద్ధి మాటున విధ్వంసం విలయతాండం చేస్తున్నది. విశాలమైన రహదారులంటూ కొండకోనలను తవ్విపోస్తున్నారు. కలప కోసం చెట్లను విచ్చలవిడిగా నరికేస్తున్నారు. పర్యాటకాభివృద్ధి పేరిట నాశనం చేస్తున్నారు. విలువైన ఖనిజ సంపద కోసం అడవిని జల్లెడ పడుతున్నారు. తవ్వకాలు ప్రారంభించి వన్యప్రాణుల ఉసురుపోసుకుంటున్నారు. అడవిలో ఉండాల్సిన మృగాలు మైదానబాట పడుతున్నాయి. ఈ విధానాలను ప్రశ్నించే వారిపై రాజ్యం ఉక్కుపాదం మోపుతున్నది. కేసులు పెట్టి, అరెస్టులు చేస్తున్నది. నక్సలైట్లని ముద్రవేసి, జైళ్లలో బంధిస్తున్నది. కూంబింగులు నిర్వహించి ప్రాణాలు తీస్తున్నది. అమాయక గిరిజనులను సైతం పొట్టన పెట్టుకుంటున్నది. దీనికి ఫలానా ఆపరేషన్ అని పేరు పెడుతున్నారు. దేశానికి ఆవల ఒకరకమైన యుద్ధాలైతే, లోపల మరోరకంగా యుద్ధాలు సాగుతున్నాయి. ఇవి దేశాభివృద్ధికి ఏమాత్రం క్షేమం కాదు. దేశ ప్రజల సంక్షేమానికి ఏ విధంగానూ ఔపయోగికం కాదు. ఈ విషయాలన్నింటినీ ప్రస్తావిస్తూ, శతరలో సిరికి కవితా గానం చేశారు. 'జంగిడి' కవితలో%ూ%సరుకు కొనుగోలు నిమిత్తం కొండమీద కొచ్చిన వ్యాపారి చేసే మోసాన్ని ఎరుకుపరుస్తాడిలా.

"తునకాలు ధర్మం తప్పదన్నాడు/కళ్లు మూసుకొని నమ్మాలన్నాడు/కళ్లు మూసుకున్నాం/తునకాలు అడివిని తూకమేసింది/తీరా కళ్లు విప్పి సూద్దుమా..యింకేటుంది/అడివి అతగాడి సేతుల్లోకెలిపోయింది/అంగట్లో జంగిడి మాకు మిగిలింది". 'సంత' కవితలో%ూ%వారపుసంతల గూర్చి వివరిస్తాడు. ఆయా సంతలకు గిరిజనం సరుకులు మోసుకుంటూ ఎలా వస్తారో? సరుకు అమ్మకం ఎలా చేపడుతారో? అక్కడ దళారీల మోసాలకు ఎలా బలౌతారో? అనే విషయాలు పూసకొచ్చినట్లు చెబుతాడు. "వాళ్ల కళ్లల్లో/పురివిప్పి ఆడుతాయి అడవి నెమళ్లు/వాళ్లు నిర్మల సరోవరాలు/అడవి మీద ఎగిరే తెల్లని పావురాలు/మేకతోలు కప్పుకొనీ/వాళ్ల అమాయకత్వాన్ని అంచనావేస్తూ/వారాంతపు గిరిజన సంతలో మూగుతుంది/వంచన కోరలీసు పెడుతూ తోడేళ్ల మంద". 'అడవి చుక్కలు' లో%ూ%గిరిజన శ్రమైక జీవన సౌందర్యాన్ని మరింత సుందరంగా వర్ణిస్తాడు. తెల్లారింది మొదలు పొద్దు పోయేవరకు పనుల్లో మునిగితేలుతూ అరమరికలు లేని జీవితాలను గడపటాన్ని ప్రస్తావిస్తాడు. కవిత చదువుతుంటే, గిరిజన గూడెంలలో తచ్చాడుతున్నట్టే ఉంటుంది. ప్రాకృతిక సౌందర్య సీమలలో తిరుగుతున్నట్టే ఉంటుంది. "భుజాలు పుళ్లయిపోయేట్టు/బిళ్లకర్రతో కొర్రబియ్యం దంచుతారు/తిరగలితో చీకటిని విసిరీ విసిరీ/వెలుగు పిండిని ఎసట్లో పోస్తారు/ఎక్కడ చూడు వాళ్లే/సామచేల గట్లమీద ఎగిరే సీతాకోకలు వాళ్లే/కూనలమ్మలతో కలసి కూసేది వాళ్లే/ఉడత పిల్లలతో కలసి పరుగులెట్టేదీ వాళ్లే" ఇలా కవిత మనోహరంగా సాగుతుంది. చివర్లో వారి నిస్సహాయ స్థితిని తెలుపుతాడిలా. "ఆయుధాలు సంఘర్షించేవేళ/అడవిలో నేలరాలిపోయిన చుక్కల కోసం/మునివాకిట పాక నిట్టకు సేరబడీ/యింకా ఎడారికళ్లతో ఎదురుజూస్తుంటారు" ఇలా హృద్యంగా పోరాట వీరుల త్యాగాలను మననం చేసుకుంటాడు. 'దుర్ల' కైతలో%ూ%పండుగపబ్బాలలో అడవి, అడవిబిడ్డల బాహ్య అంతఃసౌందర్యాలను విపులీకరిస్తాడు. "ఆ సంబరాల వేళ/వెలుగువాగులో తలార తానమాడేవి కొండమల్లెలు/ఆకాశాన్ని అడ్డగుండార కట్టుకొని/చీకటికురుల్ని చిక్కులిప్పుకొని/తూర్పుకొమ్మన పూసిన సూరీడ్ని తుంచి/సిగలో తురుముకునేవి/మట్టిగాజుల గలగలలతో/మా జాతాపు జాజికొమ్మలు కిన్నెరపాటలు పాడేవి" ఇందులో కవి అలంకారప్రియత్వం కనువిందు చేస్తుంది. గిరిజన సాంస్కృతిక జీవనాన్ని చెరిపే వ్యవస్థను చూపిస్తాడిలా. "పచ్చని ఇంటిలోకి మందగువ్వలు దూరినట్టు/నాగరికతా ముసుగేసుకొని మాదికానితనమేదో/మా గూడల్లోకి చొరబడినప్పటినుండే/మా ఆదివాసీబతుకులు మరింత అల్లకల్లోలమైపోయింది" ప్రపంచీకరణ మాయాభూతం కొండెక్కి గిరిపుత్రులను కూడా ఆవహించిందంటాడు. ముక్తాయింపుగా 'మీకు తెలుసో లేదో..ఆది నుండీ అడవి ఒక యుద్ధక్షేత్రం' అంటూ అటవీ ఉద్యమ నేపథ్యాలను జ్ఞప్తికితెస్తాడు. 'కొండ గోగులు' లో%ూ%స్వరాజ్యం కోసం తెల్లదొరలను ఎదిరించిన మన్యం వీరుల కథలను గుర్తుచేస్తాడిలా. "ఈ నల్లని బండరాళ్లను జూసావా/నేలకొరిగిన గిరిజన యోధుల/నెత్తుటి కళేబరాల్లాగున్నాయి కదూ/విరిసే ఆ హరివిల్లును జూడు/ఎవరో మన్నెంవీరుడు/దోపిడీమూకల మీదెక్కుపెట్టిన ధనస్సులా లేదూ" అటవీ సంపదను రక్షించడం కోసం నేటి నల్లదొరల పాలనలో కూడా అసువులుబాస్తున్న వీరుల త్యాగఫలాలను జ్ఞాపకం చేస్తాడిలా. "యీ ఊటగెడ్డేమిటి/పులి తరుముకొస్తున్న కొండమేకలా పరుగెడుతోంది/అవునులే..యిదిపుడు పులులు సంచరించే రాజ్య%శీ% కదూ/కాళ్ల కింద ఖనిజసంపద కోసం/తరాలుగా ఇక్కడ తిరుగాడే కొండమేకల్ని తరిమి తరిమి వేటాడడం వాటి సహజలక్షణం కదూ" కవిత నిండా హృదయ విదారక దృశ్యాలు అగుపిస్తాయి. ఈ కైత పాఠకుడిలో కత్తికర్రా పట్టేంత కసిని పురిగొల్పుతుంది. 'చెరసాల' కవితలో%ూ%ప్రశ్నించే వారిపై అక్రమకేసులు బనాయించి అరెస్టులు చేయడాన్ని నిరసిస్తాడు. "తలను భూమిలో పాతుకున్నట్టు/నేల చూపులు చూస్తూ/అతడలా నడుస్తున్నాడు/ఎవరూ ఏమీ అనలేదు/శిరసెత్తి కొడవలై ప్రశ్నించాడు/పట్టుకొని చెరసాలలో పెట్టారు/రాజదండం సాక్షిగా/ఇక్కడ ప్రశ్నించడం నేరం/శిరసెత్తి మాట్లాడడం రాజద్రోహం" పాలకులు ఎవరైనా సరే, రకరకాల పేర్లతో అక్రమచట్టాలను రూపొందించి ప్రజల భావ స్వేచ్ఛను హరించి వారిపై ఆయా చట్టాలను ప్రయోగించడం దారుణం కాదా! అని వ్యంగ్య వ్యాఖ్య చేస్తాడు కవి. 'కుంతలి' లో%ూ%'శంబర-కుంతలి' వధూవరులు. వారు మనువాడే సంబరాన్ని అంబరాన్ని తాకే విధంగా వర్ణిస్తాడు. గిరిజన గూడల్లో పెళ్లిళ్లు ఎలా జరుగుతాయో! వైభవోపేతంగా రూపుకడతాడు. అంతటి ఆనందకర సమయాలను విషాదమయం చేస్తూ, గూడెం మీదకి విరుచుకుపడింది రాజ్యం. దాంతో గూడెం గూడెంలా లేదు స్మశానదిబ్బలా తయారయ్యింది. "మంటల్లో మరుభూమైపోయింది గూడ/పచ్చని అరటితోటలా ఫెల్లున కూలిపోయింది పెళ్లిపందిరి/కంకణమైనా విప్పలేదు/నెత్తుటిపూవై రాలిపోయాడు శంబర/కొంగుముడైనా విప్పలేదు/చీలిక పేలికలైన చీరకొంగై పోయింది కుంతలి" ఇలా విషణ్ణమైన దృశ్యాలను చూపుతాడు. 'శతర' కైతలో%ూ%అడవి బిడ్డలకంటూ ఒక సంస్కృతి ఉంటుంది. వారి సంస్కృతిని పోలిన సంస్కృతి మరొకటి ఉండదు. అలాంటి భిన్నత్వంతో కూడిన సాంస్కృతికతపై క్రైస్తవ మరియు సనాతన హైందవ ధర్మాలు దాడి చేయటాన్ని ఎరుకపరుస్తాడు. "నాగరికత మాటున మతం మెల్లగా అడుగుపెట్టాక/ఆదివాసీ ఆత్మగౌరవ పతాక చిన్నబోతోంది/శతరగొబ్బిని మింగేస్తోంది శిలువకోర/కొత్తల్నీ..కొండజాతరల్నీ/పుట్టిముంచేస్తున్నాయి పునరుజ్జీవ పండగలు/నుదుటిపొద్దు చెరిపేసుకొనీ/తెల్లనిఆకాశాన్ని ముసుగేసుకునీ/పరిశుద్ధాత్మ ముందు మోకరిల్లింది జాకరమ్మ" ఒక మతం నుండి మరో మతంలోకి మారే హక్కు ప్రతీ పౌరునికి ఉంది. కానీ ఏవో ప్రలోభాలు పెట్టి బలవంతపు మతమార్పిడులు చేయడం ఒప్పుకాదు. దీనికి రాజకీయ కారణాలు లేకపోలేదు. స్వచ్ఛమైన తమ సాంప్రదాయాల్ని గిరిపుత్రులు విడిచిపెట్టడం పట్ల కవి ఖిన్నుడౌతాడు. ఈ సంపుటిలో ఏభైఆరు కవితలు ఉన్నాయి. వీటి వస్తువంతా ఆదివాసీ జీవనమే. ఐతే ఈ వస్తువును అనేక అంశాలుగా విడగొట్టి చూస్తే, ఒక్కొక్క అంశానికి సంబంధించి ఎక్కువగా కవితలు రాయబడ్డాయి. దీనివల్ల పదేపదే ఒకే అంశం చదవినట్లవుతుంది. కవిత నిడివి పెద్దదిగా రాయడం 'సిరికి'కి అలవాటు. గతంలో కూడా అంతే. శతరలో కూడా అదే ధోరణి కనబడుతుంది. వాక్యాలు తగ్గించి కవిత్వ నిర్మాణం చేస్తే మరింత బాగుంటుంది. "అందరి తల్లులూ పిల్లల్ని కంటారు/వీరులు తల్లులు మాత్రం విప్లవాల్ని కంటారు" అంటాడు కవి. ఈ ఆదివాసీ కవితా సంపుటికి 'జయధీర్' సర్ అద్భుతమైన, సుదీర్ఘమైన పీఠిక రాశారు. గతంలో చాలామంది ప్రముఖులు రాసిన పీఠికల సరసన చేర్చవలసినది. పీఠికలో పుంఖానుపుంఖాలుగా ప్రశ్నించిన ప్రశ్నలకు తప్పకుండా ఈ దేశ పాలకులు జవాబులు చెప్పాల్సి ఉంటుంది.విప్లవోద్యమం పట్ల కవికి సానుభూతి, విశ్వాసముంది. అదేవిధంగా సంశయాత్మకతా ఉంది. ఎందుకంటే, ఉద్యమ పర్యవసానం ఏ దరికి చేరుతుందో? అనే అనుమానం కూడా ఉంది కాబట్టి. కొన్ని దశాబ్దాలుగా ఉద్యమాన్ని పరిశీలిస్తే, ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ప్రస్తుతం కగార్ ఏకపక్ష దాడులలో ఎందరో పోరాట యోధులు ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజనులు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రాజ్యం ఏరివేతకు అడ్డూఅదుపు లేదు. రాజ్యానికి నక్సలైట్లు ఏరివేతే ప్రధాన ధ్యేయం. ఇలాంటి విషమ పరిస్థితుల్లో కవి ఊగిసలాటకు గురికావడం మామూలే. అందువల్లే కొన్ని కవితల్లో ఒక విధమైన తత్తరబాటు కనబడుతుంది. అంతమాత్రాన కవిని, కవితా దృక్కోణాన్ని తప్పుబట్టలేం.

**పిల్లా తిరుపతిరావు%ూ%7095184846**

## పుస్తకాల తోటలో (44)

**డా: అమ్మిన @ 77298 83223**

పిల్లల మనసెరిగిన మంచి రచయిత్రికి కె.వి. సుమలత గారు, ఈమె ప్రౌఢ, బాలసాహిత్యం, వ్రాయడంలో సవ్యసాచి, వీరు వ్రాసిన తొలి పిల్లల కథ సంపుటి "అభినందన" లోని కథలన్నీ అభినందనీయంగానే ఉన్నాయి. దీనిలోని మొత్తం 20 కథలు వర్తమాన అంశాలతో కూడి ఆధునిక బాలలకు హత్తుకునేలా ఉన్నాయి. ఆశకు అత్యాశకు తేడా చెబుతూ ఉన్నదానితో తృప్తి పడటం లోని ఆనందం నీటి తరం పిల్లలకు అర్థమయ్యే తీరుగా చెప్పిన కథ "వదల బొమ్మా నిన్ను వదల" మొదలు తెలివితేటలు ఉండటం మంచిదే అతి తెలివితేటలతోనే అనర్థాలు అనే చక్కని నీతిని బోధించే యుక్తివంతమైన కథ "జయదేవుడి తెలివితేటలు" వరకు సాగిన ఈ కథల ప్రస్థానంలోని ప్రతి కథ ఒక ఆణిముత్యమే!! అనడంలో అతిశయము ఎంత మాత్రం లేదు. మాటలు పూర్తిగా రాని బన్నీ తనకు కావాల్సిన తినుబండారం గురించి ఎలా చెప్పాడో!!.."నాలుగు పదాలతో చెప్పలేని దానిని రెండు గీతల ద్వారా ఎలా చెప్పగలమో" అర్థవంతంగా వివరించిన కథ "బన్నీ గీసిన బొమ్మ" ఆద్యంతం ఆసక్తిదాయకంగా ఈ కథను నడిపించడంలో రచయిత్రి తన ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు, ఇంతకీ బన్నీ ఏమి "తినుబండారం" అడిగాడో తెలియాలి అంటే ఈ కథ ఆసాంతం చదివి తీరాల్సిందే. అర్థం లేని అహంకారం ఎలాంటి అనార్థాలకు దారితీస్తుందో కళ్ళకు కట్టినట్టు చెప్పిన మరో మంచి కథ "ఒవంతెన రెండు మేకలు, ఒక పావురం" ఎవరి అందం వారిది తప్ప ఒకరిని చూసి మరొకరు అసూయపడకూడదు అనే విలువైన నీతిని చాటిన చక్కని కథ "భలే భలే బన్నీ" నెమలి అందాన్ని చూసి అసూయపడ్డ నక్కకు బన్నీ అనే బుల్లి కుందేలు ఎలా బుద్ధి చెప్పి దాని మనసు మార్చిందో ఈ కథలో మనం వివరంగా చదవవచ్చును. పిల్లలకు పెద్దలు చెప్పే కథల ద్వారా వారిలో ఎలాంటి స్ఫూర్తి కలిగి చైతన్యం అవుతారో వివరించి చెప్పిన చక్కని ఆదర్శవంతమైన కథ "అభినందన" పల్లవి తన కొడుకు రోహిత్ కి రోజు చెప్పే నీతి కథలు సాహస గాథలు ద్వారా అతనిలో ఎలా చైతన్యం కలిగిందో వివరిస్తూ బొమ్మల షాపులో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆ షాపుకు అధిక నష్టం జరగ కుండా రోహిత్ చేసిన సాహస కార్యము ఏమిటో వివరంగా తెలుసుకోవాలి అంటే ఈ అభినందన కథ తప్పకుండా ఆద్యంతం చదవాల్సిందే మరి. అల్లరి పిల్లల్లో మంకు పట్టు అని మిషను ఉంటుంది వస్తువులను అనవసరంగా గోపాల చేస్తూ వృధా చేస్తుంటారు అచ్చంగా అలాంటి అలవాట్లు గల బుజ్జి అనే పిల్లాడికి గల ఆ దురలవాటును మానిపించడానికి తల్లి జ్యోతి అతడిని ఒక అనాథ శరణాలయానికి తీసుకువెళ్లి అవసరం, దూబరా,ల గురించి ప్రత్యక్ష అనుభవ పూరిత తేడా చూపిస్తుంది, "అమ్మ నాకు బొమ్మ కావాలి" కథలో... సాంఘిక, చారిత్రక, కాల్పనిక, విధానాల్లో వ్రాసిన ఈ కథల్లోని సందేశాలు అన్ని ఆధునిక సమాజానికి అన్వయిస్తూ చెప్పడంలో రచయిత్రి సుమలత గారు శత శాతం సఫలీకృతమయ్యారు. కథల్లో శైలి అంతా ప్రౌఢసాహిత్య కథల్లా సంభాషణలతో ఉండటం వల్ల నిడివి పెరిగి కథలు సాగదీయ బడ్డాయి. బాలల కథలకు ఉండాల్సిన చెప్పే శైలి ఈ కథల్లో ఉంటే నిడివి తగ్గడంతో పాటు, కథల్లో మరింత స్పష్టత కనిపించేది. ఇవి మినహా కథలు వస్తువుల ఎంపిక రీత్యా సర్వోన్నతంగా ఉన్నాయి.**అభినందన (పిల్లల కథలు) రచన: కె.వి.సుమలత, పేజీలు: 64,వెల: 80/- రూ, ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, ఫోన్: 040- 29884453/54.**



## ఆబాల గోపాలాన్ని అలరించే"బాల కథా చంద్రిక"

బుడతల కోసం బాల సాహిత్యం రాస్తున్నటువంటి బాల సాహితీ వేత్తలు ఉన్నారు. అలాంటి సాహితీ వ్యక్తులు అందరికీ సుపరిచితుడు అయినటువంటి యువ కవి కథల మామయ్యగా ఉండ్రాళ్ల రాజేశం కథా రచయితగా పద్యాలు రాస్తున్నటువంటి పద్య కవిగా, వ్యాఖ్యతగా ఎన్నో సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ బాల సాహిత్యానికి పెద్ద దిక్కుగా నిలిచారన్నది వాస్తవం .విద్యాబుద్ధులు నేర్చుకునే విద్యార్థులను గొప్పవారికి తీర్చిదిద్దాలన్న ఆరాటం పోరాటం యువకవి ఉండ్రాళ్ళ రాజేశం రచనలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ప్రక్రియ ఏదైనా సరే అందులో సిద్ధస్థుడు అందవేసిన చేయి రాజేశం గారిది. తెలుగు పండితులుగా విద్యార్థులకు పాఠం బోధిస్తూ పిల్లల చేత వివిధ ప్రక్రియలపై రచనలను కూడా చేయిస్తాడు. ఇలాంటి రాజేశం గారి కలము నుండి జాలు వారిన కథల పుస్తకమే బాల కథా చంద్రిక .ఇందులో మొత్తం 25 కథలను రాయడం జరిగింది. ప్రతి ఒక్క కథ వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి. తప్పకుండా ప్రతి విద్యార్థి చేతిలో ఉండవలసినటువంటి కథల పుస్తకము అని చెప్పడం అతిశయోక్తి కాదు. ప్రతి విద్యార్థి పాఠశాల గ్రంథాలయంలో ఉండాల్సిన పుస్తకము. పిల్లలు పెద్దలు కూడా చదవాల్సినటువంటి నీతి కథల సమాహారమే ఈ పుస్తకం .

"పదునైన మాట" అనే కథ ద్వారా 'మనసు ముక్కలు కావడం' అనే పదాన్ని చక్కటి ఉదాహరణతో గురువు తన శిష్యులకు వివరించడం రచయిత చక్కగా వర్ణించిన తీరు బాగుంది. ఆద్యాంతం ఆకట్టుకునేలా ఈ కథను రాశారు కవి. మరో కథ "చేదు కాకరకాయ" ఇంజనీరింగ్ పట్ల శ్రద్ధ లేనటువంటి తన కొడుకు సంతోష్ ను తండ్రి మార్చిన విధానం బాగుంది. చేదు కాకరకాయ కూర అంటే నచ్చని కొడుకు నాలుగు రోజులపాటు కాకరకాయ కూర తిని 5వ రోజు నుండి చేదు కాకరకాయని కావాలనడం అతనిలో మార్పు రావడం,తదుపరి చక్కగా చదువుకొని ప్రయోజకుడు కావడం బాగుంది. మరో కథ "శభాష్". విద్యార్థులందరూ జామకాయలు అమ్ముకునే లచ్చవ్వ దగ్గరికి వెళ్లడం డబ్బులు ఇచ్చి కొనుక్కోవడం బాగుంటుంది. కానీ ఇద్దరు తుంటరి విద్యార్థులు దొంగతనంగా జామకాయలు తేవడం ,చివరికి తెలుగు ఉపాధ్యాయుడి చేతిరాత తప్పులు దొరక పట్టడం ద్వారా జామ కాయల లచ్చవ్వ మమ్మల్ని గుర్తు పట్టిన కూడా ఏమీ అనక పోవడం, చివరికి పశ్చాత్తాపం పొంది మారడం, టీచర్ చేత శభాష్ అనిపించుకోవడం బాగుంది.



ఇంకా ఈ కథల పుస్తకంలో విందు భోజనం ,రుణం ,కోపం, చెవిటి కోతి, వ్యవసాయం, ఎవరు గొప్ప నిజమైన స్నేహం లాంటి కథలు కూడా చాలా ఆసక్తికరంగా రచయిత రాయడం జరిగింది. ప్రతి ఒక్క కథలో చక్కటి సందేశంతో పాటు నేటి కాలపు విద్యార్థులకు సరిపోయేటటువంటి చక్కటి దుష్టాలను ఉపయోగించి రవి రాయడం కోసం ఎరుపు పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 62 పుస్తకముఖ చిత్రం అడవి జంతువులతో పచ్చని చెట్లతో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు పుస్తకం ధర 80 రూపాయలు బాలలకు సంబంధించిన కథలు మరెన్నో యువకవి ఉండ్రాళ్ళ రాజేశం గారి కలం నుండి మరెన్నో రచనలు రావాలని కోరుకుంటూ ఈ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు

**పుస్తక ప్రతులకు:**
**ఉండ్రాళ్ళ రాజేశం 9966946084**
**పుస్తక సమీక్ష: యాడవరం చంద్రకాంత్ గౌడ్**

# బిజినెస్

## హాబిల్డ్ యోగా ప్రపంచ రికార్డు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, హాబిల్డ్ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక హాజరుతో నిర్వహించిన ఆన్లైన్ యోగా తరగతితో ఓ గొప్ప ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ శిక్షణా సెషన్ను హాబిల్డ్కు చెందిన యోగా గురువు సౌరభ్ బోత్రా జూన్ 21న నడిపించారు. ప్రపంచవ్యాప్తంగా 169 దేశాల నుండి 7,52,074 మందికి పైగా పాల్గొనడం ద్వారా ఇది అంతర్జాతీయ స్థాయిలో అత్యంత పెద్ద యోగా కార్యక్రమంగా నిలిచింది. ఇది హాబిల్డ్ నెలకొల్పిన ఐదవ ప్రపంచ రికార్డు.
ఈ 45 నిమిషాల గైడెడ్ సెషన్ నాగ్పూర్ నుండి ప్రత్యక్ష ప్రసారంగా నిర్వహించబడింది. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉండటం వల్ల, ఇది భిన్న దేశాల నుండి యోగా అభ్యాసకులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో విజయవంతమైంది. గతంలో కూడా హాబిల్డ్ అనేక రికార్డులు నెలకొల్పింది ు 2024లో యూట్యూబ్ లైవ్లో అత్యధిక వీక్షకుల రికార్డు, వర్చువల్ యోగా, ధ్యాన తరగతులలో అత్యధిక పాల్గొనేవారితో గిన్నిస్ మరియు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తింపు పొందింది. ు హర్ఘర్ యోగా ఉద్యమం భాగంగా ఈ ఉచిత గైడెడ్ సెషన్ నిర్వహించబడింది. ఇది కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాక, మానసిక శ్రేయస్సును కూడా ప్రోత్సహించే ప్రయత్నంగా నిలిచింది. వయస్సు, ప్రాంతం, అనుభవం వంటి వ్యత్యాసాలను అధిగమిస్తూ, హాబిల్డ్ ఒక గొప్ప సమాజాన్ని నిర్మించింది. సహ వ్యవస్థాపకుడు సౌరభ్ బోత్రా ఈ విజయాన్ని సమిష్టి సంకల్పానికి గుర్తుగా అభివర్ణిస్తూ, ఈ గ్లోబల్ ఉద్యమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.




## యాక్ట్ ఫైబర్నెట్, అమెజాన్ ప్రైమ్ లాంచ్ బండిల్




యాక్ట్ ఫైబర్నెట్ కొత్త ప్రైమ్ లైట్ బండిల్ ప్లాన్లను పరిచయం చేయడానికి అమెజాన్ ప్రైమ్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది, హై-స్పీడ్ ఇంటర్నెట్తో పాటు వినోదం, షాపింగ్ మరియు డెలివరీ ప్రయోజనాలను అందిస్తుంది. సబ్స్క్రైబర్లు ఒకే పరికరంలో హెచ్డి నాణ్యతలో ప్రైమ్ వీడియో యొక్క భారతీయ మరియు అంతర్జాతీయ ఒరిజినల్స్, సినిమాలు మరియు టీవీ షోల విస్తారమైన సేకరణకు అపరిమిత యాక్సెస్ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్లు ఉచిత అదే రోజు లేదా మరుసటి రోజు డెలివరీ, ప్రైమ్ డే మరియు గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్కు ముందస్తు యాక్సెస్ మరియు ప్రత్యేక షాపింగ్ డీల్లను కూడా అందిస్తాయి - ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం సభ్యత్వం పొందిన యాక్ట్ వినియోగదారులందరికీ అందుబాటులో ఉంటుంది.
కనెక్టివిటీకి మించి కస్టమర్ విలువను పెంచడంపై యాక్ట్ ఫైబర్నెట్ దృష్టిని ఈ సహకారం నొక్కి చెబుతుంది. యాక్ట్ వీపీ నవీన్ నహర్ మరియు ప్రైమ్ వీడియో ఇండియా శిలాంగి ముఖర్జీ ఇద్దరూ ఈ భాగస్వామ్యం సజావుగా డిజిటల్ సౌలభ్యాన్ని ఎలా నిర్ధారిస్తుందో హైలైట్ చేశారు. ప్రైమ్ లైట్ బండిల్ ప్లాన్లు జైపూర్ మరియు లక్నో వంటి ఎంపిక చేసిన నగరాల్లో ₹699 నుండి ప్రారంభమవుతాయి, హైదరాబాద్ (₹798), పూణే (₹998) మరియు బెంగళూరు (₹949) వంటి నగరాల్లో వేర్వేరు ధరలతో, ప్రీమియం డిజిటల్ యాక్సెస్ను భారతదేశం అంతటా మరింత సరసమైనది మరియు విస్తృతంగా మారుస్తుంది.

## భారతదేశం ఆపరేషన్ సింధు తరలింపును ప్రారంభించింది



ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా, ఈ ప్రాంతంలోని తన పౌరులను రక్షించడానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. జూన్ 17, 2025న, భారత రాయబార కార్యాలయం సహాయంతో 110 మంది భారతీయ విద్యార్థులను ఉత్తర ఇరాన్ నుండి విజయవంతంగా తరలించారు. వారు రోడ్డు మార్గంలో అర్మేనియాలోకి ప్రవేశించారు, రాజధాని యెరెవాన్కు వెళ్లారు, తరువాత విమానంలో న్యూఢిల్లీకి పంపబడ్డారు. జూన్ 19న విద్యార్థులు వచ్చారు మరియు వారిని విదేశాంగ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్వాగతించారు. తరలింపును సులభతరం చేయడంలో కీలక సహకారం అందించినందుకు ఇరాన్ మరియు అర్మేనియా ప్రభుత్వాలకు భారత ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది.
విదేశాల్లో ఉన్న భారతీయ పౌరుల భద్రత అత్యంత ప్రాధాన్యత అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల నుండి ఎక్కువ మంది పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి, అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా తరలింపు కోసం ప్రణాళికలు ఉన్నాయి. పరిస్థితి అభివృద్ధి చెందుతున్నందున సకాలంలో నవీకరణలు మరియు సహాయం కోసం ఇరాన్ మరియు ఇజ్రాయెల్లోని భారతీయ పౌరులు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో సంబంధాలు కొనసాగించాలని కోరారు.

## వైష్ణవోయి గరుడ అద్భుత జీవనం మొదలయ్యే చోటు



విశ్వసనీయ వైష్ణవోయి గ్రూప్ ద్వారా ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ అయిన వైష్ణవోయి గరుడ, దక్షిణ హైదరాబాద్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న హాట్స్పాట్ అయిన శంషాబాద్లోని మామిడిపల్లిలో ఆధునిక కమ్యూనిటీ నివాసాన్ని పునర్నిర్వచిస్తోంది. ఇప్పటికే 160 యూనిట్లు అమ్ముడయ్యాయి, గరుడ బాగా రూపొందించబడిన, ఆచరణాత్మక గృహాలను కోరుకునే కుటుంబాలను ఆకట్టుకుంది. మూడు ఆలోచనాత్మకంగా ప్రణాళిక చేయబడిన టవర్లలో విస్తరించి ఉన్న ఇది సహజ కాంతి, వెంటిలేషన్ మరియు ఫంక్షనల్ లేఅవుట్లకు ప్రాధాన్యతనిచ్చే 330 విశాలమైన 2 %c% 3 బిహెచ్ కె అపార్ట్మెంట్లను అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గ్రాండ్ క్లబ్హౌస్, వెల్నెస్ మరియు వినోద మండలాలు మరియు పిల్లలు మరియు పెద్దల కోసం ప్రత్యేక స్థలాలతో సహా 40,000 చదరపు అడుగులకు పైగా జీవనశైలి సౌకర్యాలు ఉన్నాయి, ఇది కుటుంబాలు ఎదగడానికి మరియు అభివృద్ధి చెందడానికి స్వయం సమృద్ధిగా ఉండే ప్రపంచంగా మారుతుంది.
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్ ఎగ్జిట్ 14, జీఎంఆర్ హై స్ట్రీట్ మాల్, ప్రముఖ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మరియు ప్రతిపాదిత మెట్రో మరియు కోర్టు భవనాల నుండి కొన్ని నిమిషాల్లో వ్యూహాత్మకంగా ఉన్న గరుడ సాటిలేని కనెక్టివిటీని అందిస్తుంది. రాబోయే వరల్డ్ ట్రేడ్ సెంటర్కు త్వరిత ప్రాప్యత మరియు గచ్చిబౌలిలోని ఐటీ మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్కు 30 నిమిషాల డ్రైవ్, నివాసితులకు నేడు మరియు భవిష్యత్తులో సజావుగా కనెక్టివిటీ లభిస్తుంది. ఆకర్షణీయమైన ఈఎంఐ ఎంపికలతో కేవలం ₹67 లక్షల నుండి ప్రారంభమయ్యే వైష్ణవోయి గరుడ సౌకర్యం, సౌలభ్యం మరియు ఆకాంక్షల యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుంది - ఇది దక్షిణ హైదరాబాద్లో అత్యంత చర్చనీయాంశమైన చిరునామాలలో ఒకటిగా నిలిచింది.

## ఇష్క్ బావ్లా కోక్ స్టూడియోపై




కోక్ స్టూడియో భారత్ మూడవ సీజన్లో, హర్యాన్వీ రాప్ ఆర్టిస్ట్ ఢండా న్యోలివాలా రూపొందించిన "ఇష్క్ బావ్లా" అనే కొత్త పాటను ఆవిష్కరించింది.
ఈ ట్రాక్ ప్రేమ, ఆత్మపరిశీలన, మరియు స్వీయ-అవగాహనపై ఆధారపడిన కాలాతీతమైన కథలను ఆధునిక ధ్వనులతో మేళవిస్తుంది. జేవియర్ గ్రేవాల్తో కలిసి ఢండా చేసిన ఈ ప్రదర్శనలో డెరు, బుగ్గు, ఘడ వంటి సంప్రదాయ వాయిద్యాలను ఆధునిక బీట్లతో కలిపి ఓ విభిన్నమైన సంగీత అనుభవాన్ని అందించారు. పాటను రాయడం, స్వరపరచడం, ప్రదర్శించడం అన్నింటినీ ఢండా స్వయంగా నిర్వహించారు.
ఈ పాటలో హర్యానా యొక్క ప్రజల భావోద్వేగాల ప్రతిబింబం ఉంది. కోక్ స్టూడియో భారత్ ద్వారా ధ్వని పరంగా ప్రాంతీయ కళాకారులకు ప్రపంచ స్థాయిలో తమను తెలియజేసే అవకాశాన్ని కల్పించింది. శ్రోతలకు జ్ఞాపకాలలో మిగిలేలా ఉండే ఈ ట్రాక్ ద్వారా కోక్ స్టూడియో తన లక్ష్యమైన వైవిధ్యభరిత భారత సంగీతాన్ని ప్రపంచానికి చాటించడంలో మరొక మెట్టు ఎక్కింది.

## మెదడు కణితులను అర్థం చేసుకోవడం మరియు నిర్వహించడం



మెదడు కణితి నిర్ధారణ గణనీయమైన ఆందోళనకు కారణమవుతుంది ఎందుకంటే మెదడులో ఆలోచన, భావోద్వేగం మరియు శారీరక విధులను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, అన్ని మెదడు కణితులు ఒకేలా ఉండవు్కొన్ని నిరపాయకరమైనవి మరియు నెమ్మదిగా పెరుగుతాయి, మరికొన్ని ఇతర అవయవాల నుండి వ్యాపించిన ప్రాణాంతక లేదా ద్వితీయ కణితులు. కణితి రకం మరియు స్థానాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది లక్షణాలు, చికిత్స ప్రణాళిక మరియు దృక్పథాన్ని ప్రభావితం చేస్తుంది. లక్షణాలు నిరంతర తలనొప్పి, జ్ఞాపకశక్తి సమస్యలు మరియు వ్యక్తిత్వ స్థితి మార్పుల నుండి మూర్ఛలు లేదా బలహీనత వంటి తీవ్రమైన సంకేతాల వరకు ఉంటాయి, వీటిని తరచుగా ఒత్తిడి లేదా అలసటగా తప్పుగా భావిస్తారు. సకాలంలో నిర్ధారణకు ముందస్తు గుర్తింపు మరియు నాడీ సంబంధిత మూల్యాంకనం చాలా ముఖ్యమైనవి.
ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్ల వంటి ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతలు మెదడు కణితి నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు చేశాయి, కణితి పరిమాణం, ప్రవర్తన మరియు మెదడుపై ప్రభావం యొక్క ఖచ్చితమైన విజువలైజేషన్ను అనుమతిస్తాయి. బయాప్సీలు ఇప్పటికీ అవసరం అయినప్పటికీ, అధిక-రిజల్యూషన్ ఇమేజింగ్ మరియు మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ తరచుగా చికిత్స నిర్ణయాలకు మార్గనిర్దేశం చేస్తాయి. చికిత్స అరుదుగా ఒకే పరిమాణానికి సరిపోతుంది మరియు రోగి మరియు కణితి లక్షణాలను బట్టి మారుతుంది. ఇందులో పరిశీలన, శస్త్రచికిత్స, రేడియేషన్ లేదా కీమోథెరపీ ఉండవచ్చు. న్యూరో-నావిగేషన్ మరియు స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరీ వంటి పురోగతులు శస్త్రచికిత్స ఖచ్చితత్వాన్ని మెరుగుపరిచాయి, మెదడు పనితీరును కాపాడుతూ కణితిని తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి, కణితి జన్యుశాస్త్రం ఆధారంగా వ్యక్తిగతీకరించిన విధానాలు ప్రమాణంగా మారాయి.
శారీరక చికిత్సకు మించి, మెదడు కణితులు ప్రసంగం, కదలిక మరియు వ్యక్తిత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి, అందుకే సమగ్ర సంరక్షణలో మానసిక మద్దతు, పునరావాసం మరియు చికిత్స ఉంటాయి. లక్ష్యం మనుగడ మాత్రమే కాదు, జీవన నాణ్యత. రోగులు సమాచారంతో ఉండటానికి, ప్రశ్నలు అడగడానికి మరియు వారి వైద్య బృందంతో నిమగ్నమవ్వడానికి ప్రోత్సహించబడ్డారు. రోగ నిర్ధారణ మరియు చికిత్సలో గణనీయమైన పురోగతితో, అనేక మెదడు కణితులను ఇప్పుడు సమర్థవంతంగా నిర్వహించవచ్చు. ముందస్తు జోక్యం మరియు నిరంతర నాడీ సంబంధిత లక్షణాల అవగాహన ఒక పెద్ద తేడాను కలిగిస్తుంది. అర్హత కలిగిన నిపుణుడిని సంప్రదించడం అనేది స్పష్టత మరియు ఆశతో మెదడు కణితులను అర్థం చేసుకోవడానికి మరియు చికిత్స చేయడానికి మొదటి నమ్మకంగా అడుగు కావచ్చు.

## గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించిన ఫైజర్ మరియు గీతం వర్సిటీ



హైదరాబాద్: గో జ్ఞాన్ ఫౌండేషన్, తెలంగాణ పోలీసులు %c% రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ప్రయత్నాలతో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి గత రెండు నెలల్లో 2000 మందికి పైగా గోవంశ్ లను పశువుల మాఫియా బారి నుండి రక్షించారు మరియు 50 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేయబడ్డాయి.
గోవంశ్ కఠినమైన జీవన పరిస్థితులు, కఠినంగా వ్యవహరించడం మరియు తరచుగా ప్రాణాంతకమైన దుర్వినియోగం మరియు క్రూరత్వాన్ని ఎదుర్కొంటున్నాయి. వారికి మత్తుమందులు లేకుండా క్రమం తప్పకుండా కాస్ట్రేట్ చేయడం, కొమ్ములు తొలగించడం మరియు వేడి-ఇనుము బ్రాండ్ చేయడం జరుగుతుంది. ఫీడ్లాట్లు మరియు కబేళాలకు రవాణా చేయబడిన వారిని తరచుగా విద్యుత్ ప్రోడ్లతో షాక్కు గురి చేస్తారు, కొట్టడం, తన్నడం, లాగడం మరియు ఎక్కువసేపు ఆహారం మరియు నీరు లేకుండా చేస్తారు. రవాణా సమయంలో ట్రక్కులలో ఇరుక్కుపోతాయి, వారి అవయవాలు విరిగిపోతాయి. వారికి గాయాలు మరియు ఇన్ఫెక్షన్లు వస్తాయి. వారిని దూడలను వాటి తల్లుల నుండి వేరు చేసే దృశ్యాలు చూస్తే కలిగే భయానకత మరియు బాధను ఊహించవచ్చు.
తెలంగాణ రాష్ట్ర గోవధ నిషేధ చట్టం 1977 (సెక్షన్లు 3, 5, 6, 10, 11), %c% జంతువుల చట్టం 1960 (సెక్షన్లు 11, 38), జంతువుల రవాణా నియమాలు 1978 (సెక్షన్ 56 %c% డి, ఇ %c%) మరియు %c% 428 మరియు 429, అలాగే ఆంధ్రప్రదేశ్ %c% తెలంగాణ రాష్ట్రాల గౌరవనీయ సుప్రీంకోర్టు %c% హైకోర్టు తీర్పులు ఇవన్నీ మాఫియా కార్యకలాపాలు చట్టవిరుద్ధమైనవి మరియు భారత చట్టం ప్రకారం శిక్షార్హమైనవని సూచిస్తున్నాయి. ఆక్రమ పశువుల రవాణా సమస్యను పరిష్కరించడానికి, తెలంగాణ పోలీసులు అంతర్రాష్ట్ర మరియు అంతర్ జిల్లా చెక్పోస్టులు మరియు పశువైద్య సహాయం కలిగిన పశువుల పెంపకం కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.
కానీ అన్ని పౌర, క్రిమినల్ మరియు నైతిక చట్టాలను ఉల్లంఘిస్తూ, ఈ పశువుల మాఫియా మూగ గోవంశ్ను దారుణంగా హత్య చేస్తూనే ఉంది. ఈ అక్రమ వ్యాపారం వేల కోట్ల నల్లధనాన్ని సృష్టిస్తుంది.
ఈ అమాయక గోవంశీయులకు న్యాయం చేయడానికి, పశువుల అక్రమ రవాణాదారుల నేరపూరిత మరియు భారత వ్యతిరేక కార్యకలాపాలను ఆపడానికి గో జ్ఞాన్ ఫౌండేషన్ వివిధ రాష్ట్ర సంస్థలతో కలిసి పనిచేస్తోంది. సంఘటనలను నివేదించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మరియు చట్టపరమైన పోరాటాలు చేయడం ద్వారా. మాఫియా నుండి పోలీసులు రక్షించిన గోవంశీయులకు పునరావాసం కల్పించడానికి తెలంగాణ రాష్ట్రంలో రెండు గోశాలలను నిర్వహిస్తున్న ధ్యాన్ ఫౌండేషన్ వంటి కొన్ని నిజమైన ఎన్జీఓలు రాష్ట్రంలో పనిచేస్తున్నారు. వారు అనారోగ్యంతో, గాయపడిన, వదిలివేయబడిన మరియు అనాథలైన గోవంశులను కూడా ఆశ్రయిస్తారు, అంటే వారి ఆశ్రయంలో ఉన్న గోవంశీయులలో 90 శాతం మగవారే, మరియు ఆడవారిలో కూడా అవి ఎక్కువగా వృద్ధ మరియు ఉత్పాదకత లేని ఆవులే.తెలంగాణ రాష్ట్రంలో ధ్యాన్ ఫౌండేషన్ వంటి కొన్ని నిజమైన ఎన్జీఓలు గోవంశీయుల రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. వృద్ధులే కాగా, ఉత్పాదకత లేని ఆవులే అధికంగా కనిపిస్తాయి.

## యోగా దినోత్సవం విశ్వవ్యాప్తంగా వేడుక



జూన్ 21, న్యూఢిల్లీ%c% భారతదేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు, జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. అమెరికా నుండి రష్యా, చైనా, యునైటెడ్ కింగ్డమ్, ఫ్రాన్స్, జపాన్, ఖతార్, ఆస్ట్రేలియా మరియు ఆఫ్రికాలోని వివిధ నగరాల వరకు, వేలాది మంది సామూహిక యోగా సెషన్లలో పాల్గొన్నారు, ఈ పురాతన భారతీయ క్రమశిక్షణకు నివాళి అర్పించారు. న్యూయార్క్లో మరియు జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయాలలో కూడా ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించబడ్డాయి, భారతీయ సంతతికి చెందిన ప్రజలు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ మిషన్లు ప్రత్యేక యోగా సెషన్లను నిర్వహించాయి, ఇక్కడ వేలాది మంది యోగా నిపుణుల నుండి ప్రత్యేకమైన పద్ధతులను నేర్చుకున్నారు. న్యూయార్క్లోని ఐకానిక్ టైమ్స్ స్క్వేర్లో, వందలాది మంది గుమిగూడి యోగాను తమ దైనందిన జీవితంలో చేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో, ప్రఖ్యాత యోగా గురువు దీపక్ చోప్రా ధ్యాన సెషన్కు నాయకత్వం వహించారు, దీనిలో 1,200 మందికి పైగా పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి పి. హరీష్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇతివృత్తం "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" "వసుధైవ కుటుంబకం" - ప్రపంచం ఒకే కుటుంబం అనే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని అన్నారు.
లండన్లో, రాజు చార్లెస్ %c% నుండి ఒక ప్రత్యేక సందేశాన్ని చదివి వినిపించారు. చైనాలో, బీజింగ్లోని భారత రాయబార కార్యాలయం యోగా పోటీని నిర్వహించింది. దక్షిణ సూడాన్లో జుబాలో భారత రాయబార కార్యాలయం నిర్వహించిన యోగా దినోత్సవ వేడుక ముఖ్యంగా స్ఫూర్తిదాయకంగా ఉంది, దీనికి భారత సమాజ సభ్యులు, దక్షిణ సూడాన్ పౌరులు మరియు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులు పాల్గొన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రతిపాదించారు ప్రతిపాదించడం గమనించదగ్గ విషయం. ఈ ప్రతిపాదనను 193 దేశాల మద్దతుతో డిసెంబర్ 11, 2014న ఆమోదించారు. 2015 నుండి, ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా ఒక గొప్ప యోగా పండుగగా జరుపుకుంటున్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా, యోగా ప్రపంచ ఐక్యత, శాంతి మరియు ఆరోగ్య సందేశాన్ని ప్రపంచానికి అందించింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, ఇప్పుడు ప్రపంచం ఆదరిస్తున్న జీవన విధానం.

## యుఫ్లెక్స్ ప్రారంభించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆర్పిఇటి పరిష్కారం




భారతదేశంలో అతిపెద్ద ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ కంపెనీ అయిన యుఫ్లెక్స్, రీసైకిల్ చేసిన పిఇటి ని వర్జిన్ పిఇటి తో సమానంగా నిలిచే ఒక అద్భుతమైన ఎఫ్ఎస్ఎస్ఏఐ -కంప్లైంట్ సింగిల్-పెల్లెట్ సొల్యూషన్ను ఆవిష్కరించింది, ఇది ఆహారం మరియు పానీయాల బ్రాండ్లకు సజావుగా, సురక్షితమైన మరియు స్థిరమైన ప్యాకేజింగ్ ఎంపికను అందిస్తుంది. ఈ వినూత్న పెల్లెట్ ప్యాకేజింగ్లో అధిక స్పష్టత, బలం మరియు తక్కువ ఎసిటాల్డిహైడ్ కంటెంట్ను అనుమతిస్తుంది, అదే సమయంలో ఇప్పటికే ఉన్న పిఇటి తయారీ లైన్లకు అనుకూలంగా ఉంటుంది - కొత్త మౌలిక సదుపాయాల అవసరాన్ని తొలగిస్తుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ మరియు యుఎస్ఎఫ్డిఏ ప్రమాణాలకు అనుగుణంగా, ఇది ఆర్థిక సంవత్సరం 26 నాటికి పిఇటి బాటిల్ వంటి దృఢమైన ప్లాస్టిక్ ప్యాకేజింగ్లో 30% రీసైకిల్ చేయబడిన కంటెంట్ను తప్పనిసరి చేసే భారత ప్రభుత్వ విస్తరించిన ఉత్పత్తిదారు బాధ్యత (ఇపిఆర్) నిబంధనలకు మద్దతు ఇస్తుంది.
స్థిరత్వానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, యుఫ్లెక్స్ ఇటీవల నోయిడాలో కొత్త రీసైక్లింగ్ సౌకర్యాలలో ₹317 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. 72,000 ఎంటిపిఏ కంటే ఎక్కువ రీసైక్లింగ్ సామర్థ్యం మరియు భారతదేశం, ఈజిప్ట్, పోలాండ్, ఈజిప్ట్ మరియు మెక్సికోలలో ప్రపంచ కార్యకలాపాలతో, యుఫ్లెక్స్ ఇప్పటికే 5 బిలియన్లకు పైగా పిఇటి బాటిళ్లను రీసైకిల్ చేసింది. ఆహార సంబంధ వినియోగం కోసం ఆర్పిఇటి, ఆర్పిఎ మరియు ఆర్పిపి లను రీసైకిల్ చేయడానికి ఆమోదించబడిన ఏకైక భారతీయ కంపెనీ కూడా ఇదే. ఆర్థిక సంవత్సరం 25 లో మాత్రమే, కంపెనీ 8,200 మెట్రిక్ టన్నుల మిశ్రమ ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రాసెస్ చేసింది, దాని వృత్తాకార ఆర్థిక లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లింది మరియు వినియోగానంతర వ్యర్థాలను రీసైకిల్ చేయబడిన పదార్థాలలో ఆవిష్కరణలకు దారితీసింది.

## వైజాగ్ యోగా చరిత్ర సృష్టించింది



ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత రత్నం విశాఖపట్నం అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను నెలకొల్పడం ద్వారా ప్రపంచ ముఖ్యాంశాలలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుష్ శాఖ నిర్వహించిన ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వం వహించారు, బీచ్ రోడ్లోని 30 కిలోమీటర్ల విస్తర్ణంలో 3 లక్షలకు పైగా పాల్గొనేవారు యోగా ప్రదర్శన చేశారు, ఇది "ఒకే వేదికలో అతిపెద్ద యోగా పాఠం" రికార్డును సృష్టించింది. 25,000 మందికి పైగా ప్రజలు ఒకేసారి సూర్య నమస్కారాన్ని ప్రదర్శించడం ద్వారా మరొక రికార్డు సృష్టించబడింది, ఇది సమకాలీకరణ మరియు ఆధ్యాత్మిక శక్తిని అద్భుతంగా ప్రదర్శించింది.
ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కన్సల్టెంట్ శ్రీ నిశ్చల్ బరోట్ నాయకత్వం వహించారు, ఆయన శిక్షణ పొందిన స్టీవార్డ్లు మరియు రియల్-టైమ్ ట్రాకింగ్ సహాయంతో సజావుగా సమన్వయం చేసుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ఆరోగ్య మంత్రి డాక్టర్ ఎవిస్ కృష్ణతో సహా అగ్ర రాష్ట్ర నాయకుల భాగస్వామ్యం ఈ కార్యక్రమం యొక్క వైభవాన్ని మరింత పెంచింది. ఈ విజయాలు విశాఖపట్నంను యోగా, వెల్నెస్ మరియు సాంస్కృతిక దౌత్యానికి పెరుగుతున్న ప్రపంచ కేంద్రంగా నిలిపాయి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రోత్సహించిన సాంప్రదాయ పద్ధతుల ద్వారా ప్రజారోగ్యం మరియు పర్యాటక రంగానికి ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన వాద్నగర్



అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు, గుజరాత్లోని చారిత్రాత్మక పట్టణం వాద్నగర్, ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద సామూహిక కోబ్రా పోజ్ (భుజంగాసన) ప్రదర్శనను నిర్వహించడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లోకి ప్రవేశించింది, సుందరమైన తానా-రిరి గార్డెన్లో ఒకేసారి 1,000 మందికి పైగా ఈ ఆసనాన్ని ప్రదర్శించారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో గుజరాత్ యోగా బోర్డు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మస్థలంలో జరిగింది మరియు కఠినమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మార్గదర్శకాలను అనుసరించింది. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ మరియు హోం శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష్ సంఘవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, యోగా మరియు సాంప్రదాయ సంక్షేమం పట్ల రాష్ట్రం యొక్క అంకితభావాన్ని బలోపేతం చేశారు. గిన్నిస్ కన్సల్టెంట్ నిశ్చల్ బారోట్ మరియు అతని బృందం విజయవంతమైన అమలును నిర్వహించారు, ఖచ్చితమైన సమన్వయం మరియు ధృవీకరణను నిర్ధారించారు. బారోట్ పాల్గొనేవారి సమిష్టి స్ఫూర్తిని ప్రశంసించారు మరియు సాంస్కృతికంగా గొప్ప ప్రదేశంలో ఈ రికార్డును సాధించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ విజయం గుజరాత్ యొక్క వెల్నెస్ వారసత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయిని జోడిస్తుంది మరియు సమగ్ర శ్రేయస్సు మరియు సాంస్కృతిక గర్వానికి సాధనంగా యోగా పట్ల దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది.

## మహీంద్రా ఫ్యూరియో 8 ఆవిష్కరణ




మహీంద్రా ట్రక్ అండ్ బస్ బిజినెస్ తన లేటెస్ట్ ఎల్సీవీ శ్రేణి అయిన మహీంద్రా ఫ్యూరియో 8ను "అత్యధిక మైలేజీ పొందండి లేదా ట్రక్కును వాపసు ఇవ్వండి" అనే గ్యారంటీతో మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ ట్రక్కు 4 టైర్ మరియు 6 టైర్ వేరియంట్లలో లభిస్తుంది, 20 అడుగులు మరియు 22 అడుగులు లోడ్ బాడీ సామర్థ్యాలతో భారతదేశంలోనే తొలిసారి ఈ స్థాయిలో అందుబాటులో ఉంది. విభాగంలోనే అత్యుత్తమమైన 7 అడుగుల లోడింగ్ ఏరియాతో, అధికంగా లోడ్ను మోయగల సామర్థ్యం ఉంది. డ్యుయల్ మోడ్ ఫ్యుయెల్స్మార్ట్ టెక్నాలజీ గల ఎండిఐ టెక్ ఇంజిన్తో, ఎలాంటి పరిస్థితుల్లోనైనా అధిక మైలేజీని అందించగలదు. ఇవన్నీ చకాన్ ప్లాంట్లో తయారవుతున్నాయి.
ఈ ట్రక్ శ్రేణికి మహీంద్రా కంపెనీ 400 కంటే ఎక్కువ సర్వీస్ టచ్పాయింట్ల మద్దతుతో, తక్కువ టిసిఒ, అధిక లాభదాయకత, మెరుగైన భద్రత, డ్రైవింగ్ సౌలభ్యం వంటి ఫీచర్లతో కస్టమర్ల కోసం రూపొందించింది. ఐమాక్స్ టెలిమ్యాటిక్స్ టెక్నాలజీతో వాహన ట్రాకింగ్, డ్రైవర్ పనితీరు విశ్లేషణ, ఫ్లీట్ మానిటరింగ్ మొదలైన స్మార్ట్ ఫీచర్లు అందించబడతాయి. 36 గంటల టర్న్అరౌండ్ గ్యారంటీ, వాహనం రోడ్డు మీదకి తిరిగి రావడంలో 48 గంటల హామీలు, అదనంగా రోజుకు రూ. 3,000/1,000 లాంటి మద్దతుతో ఫ్యూరియో 8 మార్కెట్లో లభిస్తోంది. ఇది వాణిజ్య వాహనాల విభాగంలో గేమ్ఛేంజర్గా మారనుంది.

## 360 వన్ వెల్త్ క్రియేటర్స్ లిస్ట్

360 వన్ వెల్త్ సంస్థ, క్రిసిల్తో భాగస్వామ్యం చేసుకొని తొలిసారి 360 వన్ వెల్త్ క్రియేటర్స్ లిస్ట్ను విడుదల చేసింది. ఇందులో రూ. 500 కోట్ల కనీస నికర విలువ కలిగిన 2,013 మంది సంపద సృష్టికర్తలు ఉన్నారు. వీరి మొత్తం నికర విలువ రూ. 100 లక్షల కోట్లు కాగా, ఇది భారత జీడీపీలో మూడవ వంతు.
ఇందులో ఆకాశ్ అంబానీ, అనంత్ అంబానీ చెరి రూ. 3.59 లక్షల కోట్ల నికర విలువతో అత్యంత సంపన్నులుగా ఉన్నారు. జాబితాలో భాగమైన వారిలో చాలా మంది ఎంట్రప్రెన్యూర్లు, ప్రొఫెషనల్స్, వారసులు, ఇన్వెస్టర్లు ఉన్నారు.
మహిళల ప్రాతినిధ్యం 24 శాతం కాగా, ఫార్మా రంగంలో ఇది 33 శాతంగా ఉంది. వారసత్వంగా సంపదను పొందిన మహిళలు పురుషులకన్నా 23 శాతం ఎక్కువ సంపద కలిగి ఉన్నారు. 540 మంది మహిళలు జాబితాలో ఉండగా, ఈషా అంబానీ అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఈమెతో పాటు ఆరోగ్య, ఐటీ, ఇంజినీరింగ్ రంగాల్లో 29 మంది మహిళా నేతలు మరియు 21 మంది తొలి తరం మహిళా ఎంట్రప్రెన్యూర్లు ఉన్నారు.
జాబితాలోని సంపదలో 93 శాతం లిస్టెడ్ కంపెనీలదే. బ్యాంకింగ్, టెలికం, ఏవియేషన్ రంగాల్లో సగటు వ్యక్తిగత సంపద అత్యధికంగా ఉంది. 62 శాతం మంది తమ వ్యాపారాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మిగతా 38 శాతం ప్యాసివ్ లీడ్ విభాగంలో ఉన్నారు. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్ సంపద సృష్టికర్తల కేంద్రంగా నిలుస్తున్నాయి.
టెక్, ఫిన్టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, బయోటెక్, డ్రోన్స్ వంటి రంగాల్లో 40 ఏళ్లలోపు యువ సంపన్నులు విజయం సాధించారు. 90 మంది సంపద సృష్టికర్తలు గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, ఉద్యోగావకాశాలు కల్పిస్తూ తమ వ్యాపారాలతో సామాజిక అభివృద్ధికి దోహదపడుతున్నారు. ఇలాంటి విశ్లేషణతో కూడిన 360 వన్ వెల్త్ క్రియేటర్స్ లిస్ట్ భారత సంపద వ్యవస్థలోని వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తోంది.



## శంషాబాద్ ఎయిర్ పోర్టులో నిలచిన బ్రిటన్ విమానం

**ఇరాన్‌పై అమెరికా మెరుపు దాడులే కారణం**

హైదరాబాద్ : ఇరాన్ పై అమెరికా మెరుపు దాడి చేస్తోంది. ఈ ఘటన ప్రపంచ ప్రయాణాలపై ప్రభావం చూపుతోంది. ఈ తరుణంలోనే శంషాబాద్ ఎయిర్ పోర్టులో బ్రిటీష్ ఎయిర్ వేస్ విమానం నిలిచిపోయింది.. హైదరాబాద్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో లండన్కు వెళ్లాల్సిన బ్రిటీష్ ఎయిర్వేస్ విమానంకు అనుమతి రాకపోవడంతో రెండు గంటలుగా రన్వేపైనే నిలిచిపోయింది. సిబ్బంది యుద్ధ పరిస్థితులే కారణమని వెల్లడించగా, టేకాఫ్ ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలోకి అమెరికా దిగింది. ఇరాన్లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా ప్రత్యక్ష దాడులు జరిపింది. ఈ మేరకు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ లోని మూడు అణు కేంద్రాలను విజయవంతంగా ధ్వంసం చేశామని తెలిపారు ట్రంప్. విషయం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా హాట్టాపిక్గా మారింది. ఈ దాడులతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో అమెరికా పలు నగరాల్లో హై అలర్ట్ ప్రకటించింది. టెహ్రాన్ ఎలా స్పందిస్తుందోనని అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



### ఉద్రిక్తతలను తగ్గించడం

# మీ లక్ష్యం కావాలి

- ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రధాని
- ఇరాన్ అధ్యక్షుడితో దౌత్యం కోసం ప్రధాని మోడీ పిలుపు
- అణు సౌకర్యాలను వాడుతామనటం సరికాదని వెల్లడి
- యురేనియంను అభివృద్ధి చేయకుండా నిరోధించే లక్ష్యంవైపుగా పయనించాలి
- ఖమేనీతో తన సంభాషణపై ఎక్స్ లో ప్రధాని పోస్టులు

న్యూఢిల్లీ : ఇరాన్ భూగర్భ అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఇరుకున పడిన దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్తో మాట్లాడుతూ, "తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, సంభాషణలు మరియు దౌత్యం" కోసం పిలుపునిచ్చారు. ఇటీవలి ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీ తో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితి గురించి మేము వివరంగా చర్చించాము. ఇటీవలి ఉద్రిక్తతలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుకు సాగడానికి మరియు ప్రాంతీయ శాంతి, భద్రత మరియు స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి తక్షణ ఉద్రిక్తత తగ్గింపు, సంభాషణ మరియు దౌత్యం కోసం మా పిలుపును పునరుద్ఘాటించారు" అని ప్రధాని మోదీ ఎక్స్ లో రాశారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి ఇజ్రాయెల్ చేస్తున్న ప్రయత్నంలో తనను తాను చొప్పించుకుని, అమెరికా నేడు దేశంలోని మూడు ప్రదేశాలపై దాడి చేసింది. ఇరాన్ అణు కార్యక్రమానికి అనుసంధానించబడిన భారీగా బలవర్థకమైన ప్రదేశాలను నాశనం చేయడానికి అమెరికా అమెరికన్ స్టెల్త్ బాంబర్లు మరియు 30,000 పౌండ్ల (13,600 కిలోల) బంకర్ బస్టర్ బాంబులను ఉపయోగించింది. ఇరాన్ ఆయుధ-గ్రేడ్ యురేనియంను అభివృద్ధి చేయకుండా నిరోధించే లక్ష్యంతో వాషింగ్టన్ మరియు టెహ్రాన్ అణు ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్న సమయంలోనే ఇజ్రాయెల్ దాడి మరియు అమెరికా తదుపరి దాడులు జరిగాయి. ఇరాన్ యొక్క ఫోర్డో, ఇస్ఫహాన్ మరియు నటాంజ్ అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసింది. ఇరాన్ అమెరికా దాడికి తీవ్రంగా స్పందించింది, ప్రతీకార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. "వాషింగ్టన్లోని చట్టవిరుద్ధమైన పరిపాలన అయిన యుద్ధోన్మాదం దాని దురాక్రమణ చర్య యొక్క ప్రమాదకరమైన పరిణామాలకు మరియు దూరప్రాంత ప్రభావాలకు పూర్తిగా బాధ్యత వహిస్తుంది" అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి అన్నారు.

"దౌత్యానికి తలుపు" ఎల్లప్పుడూ తెరిచి ఉండాలని అరాఘ్చి అన్నారు, "ఇప్పుడు పరిస్థితి అలా కాద రిపబ్లిక్కి అమెరికా ఇటీవలి చర్యలలో దాటని "ఎర్ర రేఖ" లేదని అరాఘ్చి అన్నారు. "మరియు చివరిది మరియు అత్యంత ప్రమాదకరమైనది ఏమిటంటే, వారు అణు సౌకర్యాలపై మాత్రమే దాడి చేయడం ద్వారా చాలా పెద్ద ఎర్ర రేఖను దాటినప్పుడు నిన్న రాత్రి జరిగింది" అని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితిపై, ముఖ్యంగా ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న వివాదంపై అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రధానమంత్రికి వివరణాత్మకంగా వివరించారు మరియు తన దృక్పథాన్ని పంచుకున్నారు. ఇటీవలి ఉద్రిక్తతలపై భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భారతదేశం శాంతి మరియు మానవత్వం వైపు ఉందని ప్రధానమంత్రి తెలియజేశారు. ఈ సందర్భంలో, ముందుకు సాగడానికి తక్షణ ఉద్రిక్తత తగ్గింపు, సంభాషణ మరియు దౌత్యం అవసరాన్ని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ప్రాంతీయ శాంతి, భద్రత మరియు స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి భారతదేశం మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. భారతీయ సమాజం సురక్షితంగా తిరిగి రావడానికి మరియు స్వదేశానికి తిరిగి రావడానికి కొనసాగుతున్న మద్దతుకు అధ్యక్షుడు పెజెష్కియాన్కు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వాణిజ్యం మరియు ఆర్థిక సహకారం, సైన్స్ %డ% టెక్నాలజీ మరియు ప్రజల మధ్య సంబంధాలు వంటి వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయడం కొనసాగించడానికి ఉమ్మడి నిబద్ధతను ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు.

## ఇరాన్‌పై అమెరికా దాడులపై రష్యా ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇరాన్పై అమెరికా గగనతల దాడులు చేసిన నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వదేవ్కీ లక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశానికి అణ్వాయుధాలను సరఫరా చేసేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అయితే, వాటి పేర్లను మాత్రం వెల్లడించలేదు. ఇజ్రాయెల్, అమెరికా దాడులను రష్యా వ్యతిరేకిస్తుండటం, ఆ దేశం అణ్వాయుధాలను కూడా కలిగి ఉన్న నేపథ్యంలో మెద్వదేవ్ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అంతేకాకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరుపైనా ఆయన విమర్శలు గుప్పించారు. మధ్యప్రాచ్యంలో మరో యుద్ధానికి ట్రంప్ తెరతీశారని అన్నారు. శాంతి దూతగా చెప్పుకొంటూ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన.. యుద్ధానికి కారణమవుతున్నారని మండిపడ్డారు. ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటికే ఇరాన్లోని సామాన్య ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని, ఎప్పుడేం జరుగుతుందో తెలియక భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ దేశంపై దాడులు చేసి.. అమెరికా కొత్త వివాదానికి తెరలేపిందని విమర్శించారు.

**అరాఘ్చీ తగిన బుద్ధి చెబుతాం:** ఇరాన్ తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోని అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ప్రత్యర్థులకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇస్తాంబుల్లో జరుగుతున్న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన.. ఆదివారం మీడియాతో మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు పుతిన్తో సమావేశమయ్యేందుకు మాస్కో వెళ్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆయనతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. "రష్యా, ఇరాన్ మిత్ర దేశాలు. పరస్పరం సహకరించుకుంటాయి. తాజా పరిస్థితులను పుతిన్కు వివరించేందుకు మాస్కో వెళ్తున్నా. ఆయనతో చర్చించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటాం." అని అరాగ్చీ మీడియాకు వివరించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా.. తమ దేశ భూభాగాలపై దాడికి పాల్పడిందని మండిపడ్డారు. అణుస్థావరాలపై దాడులు చేసి.. అమెరికా తన హద్దును దాటేసిందని అన్నారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యూఎన్ చార్టర్లోని ఆర్టికల్ 51 ప్రకారం ఆత్మరక్షణ చేసుకునే హక్కును వినియోగించుకుంటుందన్నారు. అదును చూసి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



# రెండు రోజుల్లో ఇరాన్‌పై మరిన్ని దాడులు

- ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం
- అనుకున్న సమయం కంటే ముందే ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడ్డ అమెరికా సేనలు
- లక్ష్యం అందుకుంటామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్ : ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచాన్ని ఏమార్చారు. తాను చెప్పిన సమయం కంటే ముందే ఇరాన్పై ఆకస్మిక దాడులు చేపట్టారు. ఇజ్రాయెల్కు సహకారంగా రంగంలోకి దిగిన అమెరికా దెబ్బకు ఇరాన్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

"ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లోగా చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటాను. అప్పటివరకు ఈ విషయం గురించి ప్రస్తావించను" అని ట్రంప్ ఇటీవల మీడియాకు వెల్లడించారు. కానీ, ఆయన చెప్పిన సమయంలోపే ఇరాన్పై అమెరికా దాడులు చేసింది. బీ-2 స్పిరిట్ బాంబర్లతో విరుచుకుపడింది. అమెరికా చర్యకు యుద్ధ వాతావరణం మరింత వేడెక్కింది. 30 వేల పౌండ్ల బంకర్ బస్టర్ బాంబులను మోయగల ఆరు బీ-2 స్టెల్త్ బాంబర్లు మిస్సోరీ నుంచి బయలుదేరిన కాసేపట్లోనే ఇరాన్పై దాడులు జరిగాయి.

ప్రతి అంశంలో రెండు వారాల గడువు ఇవ్వడం ట్రంప్కి అలవాటు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలోనూ ట్రంప్ రెండు వారాల గడువును ప్రస్తావించడంతో.. తమకు సమయం లభించిందని ఇరాన్ అనుకుంది. అయితే ఇజ్రాయెల్కు బహిరంగంగా ఏ విషయం చెప్పకుండానే దాడులకు ఉపక్రమించారు ట్రంప్. మరోవైపు టెల్ అవీవ్ కూడా ఏమీ తెలియనట్లే ప్రకటనలు చేసింది. శనివారం రాత్రి చేసిన ప్రకటనలో 'అగ్రరాజ్యం సహకరించినా, లేకపోయినా సొంతగానే దాడులు చేస్తాం' అని ప్రకటించింది. దీంతో ఇప్పట్లో అమెరికా చర్యలు తీసుకోదులే అనే భావనలో ఇరాన్ ఉండిపోయింది. అగ్రరాజ్యం దాడులు ముగిశాక.. తాము సమన్వయంతో వాటికి సహకరించామని ఇజ్రాయెల్ వెల్లడించింది. రెండు దేశాలు బహిరంగ ప్రకటనలతో శత్రు దేశాన్ని ఏమార్చి తమ యుద్ధ వ్యూహాన్ని అమలు చేశాయి.

ఈ దాడులపై స్పందించిన ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతినబూనింది. పశ్చిమాసియాలోని అమెరికా పౌరులు, సైనిక సిబ్బందిని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని ఇరాన్ అధికారిక మీడియా అగ్ర రాజ్యాన్ని హెచ్చరించింది. 'అమెరికా అధ్యక్షుడు ప్రారంభించారు.. తాము పూర్తి చేస్తామ'ని ఇరాన్ హెచ్చరించింది. టెహ్రాన్ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అగ్రరాజ్యంపై దాడికి యత్నిస్తే.. ఎన్నడూ చూడని విధంగా దాడులతో విరుచుకుపడతామని హెచ్చరించారు.

### ఇరాన్ మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు సరికాదు

- ఈ దాడులను తీవ్రంగా ఖండించిన అసదుద్దీన్ ఒవైసీ
- అనంతరం పాకిస్తాన్ పై ఒవైసీ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: ఇరాన్ లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా ప్రత్యక్షంగా దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఇరాన్లోని మూడు కీలక అణు కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్లపై అమెరికా సైన్యం వైమానిక దాడులను ఖండించారు. అనంతరం పాకిస్థాన్పై ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు వచ్చే ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని కోరుతూ ఆయన పేరును అధికారికంగా ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించడాన్ని ఒవైసీ గుర్తు చేశారు. ట్రంప్కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ సిఫారసు చేసిన పాక్ వైఖరి ఏంటి? అని ప్రశ్నించారు. ఇరాన్లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడుల పట్ల ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఇది అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి చార్టర్ను పూర్తిగా ఉల్లంఘించడమేనని ధ్వజమెత్తారు. గాజాలో పాలస్తీనియన్లపై జరుగుతున్న మారణహోమాన్ని కప్పిపుచ్చేందుకే అమెరికా ఈ దాడులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడులతో ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఆపుతుందని భావించడంలేదని స్పష్టం చేశారు. అమెరికా చర్యలు కేవలం అంతర్జాతీయ చట్టాలు, ఐరాస చార్టర్ను మాత్రమే కాకుండా, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, అమెరికా రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నాయని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం, అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏ దేశంపైనా యుద్ధం చేయరాదని ఆయన గుర్తుచేశారు. ఇజ్రాయెల్ అణ్వాయుధాల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఒవైసీ ప్రశ్నించారు. "700 నుంచి 800 అణు వార్హెడ్లు కలిగి, ఎన్పీటీపై సంతకం చేయని, ఐఏఈఏ అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఇన్స్పెక్టర్లను అనుమతించని ఇజ్రాయెల్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు" అని ఆయన అన్నారు.

# బాంబులేస్తే నోబెల్ శాంతి బహుమతి ఇచ్చేస్తారా

**లాజిక్ వాదనలు వినిపిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

ఓవైపు నోబెల్ శాంతి బహుమతి కావాలంటున్న ట్రంప్, మరోవైపు ఇరాన్ పై బాంబుల వర్షం కురిపించారు. ఆయన లాజిక్ ఏంటి..? వారం రోజులు గడువిచ్చి మరీ ఇరాన్ పై రెండు రోజుల్లోనే విరుచుకు పడటం ఏంటి..? అలాంటి నాయకుడికి ప్రపంచంలో ఎవరైనా శాంతి బహుమతి ఇస్తారా..? యుద్ధోన్మాది అనే బిరుదు ఇస్తారా..?

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏ రెండు దేశాల మధ్య ఘర్షణ మొదలైనా వెంటనే ట్రంప్ అక్కడ దూరేస్తున్నారు. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలో తలదూర్చారు ట్రంప్. వాస్తవానికి అది పూర్తిగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం. మూడో దేశం ఏదీ అందులో ఇన్వాల్వ్ కాలేదు. కానీ ఎక్కడో ఉన్న అమెరికా మాత్రం ఇరాన్ కి వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్ చెప్పినట్టు అణ్వాయుధ కేంద్రాలను మూసివేయాలని చెప్పింది. ఇరాన్ సుప్రీం లీడర్ ని చంపేయడం పెద్ద పనేం కాదన్నది. వారం రోజుల్లోగా చర్చలకు సిద్ధం కావాలని లేకపోతే ఇరాన్ అంతూ చూస్తామన్నారు ట్రంప్. అయితే ఆయన అంతవరకు వేచి చూడలేదు. వారం రోజులు అని గడువు విధించి రెండు రోజులు కూడా కాకముందే ట్రంప్ ఇరాన్ పై ఆకస్మిక దాడులు చేశారు. బీ-2 స్పిరిట్ బాంబర్లతో ఇరాన్ పై అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి.

ఈ దాడులపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. పశ్చిమాసియాలోని అమెరికా పౌరులు, సైనిక సిబ్బందిని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని ఇరాన్ అధికారిక మీడియా తెలిపింది. దాడులు, ప్రతిదాడులతో ఒక్కసారిగా వాతావరణం మరింత వేడెక్కింది. దీనంతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కావడం విశేషం. అరేబియా సముద్రంలో సరకు రవాణా ఓడలపై దాడులు జరిగితే దానికి పరోక్షంగా ట్రంపే కారకుడు అవుతాడు. యుద్ధం చేయాలనుకోవడం, చేయడం, చేయకపోవడం.. అమెరికా ఇష్టం.

కానీ యుద్ధం చేయాలనే ఉద్దేశం ఉన్న ట్రంప్.. నోబెల్ శాంతి పురస్కారం తనకు కావాలని డిమాండ్ చేయడం ఇక్కడ అన్నిటికంటే పెద్ద జోక్. అలాంటి ట్రంప్ కి పాకిస్తాన్ మద్దతివ్వడం మరింత పెద్ద జోక్. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరుని పాకిస్తాన్ ప్రతిపాదించింది. ట్రంప్ ని ప్రత్యక్షంగా, పరోక్షంగా కాకా పట్టేందుకే పాకిస్తాన్ ఈ ఉపాయం ఆలోచించిందని ప్రపంచ దేశాలంటున్నాయి. పదే పదే తనకు నోబెల్ శాంతి బహుమతి కావాలంటున్న ట్రంప్ కి.. అది ఎప్పటికీ తనకు దక్కదని తెలుసు. అందుకే తన అక్కసునంతా ఇటీవల వెళ్లగక్కారు. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాల్ని ఆపేస్తున్న తనకు ఆ అవార్డు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యుద్ధాల్ని నిజంగా ఆపేస్తే అవార్డు ఇచ్చే అవకాశముంది. కానీ భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని తప్పుడు ప్రచారం చేసుకుంటే అవార్డు ఎందుకిస్తారు. పోనీ ఆ తప్పుడు ప్రచారాన్ని ప్రపంచం నమ్మినా, ఇప్పుడు ఇరాన్ పై బాంబులేయించిన అమెరికా అధ్యక్షుడు శాంతికాముకుడు అంటే ఎవరైనా నమ్ముతారా..? అందుకే ట్రంప్ కి శాంతి బహుమతి అనేది ప్రపంచ జోక్ గా మారిపోయింది.



## భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతలు

- దాయాదీ ఉక్కిరిబిక్కిరి
- డ్యామ్ ల గేట్లను మూసేయటంతో ఎండుతున్న పాకిస్తాన్ గొంతులు



న్యూఢిల్లీ: యుద్ధమంటే బాంబుల వర్షం కురిపించడం, శత్రువులను గురిపెట్టడమా? విమానాలు శత్రు దేశంపైకి దూసుకెళ్లేనే సమరం మొదలైనట్లా? క్షిపణులు ఎక్కుపెడితేనే సమరభేరి మోగినట్లా? కానే కాదు.. ఎందుకంటే ఇది కత్తులు దూసే కాలం కాదు. విల్లంబులు సంధించే యుద్ధాలు కావు. రక్తం కళ్లజూస్తేనే, శత్రువు లొంగిపోతేనే విజయమనుకునే రోజులు ఎప్పుడో పోయాయి. బొందిలో ప్రాణమున్నా ఊపిరి ఆపేయొచ్చు. బలప్రయోగం చేయకుండానే కాళ్లుచేతులు కట్టేయొచ్చు. పాకిస్తాన్ విషయంలో ఇప్పుడు భారత్ చేస్తోంది అదే. ఆ లెక్కన పాకిస్తాన్పై భారత్ ఎప్పుడో వార్ స్టార్ట్ చేసింది. వరుస స్ట్రయిక్స్తో దాయాది ఉక్కిరిబిక్కిరవుతోంది. వాటర్ స్ట్రయిక్తో పాకిస్తాన్పై యుద్ధం మొదలుపెట్టేసింది భారత్. సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దుచేయడం శత్రువు ఊహకైనా అందని మేజర్ ఎటాక్. ఇప్పుడా నదిపై ఆరు జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించబోతోంది మేరా భారత్. సింధూ ఒప్పందం ప్రకారం ఏ నిర్మాణం చేపట్టాలన్నా ఆరు నెలల ముందు పాకిస్తాన్తో షేర్ చేసుకోవాలి. కానీ ఒప్పందమే రద్దయిపోవటంతో పాకిస్తాన్కి చెప్పడానికేం లేదు.. చేసుకుంటూ పోవడమే. చీనాబ్ నదిపై సలాల్ డ్యామ్, బాగ్లిహార్ డ్యామ్ గేట్లను మూసేయటంతో పాకిస్తాన్ గొంతు ఎండటం మొదలైంది. పాకిస్తాన్కు ఇప్పటికే అన్ని రకాల ఎగుమతులను నిలిపివేసి వాణిజ్యపరంగా ఆంక్షలు విధించింది భారత్. దాయాది దేశంనుంచి అన్ని దిగుమతులూ నిలిపేసింది. పాకిస్తాన్తో సముద్ర రవాణా మార్గాలను పూర్తిగా మూసేసింది. అటు దౌత్యపరంగా కూడా పాక్కి ముప్పు తిప్పలు పెడుతోంది. పాకిస్తాన్కు ఆర్థికంగా సహాయం చేసేందుకు ప్యాకేజీ ప్రకటించిన ఐఎంఎఫ్పై ఒత్తిడి పెంచే ప్రయత్నాలు చేస్తోంది. ఏడీబీ బ్యాంక్ అధ్యక్షుడితో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్కు నిధులు ఇవ్వొద్దని కోరారు కేంద్రమంత్రి. మరోవైపు.. పాకిస్తాన్ మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్లోకి వెళ్లేలా మన దేశం ఒత్తిడి తీసుకొస్తోంది. పాక్ నుంచి భారత్కు వచ్చే అన్ని మెయిల్స్, పార్సిళ్ల ఎక్చేంజీలపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉక్రోషంతో రగిలిపోతున్న పాకిస్తాన్ క్షిపణి ప్రయోగాలు, నోటి దురుసుతో అదే యుద్ధమనుకుంటోంది. టర్కియే సాయమే గొప్పనుకుంటోంది. చైనా మద్దతిస్తుందని ఆశపడుతోంది. కానీ అదే సమయంలో రష్యా-భారత్కు మద్దతిచ్చింది. ఫ్రాన్స్ లాంటి అగ్రదేశాలు ఉగ్రవాదంపై పోరాటంలో భారత్కు మద్దతు ప్రకటించాయి. ఇప్పటికే పాక్ బలూచిస్తాన్లో అంతర్యుద్ధం మొదలైంది. ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. నీళ్లకూడా అందక రేపు తిండిగింజలకు కూడా అలమటించాల్సి వచ్చేలా ఉంది. అందుకే పిచ్చిపట్టినట్లు నియంత్రణరేఖ దగ్గర కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది. బయటకు వెళ్లే తలెత్తుకోలేక పోతున్నాం.. ఇది పాక్ జర్నలిస్టుల మాట. ఉగ్రవాదులను పెంచి పోషించి దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారనే కోపంతో ఉన్నారు పాక్ ప్రజలు కూడా. ప్రజల్లో ఎంత అసహనం ఉందో చెప్పేందుకే ఇస్లామాబాద్లోని లాల్ మసీదులో జరిగిన ఘటనే నిదర్శనం. భారత్తో యుద్ధం జరిగితే ఎవరు మా వెంట నిలుస్తారని మౌలానా అడిగితే.. ఒక్కటంటే ఒక్క చెయ్యి పైకిలేవలేదు. పాక్లోని అంతర్గత రాజకీయాలు, ఆర్థికసంక్షోభంతో పాక్ ప్రజలు విసిగివేసారిపోయారు. పాలకులతో పాటు సైన్యంపైనా నమ్మకం కోల్పోతున్నారు. భారత్తో కయ్యానికి కాలుదువ్వుతున్న పాకిస్తాన్కి ఇంతకంటే ఘోర అవమానం ఏముంటుంది? మరోవైపు ఆ దేశ నేతలు మాత్రం అణుబాంబులు ఉన్నాయి జాగ్రత్త అంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.



# హైకోర్టులు రెవెన్యూ విభాగానికి సంరక్షకులు కావు

- ఆరు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు
- రెవెన్యూ విభాగానికి సుప్రీంధర్మాసనం నోటీసు జారీ
- తదుపరి విచారణ జూలై 2కి వాయిదా

న్యూఢిల్లీ హైకోర్టులు ఆదాయం తెచ్చే రెవెన్యూ విభాగానికి సంరక్షకులు కావని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీకి చెందిన టెనార్మాక్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు బెలాపూర్ కమిషనరేట్కు చెందిన సెంట్రల్ జీఎస్టీ విభాగం రూ.256.45 కోట్లు తిరిగి చెల్లించాలని ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను బాంబే హైకోర్టు నిలిపివేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం చెప్పింది. ఇలా చేయడం వింతగా ఉందంటూ పేర్కొంది. న్యాయవ్యవస్థ చట్టానికి కట్టుబడి ఉండాలని ధర్మాసనం గుర్తు చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ టెనార్మాక్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ను న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్లతో కూడిన ధర్మాసనం శనివారం విచారించింది.

సీనియర్ న్యాయవాది రఫీక్ దాదా టెనార్మాక్ తరపున వాదనలు వినిపించారు. హైకోర్టు జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రెవెన్యూ విభాగం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.డి. సంజయ్ వాదించారు. జనవరి 24న టెనార్మాక్కు అనుకూలంగా సీఈఎస్టీఏటీ(కస్టమ్స్, ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్) తీర్పు ఇచ్చింది. మే 6న ట్రిబ్యునల్ రూ.256.45 కోట్ల నగదు రిఫండ్ను ప్రాసెస్ చేయాలని రెవెన్యూ శాఖను ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో బెలాపూర్ సీజీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ సెక్షన్ 35%+% ప్రకారం బాంబే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే సెంట్రల్ జీఎస్టీకి సంబంధించినది కావడంతో తనకు ఆ అప్పీలును విచారించే అధికారం (జ్యూరిడిక్షన్) లేదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టుకు వెళ్లాలని హైకోర్టు సూచిస్తూనే తాత్కాలిక రక్షణగా ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ఎనిమిది వారాల స్టే ఇచ్చింది. అయితే అధికారం లేదంటూనే 8 వారాలా స్టే ఎలా ఇస్తారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ స్టే వల్ల టెనార్మాక్ సంస్థ తన కార్యకలాపాలు నిలిపేసిందన్న అంశాన్ని కూడా కోర్టు గుర్తు చేసింది. సీఈఎస్టీఏటీ జనవరి 24, 2025న ఇచ్చిన తీర్పు అనంతరం రెవెన్యూ విభాగం అధికారులు నేరుగా సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించలేదో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. 'ఒక హైకోర్టు రెవెన్యూకు సంరక్షకుడు కాదు. ఇది విచిత్రమైన ఉత్తర్వు. తనకు జ్యూరిడిక్షన్ (అధికారం) లేదని తానే చెప్పి, తర్వాత ఎలా ఆదేశాలు ఇస్తారు? అని ధర్మాసనం ప్రశ్నించింది. టెనార్మాక్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్పై ఆరువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రెవెన్యూ విభాగానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం ఈ విచారణను జులై 2వ తేదీకి వాయిదా వేసింది.

## పోలింగ్ ఫుటేజీ ఇస్తే ఓటర్ల గోప్యతకు భంగం

- ఎన్నికల సీసీటీవీ నమోదిత దృశ్యాలు బహిర్గతం చేయనక్కర్లే
- ఓటర్ల రక్షణకు కూడా ఇది ప్రమాదకరం
- కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ





దిల్లీ: ఎన్నికలకు సంబంధించి సీసీటీవీ నమోదిత దృశ్యాలు (ఫుటేజీ) బహిర్గతం చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని, వారి రక్షణకు కూడా ఇది ప్రమాదమని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. 2024లో జరిగిన మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చివరి క్షణాల్లో పోలింగ్ శాతం పెరగడంతో దాని ఫుటేజీ కోసం కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండు చేస్తున్న నేపథ్యంలో ఈసీ ఈ మేరకు స్పందించింది. ఈ డిమాండు చట్టవిరుద్ధమని పేర్కొంది. "ఒక వర్గం లేదా నిర్దిష్ట ఓటరును సులభంగా గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీ ఉపయోగపడుతుంది. దీన్ని బహిర్గతం చేయడం ద్వారా ఓటువేసినవారు, వేయనివారు సంఘ విద్రోహ శక్తుల నుంచి విపక్ష బెదిరింపులకు గురికావచ్చు. ఓటర్లను వారు బెదిరించే అవకాశమూ లేకపోలేదు. కాబట్టి ఫుటేజీని బహిర్గతం చేయడం నిబంధనలకు వ్యతిరేకం. అలా చేస్తే చట్టపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. సీసీటీవీ దృశ్యాలు అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఎన్నికల కేసులో ఏదైనా కోర్టు ఆదేశిస్తే ఆ న్యాయస్థానానికి మాత్రమే ఈ వివరాలు చేరుతాయి" అని ఈసీ స్పష్టంచేసింది.

# అత్యంత సురక్షిత బంకర్‌లోకి ఖమేనీ

- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలోకి దిగిన అమెరికా
- ఖమేనీ భారీ భద్రత కల్పించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు



ఇజకజెయిల్ : ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బంకర్లో తలదాచుకున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో కొన్ని బంకర్లలో ఆశ్రయం పొందుతున్న కీలక కమాండర్లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు టెహ్రాన్లోని కీలక అణుస్థావరాలపై అమెరికా దాడుల చేస్తుండటంతో ఖమేనీకి ఇచ్చిన భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి సిగ్నల్కు అందకుండా ఉండడానికి ఆయన ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. ఆయనకు అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

**లిస్టో ఖమేనీ తనయుడు లేడు :** యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. ఐఆర్జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ఖమేనీ ప్రకటించినట్లు పేర్కొంది. సాధారణంగా నూతన సుప్రీం నేతను నియమించే ప్రక్రియ సున్నితమైన, కష్టతరమైన అంశం. ఈ ప్రక్రియ నెలల తరబడి కొనసాగుతుంది. సుప్రీం నేత ప్రతిపాదించిన పేర్లను ఇరాన్లోని మతాధికారులు పరిశీలించి కొన్ని పేర్లను ఎంపిక చేస్తారు. యుద్ధంలో ఖమేనీకి ఏదైనా ప్రమాదం జరిగితే ఆయన ప్రతిపాదించిన వారిలో ఒకరిని ఎన్నుకోవడానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. సుప్రీం లీడర్ ఎంపిక చేసిన వారిలో ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీ ఉన్నట్లు వస్తున్న వార్తలను ఇరాన్ అధికారులు ఖండించారు. ఇరాన్ సుప్రీం నాయకుడికి అపారమైన అధికారాలు ఉంటాయి. ఇరాన్ సాయుధ దళాలకు కమాండర్ ఇన్ చీఫ్గా, న్యాయ వ్యవస్థ, శాసనసభ, కార్యనిర్వాహక శాఖకు అధిపతిగా ఆ సుప్రీం లీడర్ వ్యవహరిస్తారు.

**ఫోర్డో అణు కేంద్రాన్ని ముందే సర్దేశారా :** 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్.. ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలో ఇటీవల వైమానిక దాడులు జరిపింది. తొలి రోజే ఖమేనీని లక్ష్యంగా చేసుకోవాలని ఇజ్రాయెల్ తొలుత భావించినట్లు తెలుస్తోంది. కానీ, అణుశుద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసుకునేలా ఇరాన్కు మరో అవకాశం ఇవ్వాలని నెతన్యాహు సర్కారు యోచించినట్లు సమాచారం. అందుకే, కేవలం హెచ్చరికగా మాత్రమే ఖమేనీ నివాసం సమీపంలో దాడులు చేసినట్లుగా తెలుస్తోంది. దీంతో ఖమేనీని లావిజాన్లోని ఓ బంకర్కు తరలించినట్లు అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి.



# బసవతారకం ఆసుపత్రి సేవలు అద్భుతం

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:బసవతారకం హాస్పిటల్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, నందమూరి బాలకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ సందర్భంగా బసవతారకం దాతృత్వ, సిబ్బంది, మేనేజ్మెంట్కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ కేన్సర్తో మృతి చెందిన తన భార్య బసవతారకం పేరిట ఎన్టీఆర్, 25 ఏండ్ల కిందట ఈ హాస్పిటల్ ప్రారంభించారు.నాటి నుంచి నేటి వరకూ లక్షల మంది పేషెంట్లకు ఈ హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తోంది. ఎన్టీఆర్ ఐకానిక్ లీడర్, లెజెండరీ యాక్టర్ సినిమా, సామాజిక సేవలో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి.లక్షలాది మంది పేద రోగులకు జీవితంపై ఆశ, నమ్మకం అందిస్తోంది..కేన్సర్ సమస్య దేశవ్యాప్తంగా పెరుగుతోంది. తెలంగాణలో ప్రతి ఏటా 50 నుంచి 55 వేల మంది కొత్తగా కేన్సర్ బారిన పడుతున్నారు. ఇవి కేవలం నంబర్లు కాదు.. రోగుల జీవితాలను, వారి కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదకర వ్యాధి ఇది. ఎర్లీ స్టేజ్లో గుర్తిస్తే ఈ వ్యాధిని నయం చేయగలం.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను ప్రారంభించబోతున్నాం. ప్రతి జిల్లాల్లో కేన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇంకా అడ్వాన్స్డ్ వైద్య సేవలు అందించేలా రీజనల్ కేన్సర్ కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకు రాబోతున్నాం.పేద పేషెంట్లకు సేవలు అందిస్తున్న బసవతారకం వంటి హాస్పిటల్లకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తాం.



# తెలంగాణలో భవిష్యత్తులో ఎగిరేది కాషాయ జెండానే

- యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి
- మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం: ఏలేటి మహేశ్వర్రెడ్డి
- బలిదానాల ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి అన్నారు.యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. సికింద్రాబాద్లో ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ నేతృత్వంలో అద్భుత, సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలకు అనుగుణంగా బీజేపీ పాలిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసినా అవినీతి వార్తలే. దేశంలో అవినీతి ప్రభుత్వం ఉండవద్దని 2014లో భాజపాని అద్భుత మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్థాన్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉండేది. దేశంలోని పలు ప్రాంతాలను ఉగ్రవాదులు నాశనం చేశారు. హైదరాబాద్లోనూ పాక్ ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు. ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా.. ఏం చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉండేది. ప్రస్తుత ప్రధాని మోదీ నేతృత్వంలో పాక్ దాడులకు గట్టిగా బదులిచ్చాం. ప్రపంచ దేశాలు నివ్వెరపోయేలా గట్టి జవాబు ఇచ్చామని కిషన్రెడ్డి అన్నారు. తెలంగాణకు మోదీ 11 ఏళ్లలో రూ.11లక్షల కోట్లు ఖర్చు చేశారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి తెలిపారు. మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగమన్నారు. ఈటల రాజేందర్ ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఈటల ఎంపీ అయ్యి ఏడాది అయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈటల నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నేతలందరం కలిసి పనిచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీగా ఒక సంవత్సరం కాలం పూర్తిచేసిన సందర్భంగా వికసిత భారత సంకల్ప సభను విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపీ ఈటల రాజేందర్ కు పలువురు బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మా జిల్లా అధ్యక్షులు, నాయకులు సర్పంచ్, డివిజన్ మరియు గౌరవ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బీజేపీ అధ్యక్షులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దగ్గర నుండి మోదీ వరకు సాధించిన విజయాలన్నీ ఎక్జిబిషన్ లో పెట్టాము. తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మోదీ గారితో అనేకసార్లు సమావేశం అయ్యాను. జీఎస్టీ తీరు పరిశీలనకోసం ఆస్ట్రేలియ వెళ్ళాను. వాళ్ళు మా దేశంలో అక్షరాస్యత ఎక్కువ, టాక్స్ ఎక్కువ కడతారు, రాజకీయ చైతన్యం ఉంది మీదగ్గర ఇవేమీ లేదు మీరెలా అమలు చేస్తారు, అమలు చేస్తే మా ప్రభుత్వం కూలిపోయింది అని చెప్పారు. మోదీ పవర్ ఓరియెంటెడ్ కంటే పీపుల్ ఓరియెంటెడ్ మనిషి అని మేము చెప్పాము. జీఎస్టీ ని అమలు చేసే దమ్ము కాంగ్రెస్ కి లేకపోతే మోదీ అమలు చేసి చూపించారు. అప్పుడు టాక్స్ 73 వేల కోట్లు వస్తే 2.40 లక్షల కోట్లకు పెరిగింది. మోదీ చేతులు ఊపి నాయకుడు కాలేదు చెమటోడ్చి కష్టపడ్డారు. కరోనా సమయంలో పలుదేశాల అధ్యక్షులు కంటతడి పెడితే మోదీ భారత ప్రజలకు ధైర్యం నింపారు. 81 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఆపరేషన్ సింధూర్ తో మన సత్తాచాటారు. కాంగ్రెస్ స్కాముల మయం. సొంతమంత్రులు జైలుకెళ్లిన నిక్కా ఎప్ప మైన పాలన వారిది. మతాతులు నేతలు ఆగారు మా ముతులు వాసన చూడండి అని వాళ్ల చరిత్రను సొమ్ము చేసుకొని ప్రభుత్వం కొంతకాలం చేస్తున్నారు. మొదటి స్కామ్ మిలటరీ జీపుల కొనుక్కున్న స్కామ్ వారిది. బలిదానాల ఫలితం తెలంగాణ. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఖతం పట్టించారు. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ఆ పేరుతో అవినీతికి వ్యతిరేకం. కేసీఆర్ అహంకారంతో మోదీ ఏం ముఖం పెట్టుకొని వస్తావని ప్రశ్నించారు.ఇదే వ్యక్తి మోదీని అసెంబ్లీ లో పొగిడారు. కల్వకుంట్లకి ఎక్కి విమర్శలు చేశారు అయితే ఆయన ప్రతిపక్షానికి పరిమితమయ్యారు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఎంపీ మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, ఎమ్మెల్యేలు అంజిరెడ్డి మేడ్చల్ జిల్లా బిజెపి కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, బీజేపీ నాయకులు విక్రమ్ రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎస్ డబ్ల్యూ యోగా కార్యక్రమం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్డబ్ల్యు) యోగా కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం యూసుఫ్గూడ పిటి గ్రౌండ్లో ఐజీపీ, మొయినాబాద్లో ఓఎస్డి వి.బి. కమలాసన్ రెడ్డి పర్యవేక్షణలో "యోగా" కార్యక్రమాన్ని చేపట్టింది. ఐఎస్డబ్ల్యులోని మొత్తం 510 అధికారులలో యూసుఫ్గూడ పిటి గ్రౌండ్లో 320అధికారులు మరియు మొయినాబాద్లోని ఐటిపిఎలో 190 అధికారులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని నియంత్రించాలి

**అమీన్ పూర్ చెరువును సందర్శించిన ప్రొఫెసర్ కోదండరాం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ చెరువును సందర్శించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, కాలువల మూసివేత, పలు కాలనీల పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తాము ఎన్నో రోజుల నుండి ఇబ్బంది పడుతున్న రోడ్డు సమస్యను శాసనమండలిలో ప్రస్తావించినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రొఫెసర్ కోదండరాంని సన్మానించారు. అనంతరం తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా సరైన రహదారులు లేక ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ఎగువన ఉన్న కాలనీల వర్షపు నీళ్లు నేరుగా దిగువన ఉన్న కాలనీల వైపు వదిలేయడం వల్ల వరద ముప్పు నెలకొంటుందని పేర్కొన్నారు. చెరువు చుట్టుపక్కల ఉన్న కాలనీల డ్రైనేజీ నేరుగా చెరువులో కలుస్తుండడం, పరిశ్రమల వ్యర్థాల ప్రవాహం వల్ల చెరువు నీరు పూర్తిగా కలుషితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో తమ సమస్యలపై పలు వినతి పత్రాలను ఆయనకు అందజేశారు. ప్రొ. కోదండరాం మాట్లాడుతూ అమీన్పూర్ చెరువు అరుదైన పక్షి జాతులకు నిలయం కాగా, దాని పునరుద్ధరణకు అందరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జే.ఎస్ పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ వి. హనుమంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తుల్జా రెడ్డి, పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై మోదీ చెప్పిందే బీజేపీ విధానం

- కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని ప్రధానే మాట్లాడారు
- అయినా రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కారే రక్షణ కవచం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లు నాణేనికి బొమ్మా బొరుసు లాంటివి
- సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలేమైనయ్?
- కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్
- అందరికీ ఇచ్చాం అవకాశం...బీజేపీకి ఇద్దాం అధికారం అని ప్రజలు భావిస్తున్నారు
- అవినీతి, కుటుంబ బీఆర్ఎస్ ను మా దరిదావుల్లోకి కూడా రానీయ్యం
- కుటుంబ పార్టీలకు బీజేపీ పూర్తి వ్యతిరేకం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విష ప్రచారం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో మా స్టాండ్ వెరీ క్లియర్. ప్రధానమంత్రి మోదీ చెప్పిన మాటలే బీజేపీ విధానం. 12 ఏళ్లు ప్రధానిగా నీతివంతమైన పాలన అందిస్తున్న మోదీగారే కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని చెప్పారు. అదే మా బీజేపీ స్టాండ్. ఆ ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్. ఇందులో మరోదానికి తావులేదుఅని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందన్నారు. కాళేశ్వరంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిందని, బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని కొంత మంది విష ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఆయనతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా కూడా మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరపాలన్నదే బీజేపీ విధానం. అంతేతప్ప ఊసరవెల్లి మాదిరిగా విధానాలు మార్చుకునే పార్టీ బీజేపీ కానే కాదు. 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోదీ ఏ ఆధారాల్లేకుండా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని చెబుతారా? చెప్పరు కదా. మీరే ఆలోచించండి. అంతెందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ఇప్పుడు నేను కేంద్ర మంత్రిని. అయినా నా స్టాండ్ మారుతుందా? బీజేపీ స్టాండే నా స్టాండ్. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ కు భిన్నంగా మా పార్టీ నాయకులు ఎవరూ మాట్లాడినా తప్పే. వాళ్ల విషయం హైకమాండ్ చూసుకుంటది. కాళేశ్వరం ముమ్మాటికీ పూర్తిగా అవినీతిమయమైన ప్రాజెక్టు. 38 వేల కోట్ల ప్రాజెక్టును 1.2 లక్షల కోట్ల అంచనాలు పెంచి కేసీఆర్ దోచుకున్నది ముమ్మాటికీ నిజం. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇగ కేసీఆర్ కుటుంబం ఏ స్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గం. నేనడుగుతున్నా కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. గత ఎన్నికల్లో కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పారు కదా? కాంగ్రెస్సే ఇప్పుడు అధికారంలో ఉంది కదా? మరి సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదు? సమాధానం చెప్పాలి. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై మాకు నమ్మకం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా ప్రధాన డిమాండ్ అని తెలిపారు. నిజానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కానేకాదు. సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. కేసీఆర్ కు రేవంత్ రెడ్డి రక్షణ కవచంగా మారారు. అందుకే కేసీఆర్ పై ఎన్ని అవినీతి ఆరోపణలున్నా, కేసులు పెట్టినా ఆయనను మాత్రం అరెస్ట్ చేయకుండా కాపాడుతున్నారు. ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థమైనయ్. అందుకే అందరికీ ఇచ్చాం అవకాశం...ఇక బీజేపీకి ఇద్దాం అధికారం అనే నిర్ణయానికి వచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవనందునే డిజైన్ ను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధం. తుమ్మిడిహట్టి దగ్గర 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని సాక్షాత్తు సీడబ్ల్యూసీయే రిపోర్ట్ ఇచ్చింది. గత 33 ఏళ్ల కాలాన్ని(1986 నుండి 2013 వరకు) పరిగణలోకి సైంటిఫిక్ గా లెక్కకట్టి మరీ చెప్పింది కదా?... నా దగ్గర రిపోర్ట్ కాపీ ఉంది. కావాలంటే వాళ్లకు పంపుతా. చదువుకోమనండి. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కడితే 38 వేల కోట్లతోనే పూర్తయతది. కానీ కేసీఆర్ కుటుంబానికి కమీషన్లు రావు. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్ ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఏటీఎంలా వాడుకున్నరు. నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యాం(ఎన్డీఎస్ఏ) అంటే ఏమనుకుంటున్నరు. కేసీఆర్ లెక్క తాగి ఏది పడితే అది రాసే సంస్థ కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం... పార్లమెంట్ ఆమోదించి ఏర్పాటు చేసిన అథారిటీ ఇది. ఎన్డీఎస్ స్వతంత్ర్యపైనే బురద చల్లుతారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం తమ కంటే తోపు ఎవరూ లేరన్నట్లు మాట్లాడుతున్నరు. ఇగ కేసీఆర్ అయితే తనకు తానే పెద్ద ఇంజనీర్...పెద్ద డాక్టర్ అని పదేపదే చెప్పుకున్నడు కదా. కరోనా వస్తే పారాసిటమాల్ వేసుకుంటే చాలని చెప్పిండు కదా. తుపాకీ రాముడి టోపీ పెట్టుకుని చేతిలో కట్టె పట్టుకుని పెద్ద ఇంజనీర్ లెక్క ఫోజులు కొట్టిండు కదా? అసలు కేసీఆర్ పాలనలో మంత్రులకు విలువందా?. కేసీఆర్ కు తలూపడంతప్ప మంత్రులు ఏనాడైనా ఆయనవద్ద మాట్లాడే సాహసం కూడా చేశారా? కాళేశ్వరంసహా అన్ని నిర్ణయాలు కేసీఆర్ ఒక్కడే సొంతంగా తీసుకున్నాడన్నది నిజం. ఆ మాట కేసీఆరే చాలా సార్లు చెప్పిండు కదా. నదులకు నడక నేర్పింది కేసీఆరేనని ఆ కుటుంబమంతా మాట్లాడింది కదా? ఇయాళ ఎందుకు మాట మారుస్తున్నారు? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం నాది కాదని ఎందుకు తోకముడుస్తున్నారు? కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారసులతో కాళేశ్వరం కట్టారని బీఆర్ఎస్ చెబుతుంటే... ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదు?. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా?



వాస్తవాలు ఆధారాలతోసహా ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేంది? రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముంది? కాళేశ్వరంవల్ల భూగర్భజలాలు పెరిగాయి. పంట దిగుబడి పెరిగింది. కాల్వలు నిండాయని చెప్పడం పచ్చి అబద్దం. కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా ఈ సీజన్ లో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చింది కదా? మరి దీనికేం సమాధానం చెబుతారు. వానలు పడి కాలువలు, చెరువులు నిండితే కాళేశ్వరంవల్లే అవన్నీ నిండినట్లు ఫోజులు కొట్టిన దుర్మార్గులు బీఆర్ఎస్ నేతలు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు సాగాలన్నదే బీజేపీ అభిమతం. కేసీఆర్ కు నోటీసులు ఒట్టి డ్రామా.... అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం లేదు. మాకు అధికారం ఉంటే ఈపాటికే కేసీఆర్ ను, అవినీతిపరులను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లం. రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా కేంద్రమే నేరుగా సీబీఐతో విచారణ చేయించే అవకాశముంటే... కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఈపాటికే వాళ్లను బొక్కలో వేసేవాళ్లం.బీజేపీ కుటుంబ పార్టీలకు ముమ్మాటికీ వ్యతిరేకం. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంటామని ఎందుకు అనుకుంటున్నారు? బీఆర్ఎస్ లాంటి అవినీతి, కుటుంబ పార్టీని దరిదావుల్లోకి కూడా రానీయం. కరీంనగర్ లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే. ముఖ్యంగా జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన ఫైలు విషయంపై కలెక్టర్ తో మాట్లాడిన. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కమార్ రెడ్డితోనూ మాట్లాడి తప్పకుండా స్థలాలిచ్చేలా క్రుషి చేస్తా. అట్లాగే మిగిలిన అర్హులైన జర్నలిస్టులందరికీ కూడా స్థలాలు ఇప్పించేందుకు యత్నిస్తా. బీజేపీ అధికారంలోకి వస్తే తప్పకుండా స్థలాలిచ్చే బాధ్యత తీసుకుంటా అని స్పష్టం చేశారు.

# అధికారులు పనుల్లో వేగం పెంచాలి..

**మంత్రి వెంకట్రెడ్డి కీలక ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలంగాణ సెక్రటేరియట్లో ఇవాళ(ఆదివారం) ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి వెంకట్రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని సూచించారు. త్వరగా వాడుకలోకి వచ్చే పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కోరారు. పెండింగ్లో ఉన్న 5 జిల్లా సమీకృత కార్యాలయాలు, ఆర్వోబీల నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆదేశించారు. మంచి రోడ్లు ఉంటే రవాణా సౌకర్యం పెరుగుతుందని.. అది అభివృద్ధికి సూచిక అవుతుందని తెలిపారు. నిర్మాణం చివరి దశలో ఉన్న ఆర్వోబీలు, మెడికల్ కాలేజీలు, టిమ్స్లు దృష్టి సారించాలని అన్నారు. వర్క్ ఏజెన్సీల పెండింగ్ బిల్లులపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మాట్లాడతానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

- బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం..
- జిల్లాలో త్వరలోనే సైకిల్ యాత్ర చేపడతాం..
- బీసీ నాయకత్వాన్ని విస్తృఎత పరుస్తాం..
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల సమావేశం రోసరీ కాన్వెంట్ స్కూల్ కరెస్పాండంట్ హరి కిషన్ యాదవ్ నేతృత్వంలో మేడ్చల్ టౌన్ లో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ హాజరయ్యారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగంలో మనం రాసుకున్న సామాజిక న్యాయ సాధన కోసం, సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృఎషి చేస్తుందన్నారు.. ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో చేపడుతూ ఇప్పటికే 25 జిల్లాలలో కమిటీలను పూర్తి చేశామన్నారు.. బీసీలను బలమైన సంఘటిత శక్తిగా మార్చడానికి కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.. బీసీలను రాష్ట్రంలో , దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే తమ అంతిమ లక్ష్యమనీ అందుకోసం బీసీలు బలంగా ఉన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో త్వరలోనే పూర్తిస్థాయి నియోజకవర్గ , పట్టణ , డివిజన్ , మండల కమిటీలను పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఉటంకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా తమ మేనిఫెస్టోలో పేర్కొన్నదని

స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తామన్న ప్రధాన హామీతోనే కాంగ్రెస్ ను గద్దెనెక్కించాం అని గుర్తుచేశారు.42 శాతం రిజర్వేషన్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం వల్లనే బీసీల ఆగ్రహానికి గురయ్యి కేసీఆర్ ప్రభుత్వం పతనమయ్యింది అని గుర్తుచేశారు.బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ది కోసం మెలిక పెట్టి ముందుకెళితే కాంగ్రెస్ కు బీఆర్ఎస్ పార్టీకి పట్టిన పరిస్థితే ఎదురవుతుందని గుర్తుచేశారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు 34% ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు కేవలం 18%కి తగ్గించబడ్డాయన్నారు. 12,750 గ్రామ పంచాయతీలలో బీసీలకు కేవలం 2,345 స్థానాలే ఇవ్వబడ్డాయనీ మండిపడ్డారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా తాము అనేక ఉద్యమాలు చేశామనీ , ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపామని గుర్తుచేశారు . తద్వారానే రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీలు కూడా బీసీ కులగణనపై మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ ఇది వారి గొప్పతనం కాదనీ తమ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు. మంత్రుల శాఖల పంపిణీలో సహితం బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధాన్యత , అధిక మొత్తంలో బడ్జెట్ ఉన్న శాఖలను అగ్రవర్ణాలకు కట్టబెట్టి ప్రాధాన్యత లేని శాఖలను బీసీ ఎస్సీ ఎస్టీ లకు అప్పజెప్పడం ఏ మేరకు సమంజసం అన్నారు.. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిర్వచించే సామాజిక న్యాయం ఇదేనా అని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పక




అమలుచేయకపోతే బీసీ సమాజం తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు . కేంద్రం కావచ్చు రాష్ట్రం కావచ్చు, బీసీల హక్కులకు జీవో జారీ చేయకపోతే, వాటి ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే రాష్ట్రంలో బీసీ ఉద్యమం మరింత తీవ్రతరమవుతుంది అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ , కార్యవర్గ సభ్యులు రాములు ,రాష్ట్ర విద్యార్థి నాయకులు శ్రీశైలం కురుమ, బొడ్డు హరికిషన్ యాదవ్, మల్లికార్జున్ ముదిరాజ్, భాగ్యలక్ష్మి, శోభారాణి, శ్రీనివాస్, సాయికిరణ్, గోపాల్, ఆనంద్, కుమార్, రామాంజనేయులు, సరిత, లావణ్య, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రప్పా రప్పా డైలాగులా..

**కాంగ్రెస్ ఎంపీ స్ట్రాంగ్ వార్నింగ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి మాస్ వార్నింగ్ ఇచ్చారు. రప్పా రప్పా డైలాగులపై ఆయన స్పందించారు. సినిమా డైలాగులు రాజకీయాల్లో చెల్లవని మల్లు రవి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలంటూ జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ఈ ధర్నాలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ శ్రేణులు కొంతమంది రప్పా.. రప్పా ప్లకార్డులు ప్రదర్శించారు. 2028లో రప్పా..రప్పా 3.0 లోడింగ్ అంటూ ప్లకార్డులతో గులాబీ శ్రేణులు నినాదాలు చేశారు. అయితే రప్పా రప్పా డైలాగులపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పందించారు.

సినిమా డైలాగులు రాజకీయాల్లో చెల్లవని అన్నారు. ఆదివారం గాంధీభవన్లో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ డైలాగులు వినడానికి బాగుంటాయి... కానీ రాజకీయాల్లో చెల్లవని హెచ్చరించారు. రాజుల కాలంలో రప్పా రప్పా ఆడించేది ఉండేదని అన్నారు. ఇప్పుడు ఉన్నది ప్రజాస్వామ్యమని... ఇక్కడ రప్పా రప్పా అంటే చెల్లదని వార్నింగ్ ఇచ్చారు. వ్యక్తిగత కక్షలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని అన్నారు మల్లు రవి. బీఆర్ఎస్ పరిస్థితి లోకల్ బాడీ ఎన్నికల్లో తేలుతుందని మల్లు రవి చెప్పారు. బీఆర్ఎస్ వంటి పార్టీలకు కాంగ్రెస్ భయపడదని హెచ్చరించారు. వరంగల్ జిల్లాకు సంబంధించిన అంశం తన దృష్టికి వచ్చిందని అన్నారు. టీ కాంగ్రెస్ ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్గౌడ్లను అడిగి సమస్య తెలుసుకుంటానని చెప్పారు. ఆ సమస్యలను తెలుసుకొని పార్టీ లైన్ ప్రకారం ముందుకు వెళ్తానని తెలిపారు. వరంగల్, గజ్వేల్ రెండు ప్రాంతాల నుంచి హై కమాండ్కి ఫిర్యాదులు వచ్చాయని... వాటిపై పరిశీలన చేస్తామని మల్లు రవి పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్తో మల్లు రవి ఆదివారం భేటీ అయ్యారు. ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు గాంధీ భవన్లో క్రమశిక్షణ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశాన్ని నిర్వహించాలని మీనాక్షి నటరాజన్ సూచించారు. పలు నియోజక వర్గాల్లో క్రమశిక్షణ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులపై మీనాక్షితో మల్లు రవి చర్చించారు.

# ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను రద్దు చేయాలి

- పాఠశాల పర్యవేక్షణకు టీచర్లను నియమించడం సరైనది కాదు
- కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి
- ఉద్యోగుల సమస్యలపై క్యాబినెట్ నిర్ణయాలకు ఉత్తర్వులు విడుదల చేయాలి
- కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలి
- టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బడులు ప్రారంభమై చదువులు సజావుగా సాగాల్సిన సమయంలో పైరవీ,పలుకుబడి విధానంలో ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ నిజాయితీగా పనిచేసే ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తోంది. వెంటనే ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను రద్దు చేయాలని, పర్యవేక్షణ చేయుటకు టీచర్లను నియమంచడం సరైనది కాదన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం 21-06-2025న హైదరాబాదులోని పర్వానా హాల్ నందు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఆర్భాటంగా ముందుకు తీసుకు వస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, టి.పి.ఎస్, టి.యఫ్.యస్ పాఠశాల ఏర్పాటు ప్రస్తుత విద్యా విధానానికి ప్రత్యామ్నాయం కాదని, విప్లవాత్మకమైన మార్పులు రావని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదువుకునే ఏర్పాట్లు ఉండాలని, అందుకు అంతరాలు లేని కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని విద్య ప్రభుత్వ ఆధీనంలో నడుపబడినప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీ నుండి విముక్తి లభిస్తుందన్నారు.. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించి ఒక్క డీఏ తో సరిపెట్టుకోవడం సరికాదని, క్యాబినెట్ నిర్ణయాలను అన్నిటిని వెంటనే అమలుచేయాలని,ప్రభుత్వం చెప్పినట్లుగా పెండింగ్ బిల్లులకు సంబంధించి జూన్ నెలకురూ.700కోట్లను విడుదలచేయాలని,హెల్త్కార్డులు సక్రమంగా పనిచేసేలా న్యూహెల్త్ స్కీమ్ను తీసుకొచ్చి ట్రస్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వీటికి సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్నెబోయిన తిరుపతి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు హాజరైన కార్యవర్గ సభ్యులు నివేదిక లోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు, సామాజిక అంశాలు, సంస్థ చేపట్టిన ఉద్యమాలు, చేసిన ప్రాతినిధ్యాలపై క్షుణ్ణంగా చర్చించి ఆమోదించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలోని మెజారిటీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు కోరుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలుజరపాలని, ఆదివాసుల హక్కులను కాపాడాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడింది ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు, ఉపాధ్యాయ దర్పిని ప్రధాన సంపాదకులు యం.ప్రకాశ్ రావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మహేందర్ రెడ్డి,పి.నారాయణమ్మ,డి శ్రీనివాస్ ,యం.లక్ష్మయ్య యాదవ్ ,ఎం కృష్ణారెడ్డి, కార్యదర్శులు ఎస్.విజయ్ ,వై.పద్మ , బి.రమేష్ యస్.కవిత,ఆర్.రమేష్,డి.రాజయ్య హాజరైనారు.



## ఇరాన్-ఇజ్రాయెల్

# తాడో పేడో..

### కొడితే దిమ్మ తిరగాల్సిందే..

### బయటికొస్తున్న బ్రహ్మాస్త్రాలు

**ఇరాన్, ఇజ్రాయెల్ భీకరంగా తలపడుతున్నాయి. వార్ వన్ సైడ్ అనడానికి వీల్లేకుండా పోయింది. ఈ రెండిట్లో ఏ దేశాన్నీ తక్కువ అంచనా వేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకంటే ఒకరిని మించి మరొకరు అస్త్రాలను బయటకు తీస్తున్నారు. ఇన్నాళ్లూ బయటి ప్రపంచానికి తెలియని బాంబులను తెరపైకి తెస్తున్నారు. ప్రయోగిస్తున్నారు. కాబట్టి వార్ మరో రేంజ్‌కు వెళ్లినట్లే కనిపిస్తోంది. ఇంతకీ ఇరాన్, ఇజ్రాయెల్ అమ్ముల పొదిలో ఉన్న అస్త్రాలేంటి? వాటి కెపాసిటీ ఎంత? ఎవరిది పైచేయి అవుతుంది?**

రాన్, ఇజ్రాయెల్ భీకరంగా తలపడుతున్నాయి. వార్ వన్ సైడ్ అనడానికి వీల్లేకుండా పోయింది. ఈ రెండిట్లో ఏ దేశాన్నీ తక్కువ అంచనా వేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకంటే ఒకరిని మించి మరొకరు అస్త్రాలను బయటకు తీస్తున్నారు. ఇన్నాళ్లూ బయటి ప్రపంచానికి తెలియని బాంబులను తెరపైకి తెస్తున్నారు. ప్రయోగిస్తున్నారు. కాబట్టి వార్ మరో రేంజ్‌కు వెళ్లినట్లే కనిపిస్తోంది. ఇంతకీ ఇరాన్, ఇజ్రాయెల్ అమ్ముల పొదిలో ఉన్న అస్త్రాలేంటి? వాటి కెపాసిటీ ఎంత? ఎవరిది పైచేయి అవుతుంది? ఒకరిది హైపవర్ మిసైల్, మరొకరిది హైపర్ సోనిక్ మిసైల్. ఎవరూ తగ్గట్లే. అవును ఇన్నాళ్లూ ఎవరికి తెలియని బాంబులు తెరపైకి వస్తున్నాయ్. ఇరాన్-ఇజ్రాయెల్ వార్ లో పవర్ ఫుల్ బాంబులు అలజడి సృష్టిస్తున్నాయ్. అసలు అలాంటి వెపన్స్, మిసైల్స్ ఉన్నాయా అని అంతా ఆశ్చర్యపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయ్. ఎందుకంటే రెండువైపులా కొత్త కొత్త బాంబు ప్రయోగాలు జరుగుతున్నాయి. విధ్వంసం మరో రేంజ్‌లో ఉంటోంది. ఏంటి ఆ పవర్ ఫుల్ బాంబులు? వాటి ఎఫెక్ట్ ఎంత? ముందుగా ఇజ్రాయెల్ వాడుతున్న పవర్ ఫుల్ వెపన్స్, మిసైల్స్ ఏంటో చూద్దాం. ప్రతి దేశం దగ్గర బ్రహ్మాస్త్రాలు ఉంటాయి. ఇజ్రాయెల్ కూడా అలాంటివి చాలానే దాచిపెట్టుకుంది. వీటికి తోడు అమెరికా సపోర్ట్ ఉండడంతో చాలా వెపన్స్ వస్తాయనుకుంటోంది. మరిన్ని వివరాలలోకి వెళితే..

ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రతరమైంది. ఈ రెండు దేశాల మధ్య భీకర పోరు రోజురోజుకూ ముదురుతోంది.. కనివినీ ఎరుగని విధంగా ఉధృతమౌతోంది. వరుసగా 10 రోజూ దాడులు- ప్రతిదాడులతో అక్కడి నగరాలన్నీ కూడా అట్టుడికిపోతున్నాయి. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

**అమెరికా రాకతో..** ఈ యుద్ధంలో అమెరికా అడుగు పెట్టింది. ఇరాన్ లోని మూడు అణ్వాయుధ కేంద్రాలపై వైమానిక దాడులు సాగించింది. ఇరాన్ అణు స్థావరాలు- ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ పై అమెరికన్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ అణు సామర్థ్యాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ దాడులు చేపట్టింది. ఈ దాడుల కోసం రెండు B-2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్ క్రాఫ్ట్ లను అమెరికా ఉపయోగించింది. అలాగే- ఆరు జిబియు -57 మ్యాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ల ప్రయోగించింది. ఈ తరహా వార్ ఎయిర్ క్రాఫ్ట్ లను అమెరికా ఉపయోగించడం ఇదే మొదటిసారి. 30,000 పౌండ్లు అంటే సుమారు 15 టన్నుల బంకర్ బస్టర్ బాంబుతో కూడిన అమెరికన్ స్టెల్త్ బాంబర్లను ఫోర్డో అణు కేంద్రంపై జార విడిచింది.

**B బంకర్ బస్టర్ బాంబ్..** ఇది చాలా పవర్ ఫుల్. 13,600 కిలోల బరువు ఉంటుంది. భూమి లోపలికి 60 మీటర్ల లోతు కాంక్రీట్‌లోకి కూడా చొచ్చుకుపోయే కెపాసిటీ ఉంటుంది. ఇరాన్‌లోని భూగర్భ అణు కేంద్రాలను టార్గెట్ చేసేందుకు అమెరికా నుంచి హామీ తీసుకుంది. ఇది నాన్ న్యూక్లియర్ అయినప్పటికీ అత్యంత విధ్వంసకర పవర్ ఉంటుంది. ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ దీన్ని ప్రయోగించాలంటే అమెరికా హెల్ప్ అవసరం.

**బాలిస్టిక్ మిస్సైల్స్ - జెరిఖో సిరీస్ :** జెరిఖో-3 మిస్సైల్ 1,000 నుంచి 1,300 కిలోల పేలోడ్‌ను మోసుకెళ్తుంది. దీనికి 4,800 నుంచి 6,500 కిలోమీటర్ల దాకా వెళ్లే రేంజ్ ఉంది. ఇది ఇజ్రాయెల్ స్వదేశీ బాలిస్టిక్ మిస్సైల్. లాంగ్ రేంజ్ కెపాసిటీ దీని సొంతం. న్యూక్లియర్ తో పాటే సాంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లే కెపాసిటీ ఉంది. టెహ్రాన్ వంటి లాంగ్ రేంజ్‌ను కచ్చితంగా డ్యామేజ్ చేస్తుంది.



ఇరాన్‌లోని టెహ్రాన్, నటాంజ్, ఫోర్డో వంటి న్యూక్లియర్ సైట్స్ ను డ్యామేజ్ చేస్తుంది. వీటి ద్వారానే నటాంజ్, ఫోర్డో అణు కేంద్రాల దగ్గర ఎటాక్ చేసింది ఇజ్రాయెల్.

**జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యూనిషన్:** ఇది 500-2,000 పౌండ్లు బరువు ఉంటుంది. టార్గెట్‌ను కచ్చితంగా ఛేదించే కెపాసిటీ ఉంది. లక్ష్యాన్ని ఖచ్చితంగా తాకే సామర్థ్యం. ఇవి GPS గైడెడ్ బాంబులు. కీలక సైనిక స్థావరాలు, డ్రోన్ ఫ్యాక్టరీలను ధ్వంసం చేయడానికి ఉపయోగపడతాయి. వీటిని వాడుతోంది ఇజ్రాయెల్.

**అణ్వాయుధాలు :** ఇజ్రాయెల్ తన అధునాతన సైనిక సాంకేతికత, అమెరికా సహాయంతో.. అత్యంత శక్తివంతమైన వెపన్స్‌ను రెడీ చేసి పెట్టుకుంది. ఇవే ఇజ్రాయెల్‌ను మిడిల్ ఈస్ట్‌లో పవర్ ఫుల్ కంట్రీగా నిలబెట్టాయి. ఇజ్రాయెల్ దగ్గర 90 నుంచి 140 దాకా న్యూక్లియర్ వార్‌హెడ్‌లను కలిగి ఉన్నట్లు అంచనా ఉంది. ఈ వార్‌హెడ్‌లు జెరిఖో బాలిస్టిక్ మిసైల్స్ ద్వారా లేదంటే F-15, F-16, F-35 యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించే వీలుంది. అయితే ఇది లాస్ట్ ఆప్షన్.

ఇజ్రాయెల్ అమ్ములపొదిలో డ్రోన్లు, మానవ రహిత యుద్ధ విమానాలు చాలానే ఉన్నాయి. ఇందులో హెర్మేస్-900 కీలకం. దీని రేంజ్ కిలోమీటర్లుగా ఉంది. ఎలక్ట్రో-ఆప్టికల్ సెన్సార్లు ఉంటాయి. వీటిని ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొస్సాద్ సీక్రెట్ గా ఇరాన్‌కు తరలించి.. అక్కడి లక్ష్యాలను టార్గెట్ చేయించింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ స్టార్ట్ అయిన రోజున వీటిని రిమోట్ ఆధారంగా ఇజ్రాయెల్ ఆపరేట్ చేసి ఇరాన్ రక్షణ వ్యవస్థలకు భారీ నష్టం చేసింది. ఈ %ఖూాం%లను భారత్, ఇజ్రాయెల్ కంపెనీలు జాయింట్‌గా తయారు చేస్తున్నాయి.

**ఇజ్రాయెల్ దగ్గర తగ్గుతున్న ఆయుధసంపత్తి**

ఇరాన్‌పై యుద్ధంలో తమపై పైచేయి అవుతోందని, ఇరాన్ గగనతలంపై పూర్తి డామినేషన్ సాధించామని ఇజ్రాయెల్ పదేపదే చెప్పుకుంటోంది. కానీ యుద్ధాన్ని కంటిన్యూ చేయాలంటే ఆయుధ సంపత్తి రోజురోజుకీ తగ్గిపోతున్నాయి. ఇరాన్ క్షిపణులను నేలకూల్చడానికి వసరమయ్యే లాంగ్ రేంజ్ మిస్సైల్ ఇంటర్‌సెప్టర్ల సరఫరా తగ్గిపోతోంది. ఇప్పుడున్న సిస్టమ్స్ మరో 10 నుంచి 12 రోజు ల వరకు మాత్రమే సరిపోతాయని అంటున్నారు. అమెరికా ప్రత్యక్ష యుద్ధంలోకి దిగితేనే ఇజ్రాయెల్‌కు రిలీఫ్ అంటున్నారు. ఇప్పటిదాకా 15,871 చోట్ల నిర్మాణాలు, దాదాపు 1,300 వాహనాలు, 1,633 ఆస్తులు న్ాశనమయ్యాయని ఇజ్రాయెల్ ఒప్పుకుంది.

**ఇరాన్ దగ్గరున్న బ్రహ్మాస్త్రాలేంటి? :** ఇజ్రాయెల్ కు అమెరికా సపోర్ట్ ఇస్తున్నా.. అటు ఇరాన్ ఏమాత్రం తగ్గడం లేదు. పైగా అమెరికాకే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ వార్నింగ్ కూడా ఇచ్చారు. ఇరాన్ దగ్గర కూడా ఆయుధ సంపత్తి భారీగానే ఉంది. వీటికి తోడు చైనా కూడా సీక్రెట్ గా సహాయం చేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. అయితే ఇరాన్‌కు సొంతంగానే కెపాసిటీ చాలా ఉంది. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌ను కూడా డ్యామేజ్ చేసింది. ప్రత్యర్థికి కంటిమీద కునుకు లేకుండా మిసైల్స్ వర్షం కురిపిస్తోంది. మరి

**ఇరాన్ దగ్గర దేశీయంగా తయారైన వెపన్స్ ఎన్నో :** యుద్ధంలో ఎవరినీ తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ప్రత్యర్థి బలహీనతలను చూసి తక్కువగా చూడొద్దు. బలం ఎక్కడుందో ఎవరికీ తెలియదు. ఇప్పుడు ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంలో అదే జరుగుతోంది. ఇజ్రాయెల్ ఒకటి అనుకుంటే ఇరాన్ మరొకటి చేసి చూపెడుతోంది. ఇరాన్ రచించిన మాస్టర్ ప్లాన్ ఇజ్రాయెల్‌ను ఎలా దెబ్బకొట్టింది?

**ఇరాన్ దగ్గరున్న కీలక హైపర్ సోనిక్ మిసైల్ ఇది :** దేశీయంగా ఆయుధాల ఉత్పత్తి చేసుకోకపోతే ఏ దేశానికైనా కష్టమే. యుద్ధం వస్తే చాలా రోజుల దాకా పోరాడే కెపాసిటీ ఉండదు. మధ్యలోనే చేతులెత్తేయాలి. లేదంటే ఎంత డబ్బైనా ఖర్చు పెట్టి ఇతర దేశాల నుంచి కొనుక్కోవాలి. సో ఇరాన్ దేశీయంగా చాలానే వెపన్స్, మిసైల్స్ ప్రొడ్యూస్ చేసి పెట్టుకుంది. ఈ కారణంగా మిడిల్ ఈస్ట్‌లో అతిపెద్ద బాలిస్టిక్ మిసైల్ స్టాక్‌పైల్ ఇరాన్ సొంతం. ఇరాన్ దగ్గరున్న కీలకమైన ఆయుధాలేంటో చూద్దాం.

**ఖాసెం బసీర్ బాలిస్టిక్ మిసైల్** : దీని రేంజ్ 1,200 కిలోమీటర్లు ఉంది. సాలిడ్ ఫ్యూయల్ మీడియం రేంజ్ బాలిస్టిక్ మిసైల్ ఇది. ఎలక్ట్రో ఆప్టికల్ సీకర్స్‌తో రాడార్ జామింగ్ నుంచి తప్పించుకుంటుంది.

**ఖైబర్ షేకన్ :** దీని సామర్థ్యం 1,450 కిలోమీటర్ల రేంజ్ ఉంది. 500 కిలోల పేలోడ్ మోసుకెళ్తుంది. మాన్యువరబుల్ రీ-ఎంట్రీ వెహికల్ ఇది. థర్డ్ జెనరేషన్ సాలిడ్-ఫ్యూయల్ బాలిస్టిక్ మిసైల్ ఇది. IRGC ఏరోస్పేస్ డివిజన్ ద్వారా దేశీయంగా ఇరాన్ డెవలప్ చేసుకుంది.

## ఫతాహ్-1 & ఫతాహ్-2 హైపర్‌సోనిక్ మిసైల్స్



ఇవి ఇరాన్ దగ్గరున్న కీలక మిసైల్ సిరీస్. ఫతాహ్ ప్రయోగించిందంటే ప్రత్యర్థికి మూడినట్లే అని అర్థం. ఈ హైపర్ సోనిక్ మిసైల్స్ రేంజ్ 1,400 కిలోమీటర్ల నుంచి 1,500 కిలోమీటర్ల దాకా ఉంది. 400 కిలోల పేలోడ్ మోసుకెళ్తుంది. హైపర్‌సోనిక్ బాలిస్టిక్ మిసైల్స్ ఎక్కడైనా ఆపరేట్ అవుతాయి. ఫతాహ్-2 హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ HGV అయితే ఫుల్ టెక్నాలజీ లోడెడ్ గా ఉంది. తక్కువ ఎత్తులో ఎగురుతూ రాడార్‌ల నుంచి తప్పించుకుంటుంది. దీంతో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు ఎఫెక్ట్. ఫతాహ్ 1 ను ఆల్రెడీ ఇరాన్ ప్రయోగించి చాలా డ్యామేజ్ చేసింది కూడా.

**షహీద్ డ్రోన్స్ :** ఈ డ్రోన్స్ కెపాసిటీ 1,200-1,550 కిలోమీటర్ల రేంజ్ ఉంది. 50 నుంచి 450 కిలోల పేలోడ్ తీసుకెళ్తుంది. తక్కువ ఎత్తులో ఎగురుతూ రాడార్‌ల నుంచి తప్పించుకుంటుంది.

**ఎతెమాద్ :** దీని రేంజ్ 1,700 కిలోమీటర్లు. 16 మీటర్ల పొడవైన లిక్విడ్ ఫ్యూయల్ మిసైల్ ఇది. ప్రెసిషన్ గైడెడ్ వార్‌హెడ్‌తో ఉంటుంది. ఇజ్రాయెల్ లక్ష్యాలను అధిక కచ్చితత్వంతో డ్యామేజ్ చేస్తుంది.

**బకర్ బస్టర్.. :** ఒక్కో బీ2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్ 15 టన్నుల బంకర్ బస్టర్ బాంబులను మోసుకెళ్లగలదు. భూమిలో లోతుగా పాతిపెట్టిన ఎటువంటి కట్టడాలనైనా ధ్వంసం చేసే సామర్థ్యం వీటికి ఉంది. ఈ తరహా బాంబులను అమెరికా వినియోగించడం ఇదే తొలిసారిగా ఫాక్స్ న్యూస్ వెల్లడించింది.

**భూమిని చీల్చుకుని.. :** జిబియు -57 బాంబులు అమెరికా అమ్ములపొదిలో అత్యంత శక్తిమంతమైనవిగా భావిస్తారు. భూమిపై పడ్డ మరుక్షణమే ఇవి- ఉపరితలం నుంచి 200 అడుగుల వరకూ చొచ్చుకెళ్లగలవు. నేల అయినా..60 అడుగుల మందంతో నిర్మించిన రీ-ఎన్ ఫోర్స్డ్ కాంక్రీట్ అయినా చీల్చుకుని దూసుకెళ్లే సామర్థ్యం వీటికి ఉంది.

**పర్వత పంక్తులపై.. :** ఫోర్డో వంటి అత్యంత పటిష్టమైన ఇరాన్ భూగర్భ న్యూక్లియర్ స్థావరాన్ని సమూలంగా నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఈ జీబీయూ- 57 బాంబులను అమెరికా ప్రయోగించింది. ఇరాన్ లోని కోమ్ సిటీకి సమీపంలోని ఎత్తయిన పర్వతంపై ఫోర్డో న్యూక్లియర్ స్థావరం నిర్మితమైంది. అమెరికా బాంబు దాడుల తరువాత దీని పరిస్థితి ఏమిటనేది ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

**ఇరాన్ విలవిల :** ఫోర్డోపై వైమానిక దాడులతో పాటు, అమెరికా నేవీకి చెందిన 30 టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులను నటాంజ్, ఇస్ఫహాన్ లోని అణు కేంద్రాలపై అమెరికా ప్రయోగించింది. ఇరాన్ యురేనియం శుద్ధి మౌలిక సదుపాయాల్లో అత్యంత ముఖ్యమైనవి ఈ రెండూ కూడా. అమెరికా చేపట్టి ఈ తాజా ఆపరేషన్ ఇరాన్ అణు కేంద్రాలపై జరిగిన మొట్టమొదటి దాడి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## క్లస్టర్ బాంబులు

ఇవి ఒక ప్రత్యేక రకం ఆయుధాలు. క్లస్టర్ బాంబు ఒక పెద్ద కంటైనర్‌లా ఉంటుంది. ఇందులో డజన్ల నుంచి వందల సంఖ్యలో చిన్న చిన్న పేలుడు పదార్థాలు ఉంటాయి. ఈ క్షిపణి వార్‌హెడ్ 7 కిలోమీటర్ల ఎత్తులో పేలి 20 చిన్న మందుగుండు సామగ్రిగా విడిపోయి నష్టం చేస్తాయి. ఫుట్‌బాల్ గ్రౌండ్ అంతగా వ్యాపిస్తాయి. సాంప్రదాయ బాంబులతో పోలిస్తే, ఇవి ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేస్తాయి. దీంతో నష్టం ఎక్కువగా ఉంటుంది. సైనికులు, జనంపై ప్రయోగించేందుకు వీలుగా ఉన్నాయి. కొన్ని క్లస్టర్ బాంబులు గైడెడ్ సబ్‌మ్యూనిషన్లతో కచ్చితమైన లక్ష్యాలను చేరేలా ఉంటాయి. వీటిని బాలిస్టిక్ మిసైల్స్, అలాగే డ్రోన్ల ద్వారా ప్రయోగించవచ్చు. ఈ క్లస్టర్ బాంబుల స్పెషాలిటీ ఏంటంటే.. కొన్ని పేలకుండా ఉండిపోతాయి. చాలా రోజుల తర్వాత పేలుతాయి. దీంతో సామాన్య జనం ప్రాణాలు పోతాయి. ఇవి చాలా డేంజర్ కాబట్టే.. 2008లో 111 దేశాలతో సహా 12 ఇతర సంస్థలు క్లస్టర్ బాంబుల ఉత్పత్తి, నిల్వ, బదిలీ, వాడకంపై అంతర్జాతీయంగా నిషేధించినట్లు తెలిపే పేపర్లపై సంతకం చేశాయి. అయితే ఇరాన్, ఇజ్రాయెల్ మాత్రం అందులో చేరేందుకు నిరాకరించాయి. అణ్వస్త్రాలు లేవని ఇరాన్ అధికారికంగా చెబుతోంది. కానీ 60 శాతం యురేనియం శుద్ధి చేసి 9 అణు బాంబులను తయారు చేయగల కెపాసిటీకి ఇరాన్ చాలా దగ్గరైందని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ అసోసియేషన్ %×ూాజూూా% రిపోర్ట్ ఇచ్చింది. అందుకే ఇరాన్ ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని ఇజ్రాయెల్‌కు అప్పుడే తెలిసి వచ్చింది. అందుకే నటాంజ్, ఫోర్డో అణు స్థావరాలను ఇజ్రాయెల్ మొదటగా టార్గెట్ చేసుకుంది. ఇరాన్ న్యూక్లియర్ సైంటిస్టులన హతమార్చింది. ఎందుకంటే ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు ముందుకెళ్లకుండా చేయడమే దీని లక్ష్యం. అయితే ఇరాన్ సైన్యం జవాదాబాద్‌లో అత్యాధునిక ఎఫ్ %-% 35 ఫైటర్ జెట్‌ను ఇరాన్ సేనలు పేల్చేశాయి. దాదాపు 140 కోట్ల విలువైన హెర్మెస్ డ్రోన్‌నూ నేలకూల్చాయి. ఇజ్రాయెల్‌పై దాదాపు 400 బాలిస్టిక్ మిస్సైల్స్ ప్రయోగించింది. వీటిలో చాలావరకు మిస్సైళ్లను ఇజ్రాయెల్ సైన్యం మధ్యలోనే కూల్చివేసింది. ఇజ్రాయెల్ భూభాగాన్ని చేరే కెపాసిటీ ఉన్న క్షిపణులు ఇరాన్ వద్ద ఇంకా 1,600 దాకా ఉన్నాయి. యుద్ధం ఇలాగే కొనసాగితే వీటిని కూడా ఇజ్రాయెల్‌పై ప్రయోగించే ఛాన్స్ ఉంది. అయితే వాటన్నింటినీ కూల్చే ఇంటర్‌సెప్టార్లు ఇజ్రాయెల్ దగ్గర లేవు. మరోవైపు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మాజిద్ ఖాదేమిని నియమించుకుంది. ఇటీవలే ఈ %అతీస్త్రష% చీఫ్%ొ% ఇజ్రాయెల్ దాడిలో హతమయ్యాడు. దీంతో ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఇజ్రాయెల్ ఊహించనంతగా నష్టం చేస్తోంది ఇరాన్.



# అంబులెన్స్ కొనుక్కోండి

## రిషభ్ పంత్‌పై గవాస్కర్ వ్యంగ్య వ్యాఖ్యలు



శనివారం (జూన్ 21) భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన తొలి టెస్ట్ సందర్భంగా, రిషబ్ పంత్ పై సునీల్ గవాస్కర్ మరో వ్యాఖ్య తర్వాత అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన తొలి టెస్ట్ లో 2వ రోజున రిషబ్ పంత్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, పొడవైన ఫార్మాట్ లో భారతదేశపు అత్యుత్తమ వికెట్ కీపర్-బ్యాటర్ గా తన స్థానాన్ని నొక్కి చెప్పాడు. నిర్భయంగా దూకుడుగా దూకుడుగా, పంత్ 134 పరుగులు చేసి, తన వారసత్వాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. ఇంగ్లీష్ బౌలర్లకు దూకుడుగా వ్యవహరించిన పంత్, తన ట్రేడ్ మార్క్ ధైర్యంతో బ్యాటింగ్ చేశాడు - లెక్కించిన దూకుడుతో ఆవిష్కరణను మిళితం చేశాడు. అతను ట్రేడ్ మార్క్ శైలిలో తన సెంచరీని సాధించాడు, షోయబ్ బషీర్ బౌలింగ్ లో అద్భుతమైన వన్ హ్యాండ్ సిక్స్ కొట్టాడు, ఇది అతని నైపుణ్యం మరియు విశ్వాసాన్ని సంపూర్ణంగా ప్రతిబింబించే క్షణం. ఈ నాక్ తో, పంత్ తన ఏడవ టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు - ఇది ఒక భారతీయ నియమించబడిన వికెట్ కీపర్ సాధించిన అత్యధిక స్కోరు - %మీ% ధోని మునుపటి సిక్స్ మార్క్ ను అధిగమించింది. ఇది విదేశాల్లో అతని ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసింది, అక్కడ అతను ఇప్పుడు మరే ఇతర భారతీయ బౌలర్ కంటే ఎక్కువ సెంచరీలు సాధించాడు.

పంత్ ఇన్నింగ్స్‌లో పేలుడు స్ట్రోక్‌ప్లే మరియు పదునైన క్రికెట్ ప్రవృత్తి కలగలిసి ఉంది. సాహసోపేతమైన ప్యాడిల్స్ నుండి ట్రాక్‌పై అధికార దాడి వరకు, మరియు ఇన్నింగ్స్ మధ్యలో సహచరులకు సలహాలు ఇవ్వడం కూడా, అతను పూర్తిగా ఆధిక్యంలో ఉన్నాడు. ఒక చేతి సిక్స్ తర్వాత సోమర్సాల్ట్‌తో సహా అతని యానిమేటెడ్ వేడుక, ఇప్పటికే గుర్తుంచుకోవలసిన ఆటకు నాటకీయతను జోడించింది. 134 పరుగుల వద్ద అవుట్ అయిన పంత్ ఇన్నింగ్స్‌లో 12 బౌండరీలు మరియు ఆరు సిక్స్‌లు ఉన్నాయి - ఒకే సెషన్‌లో ఆట గమనాన్ని మార్చగల అతని అసమాన సామర్థ్యాన్ని ఇది సకాలంలో గుర్తు చేస్తుంది. కానీ ఇంగ్లాండ్‌లో వ్యాఖ్యాతగా ఉన్న భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్, పంత్ సోమర్‌సాల్ట్ వేడుక తర్వాత ఒక వ్యాఖ్య చేశాడు. ప్రసారంలో ఉన్నప్పుడు, ఆటగాడి ఉత్సాహం తప్పితే అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని గవాస్కర్ పేర్కొన్నాడు. "ఆ తర్వాత, మీరు స్ట్రెచర్ మరియు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి, ఒకవేళ," అని గవాస్కర్ మ్యాచ్ గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలో ర్యాష్ షాట్ ఆడుతూ పంత్ ఔటైనప్పుడు గవాస్కర్ అతనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. రిషబ్ ఇటీవలి కాలంలో తన సెంచరీల కోసం ఇలాగే సంబరాలు చేసుకుంటున్నాడు. ఐపీఎల్ 2025లో ఎల్ఎస్‌జీ తరపున ఆడిన మ్యాచ్‌లో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై సెంచరీ సాధించిన తర్వాత కూడా అతను అదే చేశాడు. ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌లో కూడా అతను ఆ ప్రయత్నంలో కనిపించాడు. పంత్ కాకుండా, శుభ్‌మాన్ గిల్ మరియు యశస్వి జైస్వాల్ కూడా సెంచరీలు సాధించారు, హెడింగ్లీలో ఈ ముగ్గురూ ఎలైట్ లిస్ట్‌లో చేరారు. 2వ రోజు లంచ్ సమయానికి భారతదేశం 7 వికెట్లకు 454 పరుగులు చేసింది.

# మూడో రోజు

## ఇంగ్లాండ్ 465 ఆలౌట్



లీడ్స్: అండర్సన్, తెండుల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య తొలి టెస్టులో మూడో రోజు ఆట కొనసాగుతోంది. తొలి ఇన్నింగ్స్లో 209/3 స్కోర్తో ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. భోజన విరామ సమయానికి 327/5తో నిలిచింది. హ్యారీ బ్రూక్ (57లిబీ 77 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), జేమీ స్మిత్ (29లిబీ 45 బంతుల్లో 4 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. ఈ సెషన్లో ఆతిథ్య జట్టు 118 పరుగులు చేసి 2 వికెట్లు కోల్పోయింది. ఇంగ్లాండ్ ఇంకా 144 పరుగుల వెనుకంజలో ఉంది. నిన్న సెంచరీ చేసిన ఓలీ పోప్ (106)ని ఆట మొదలైన కాసేపటికే ప్రసిద్ధ్ కృష్ణ వెనక్కి పంపాడు. తర్వాత వచ్చిన బెన్ స్టోక్స్ (20బీ 52 బంతుల్లో 3 ఫోర్లు) నిలకడగా ఆడాడు. క్రీజులో పాతుకుపోతున్న అతడిని సిరాజ్ పెవిలియన్కు పంపాడు. మరోవైపు, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదిన బ్రూక్ 65 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. జేమీ స్మిత్, బ్రూక్ అభేద్యమైన ఆరో వికెట్కు 73 బంతుల్లో 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

# భారత్ 1.. బెల్జియం 5



అంత్వెర్ప్ (బెల్జియం): ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్లో భారత మహిళల పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఆ జట్టు వరుసగా అయిదో పరాజయాన్ని చవిచూసింది. భారత్ శనివారం 1-5తో బెల్జియం చేతిలో ఓడిపోయింది. భారత్ తరఫున నమోదైన ఏకైక గోల్ను దీపిక (6వ) సాధించింది. బెల్జియం జట్టులో హెలెన్ బ్రసెహ్ (37వ, 55వ) రెండు గోల్స్ కొట్టగా.. లూసీ బ్రేన్ (41వ), అంబ్రె బల్లెంగిన్ (54వ), ఏంజిల్బెర్ట్ (58వ) తలో గోల్ చేశారు. బెల్జియం మ్యాచ్ ఆద్యంతం ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత జట్టు ఇంతకుముందు ఆస్ట్రేలియా, అర్జెంటీనాలపై రెండేసి మ్యాచ్లో ఓడిపోయింది. ఆదివారం మళ్లీ బెల్జియంతోనే తలపడుతుంది. పురుషుల జట్టుకు ఏడో ఓటమి: భారత పురుషుల హాకీ జట్టు ఆటలో కూడా ఎలాంటి మార్పు లేదు. పురుషుల ప్రో లీగ్ ఐరోపా అంచెలో ఆ జట్టు వరుసగా ఏడో మ్యాచ్లో ఓడిపోయింది. శనివారం 3-6తో బెల్జియం చేతిలో కంగుతింది. దిల్ప్రీత్ సింగ్ (36వ), మన్దీప్ సింగ్ (38వ), అమిత్ రోహిదాస్ (56వ) భారత్ తరఫున గోల్స్ కొట్టారు. అర్జెంటీనా జట్టులో ఆర్థర్ వ్యాన్ డోరెన్ (1వ, 54) రెండు గోల్స్ కొట్టగా.. హెండ్రిక్స్ (28వ), రోమన్ దువ్కోట్ (49వ), స్కాట్స్‌బ్రోయెక్స్ (53వ), టామ్ బూన్ (59వ) తలో గోల్ చేశారు.

# 'మళ్ళీ ఛాంపియన్ కావాలనుకుంటున్నాను'

## నవీన్ ఎక్స్‌ప్రెస్ 'ధకడ్ టోలి' హర్యానా స్టీలర్స్‌కు చేరుకుంది



12 ప్లేయర్ వేలంలో అత్యంత ఉత్తేజకరమైన ఎత్తుగడలలో ఒకటిగా, లెజెండరీ రైడర్ నవీన్ కుమార్ డిఫెండింగ్ ఛాంపియన్స్ హర్యానా స్టీలర్స్‌తో 1.20 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు, ఇది అతను తన స్వదేశానికి తిరిగి రావడాన్ని సూచిస్తుంది మరియు ఉత్తేజకరమైన సీజన్‌గా ఉంటుందని హామీ ఇచ్చే వేదికను ఏర్పాటు చేసింది. తన అద్భుతమైన ఆరు సీజన్ల పదవీకాలంలో దబాంగ్ ఢిల్లీ తరపున 1102 రైడ్ పాయింట్లను సేకరించిన %ఖూఖూ% సీజన్ 8 ఛాంపియన్, తన అరంగేట్రం చేసిన తర్వాత మొదటిసారి %ఖూఖూ% ప్లేయర్ వేలంలోకి ప్రవేశించాడు. స్టీలర్స్ జెర్సీ ధరించడం పట్ల అతను తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. "నేను ఎప్పుడూ హర్యానా స్టీలర్స్ తరపున ఆడాలని అనుకున్నాను, చివరకు నేను ఈ జట్టులో భాగమయ్యాను" అని కుమార్ ప్లేయర్ వేలం తర్వాత చెప్పాడు. "మొత్తం జట్టు మరియు యాజమాన్యం నాపై నమ్మకం ఉంచాయి మరియు నేను ఆ విశ్వాసాన్ని సమర్థించుకోవాలనుకుంటున్నాను. ఇది ఒక ఛాంపియన్ జట్టు, మరియు నేను మళ్ళీ ఛాంపియన్ కావాలనుకుంటున్నాను" అని ఆయన జోడించారు. కుమార్ కొనుగోలు అతన్ని 12 వేలం నుండి 10 మంది కోటీశ్వరులలో ఒకరిగా చేస్తుంది, ఇది లీగ్‌లోని అత్యంత విలువైన ఆటగాళ్ళలో ఒకరిగా అతని హోదాను నొక్కి చెబుతుంది. మరియు సర్వీసెస్ కబడ్డీ జట్టుతో అతని అనుభవంతో, వినయ్, శివం పటారే మరియు విశాల్ టేట్ వంటి యువ ప్రతిభతో ఇప్పటికే నిండిన జట్టుకు అతను అసమానమైన అనుభవాన్ని తెస్తాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌లతో చేరడం గురించి మాట్లాడుతూ, కుమార్ జట్టు ఛాంపియన్‌షిప్ మనస్తత్వాన్ని నొక్కి చెప్పాడు. "మేము డిఫెండింగ్ ఛాంపియన్‌లము, మరియు అందరు ఆటగాళ్లు ఒకే విజేత మనస్తత్వాన్ని పంచుకుంటారు. మేము ఒక సంఘటిత యూనిట్‌గా ఆడతాము. గత సీజన్ కంటే మేము ఇంకా మెరుగ్గా ప్రదర్శన ఇస్తామని మరియు జట్టుకు మా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని మాకు నమ్మకం మరియు నమ్మకం ఉంది."ప్రధాన కోచ్ మన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పనిచేయడం పట్ల నవీన్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకంగా ఉత్సాహంగా ఉంది, అతని ఉద్వేగభరితమైన కోచింగ్ శైలి వర్గాలలో పురాణగాథగా మారింది. "మన్‌ప్రీత్ సర్ అద్భుతమైన ఆటగాడు మరియు ఇప్పుడు అత్యుత్తమ కోచ్ - మనమందరం అతని ఖ్యాతి గురించి విన్నాము మరియు అతని పనిని చూశాము" అని కుమార్ పేర్కొన్నారు. "అతను తన ఆటగాళ్ళను నిరంతరం ప్రేరేపిస్తాడు కాబట్టి అతను తన విధానంలో మక్కువ మరియు దూకుడుగా ఉంటాడు. అతను అపారమైన శక్తిని తెస్తాడు మరియు అతని పద్ధతులు అసాధారణమైనవి. అతని మార్గదర్శకత్వంలో ఆడటానికి నేను నిజంగా ఉత్సాహంగా ఉన్నాను." ఈ ఒప్పందం స్టీలర్స్ కోసం కేవలం ఒక వ్యూహాత్మక సముపార్జన కంటే ఎక్కువను సూచిస్తుంది - ఇది కుమార్‌కు తిరిగి రావడం, అతను తన సొంత రాష్ట్రం యొక్క నిరంతర విజయానికి తోడ్పడటానికి ఆసక్తిగా ఉన్నాడు. "నా సొంత రాష్ట్రం కోసం ఆడటం అంటే నేను నా ఉత్తమ శక్తి కంటే ఎక్కువ ఇవ్వాలి" అని అతను దృఢ సంకల్పంతో ప్రకటించాడు.

"ఈ సీజన్ అద్భుతమైనదిగా ఉంటుంది. ఇది ఖచ్చితంగా అద్భుతంగా ఉంటుంది!" కుమార్ ముగించారు. సీజన్ 12 సమీపిస్తున్న కొద్దీ, ఇప్పటికే బలీయమైన హర్యానా స్టీలర్స్ లైనప్‌లో నవీన్ కుమార్ చేరిక అభిమానులలో ఉత్సాహ స్థాయిలను పెంచింది. ధకాడ్ టోలి ఇప్పుడు పూర్తవడంతో, డిఫెండింగ్ ఛాంపియన్లు మరొక తీవ్రమైన టైటిల్ పరుగును సాధించడానికి మంచి స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది.

# పారిస్ విజేత నీరజ్




పారిస్: భారత జావెలిన్ త్రో సూపర్‌స్టార్ నీరజ్ చోప్రా రెండేళ్లలో తొలి డైమండ్ లీగ్ టైటిల్ను గెలుచుకున్నాడు. 88.16 మీటర్ల త్రోతో పారిస్ డైమండ్ లీగ్లో అతడు విజేతగా నిలిచాడు. తొలి రౌండ్లోనే నీరజ్ ఇంతదూరం త్రో చేశాడు. రెండో రౌండ్లో 85.10మీ త్రో చేసిన అతడు.. తర్వాతి మూడు ప్రయత్నాల్లో ఫౌల్ చేశాడు. ఆరో ప్రయత్నంలో జావెలిన్ను 82.89 మీటర్ల దూరం విసిరాడు. జర్మన్ అథ్లెట్ జులియన్ వెబర్ (87.88) రెండో స్థానంలో నిలిచాడు. బ్రెజిల్కు చెందిన మౌరిసియో డ సిల్వ (86.62) మూడో స్థానం సాధించాడు. తన ప్రదర్శన పట్ల నీరజ్ సంతోషం వ్యక్తం చేశాడు. "నా త్రో పట్ల సంతోషంగా ఉన్నా. నా రనప్ చాలా వేగంగా ఉంది. నా వేగాన్ని నియంత్రించలేకపోయా. కానీ ఫలితం సంతోషాన్నిస్తోంది" అని అన్నాడు. నీరజ్ చివరిసారి 2023 జూన్లో లుసానెలో డైమండ్ లీగ్ టైటిల్ గెలిచాడు. గత నెల దోహా డైమండ్ లీగ్లో అతడు.. 90 మీటర్ల మార్కును అందుకున్న సంగతి తెలిసిందే. అయితే అక్కడ 90.23మీ త్రో తో అతడు రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. వెబర్ (91.06మీ) విజేతగా నిలిచాడు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'కన్నప్ప'లోని ప్రతీ పాత్ర హీరోనే
### -డా.ఎం. మోహన్ బాబు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో శనివారం నాడు 'కన్నప్ప' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూలి .. 'ఆ భగవంతుడి ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రం ప్రారంభమైంది. అంతా ఆ దేవుడి దయ వల్లే జరుగుతుంది. ఆడియెన్స్ ప్రేమ, ఆ దేవుడు ఆశీస్సులు నా బిడ్డ విష్ణుకి ఉండాలని కోరుకుంటున్నాను. ఆ పరమేశ్వరుడు ఇచ్చిన శక్తితోనే ఈ చిత్రాన్ని తీశాం. ఈ మూవీలోని ప్రతీ పాత్ర హీరోలానే ఉంటుంది. ఇందులో నటించిన ప్రతీ ఒక్కరికీ నేను ఎంతో రుణపడి ఉంటాను. నేను మహా భారతం సీరియల్‌ని ఎన్నో సార్లు చూశాను. 'కన్నప్ప' సినిమాను ఆయన అద్భుతంగా తెరకెక్కించారు. రథ సారథిగా ముందుకు తీసుకెళ్లారు. ముఖేష్ రిషి కెరీర్ ఆరంభం నుంచీ మా ఫ్యామిలీతో ఉంటున్నారు. ఈ గిరిజన ప్రతినిధుల్ని పిలవడానికి కారణం ఉంది. కులాలు, మతాలు అనేవి లేవు అని చెప్పడానికి అందరినీ పిలిచాం. తిన్నడు బోయ కులానికి చెందినవాడు. తల్లీతండ్రి తప్ప మరో దైవం లేరని చెప్పేవాడు తిన్నడు. ఆ తిన్నడు కన్నప్పగా ఎలా మారాడన్నదే ఈ కథ. ఆకెళ్ల ఈ చిత్రానికి అద్భుతమైన మాటలు అందించారు. ఆ శివుడి ఆశీస్సులతో మే 27న రాబోతోన్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## 'పెద్ది' హ్యూజ్ యాక్షన్ నైట్ సీక్వెన్స్ షూటింగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం భారీ యాక్షన్ నైట్ సీక్వెన్స్ షూటింగ్ జరుగుతోంది. స్టార్ డీవోపీ రత్నవేలు 'పెద్ది' సెట్స్ నుంచి పవర్ ఫుల్ మోమెంట్‌ను షేర్ చేశారు. గ్లోబల్ స్టార్ తో భారీ నైట్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నట్లు తెలియజేశారు. డీవోపీ రత్నవేలు షేర్ చేసిన స్టిల్ లో రామ్ చరణ్ ఇంటెన్స్ అండ్ బీస్ట్ మోడ్ లో కనిపించారు. ప్రస్తుతం ఈ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమాలో ఈ సీక్వెన్స్ మేజర్ హైలెట్ గా ఉండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## ఘాటి ఫస్ట్ సింగిల్ వైబ్రంట్ ఫోక్ సాంగ్

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్ లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్ లో అందరినీ ఆశ్చర్యపరిచారు. తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్ లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్స్ సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని యు.వి. క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది.



మేకర్స్ తాజాగా జానపద ఊపుతో నిండిన పాట "సైలోరే" సాంగ్ ని విడుదల చేశారు. ఇది ఓ ఎనర్జిటిక్ బ్లాస్టర్‌లా ఉంది. ప్రకృతిసౌందర్యంతో నిండిన అడవులను నేపథ్యంగా చేసుకున్న ఈ ఫోక్ వెడ్డింగ్ యాంథమ్‌లో లీడ్ పెయిర్ ఉత్సవంగా కనిపించి ప్రేక్షకులను అలరించారు. అనుష్క, విక్రమ్ కొత్తగా పెళ్లి అయిన జంటగా సంగీతం, నృత్యం, సాంస్కృతిక వెలుగులతో చుట్టూ ఉంటూ అడవిని రంగుల విందుగా, మేళా తాళాలతో, భావోద్వేగాలతో నింపారు. నాగవెల్లి విద్యాసాగర్ స్వరపరిచిన ఈ మనసును తాకే పాట జానపదపు స్వరాలను భావోద్వేగాలకు మిళితం చేస్తూ అద్భుతంగా వుంది. కృష్ణ రాసిన సాహిత్యం హుషారు వుంది.

## 'డ్యూడ్' నుంచి స్పెషల్ బర్త్ డే పోస్టర్



వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్యూడ్'లో నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ఈ చిత్రం యువతకు నచ్చే ఎంటర్టైనర్ గా ఉండనుంది. ప్రదీప్‌కు జోడీగా "ప్రేమలు" ఫేమ్ మమిత బైజూ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూకు ఫస్ట్‌లుక్ పోస్టర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ మమిత బైజూ బర్త్ డే విషెస్ ని అందిస్తూ ఆమె పాత్రని 'కురళ్'గా పరిచయం చేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో మమిత బైజూ తన బ్యూటీ అండ్ చార్మ్ తో కట్టిపడేశారు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ప్రేమలు"లో తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ తో క్రేజ్ తెచ్చుకున్న మమిత 'డ్యూడ్'తో అద్భుతంగా అలరించడానికి రెడీ అవుతున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

## 'పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' గా అవార్డ్ అందుకున్న మాళవిక మోహనన్



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ మరో ఘనత దక్కించుకుంది. ఆమె ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్‌లో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ గా అవార్డ్ దక్కించుకుంది. ఓటీటీ, వెబ్ ఎంటర్‌టైన్‌మెంట్ కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్స్‌గా ఈ సంస్థకు పేరుంది. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ ఈవెంట్ లో రెడ్ కార్పెట్ పై నడిచిన మాళవిక మోహనన్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాళవిక మోహనన్ ప్రస్తుతం ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన రాజా సాబ్ టీజర్ లో మాళవిక స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంది. ఈ సినిమాతో తెలుగు ఆడియెన్స్‌కు మరింత దగ్గర కానుంది మాళవిక.

## 'యుఫోరియా' చక్కటి మెసేజ్‌తో తెరకెక్కించాం
### - డైరెక్టర్ గుణశేఖర్



విన్నూత్న కథలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్న గుణ శేఖర్ రూపొందిస్తోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'యుఫోరియా'. సమకాలీన అంశాలతో , లేట్ నైట్ కల్చర్, డ్రగ్స్, యువత అనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని గుణ శేఖర్ తెరకెక్కిస్తున్నారు. రిలీజ్‌కు సిద్ధమవుతోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై సాంగ్‌తో మంచి బజ్ క్రియేట్ అయ్యింది. శనివారం రోజున ఈ మూవీ నుంచి 'రామ రామ..' సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భూమిక, విఘ్నేష్ గవిరెడ్డి, రోహిత్, డైరెక్టర్ గుణశేఖర్, నీలిమ గుణ, ఎడిటర్ ప్రవీణ్ పూడి, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, మాస్టర్ అరుష్, యానీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా...చిత్ర దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ "నాతో పాటు రాగిణి, నీలిమ, యుక్త కలిసి 'యుఫోరియా' సినిమాను తీశారు. కుటుంబ సమేతంగా చూసేలా ఈ సినిమాను తెరకెక్కించాం. అందరూ కనెక్ట్ అయ్యేలా ఆహ్లాదకరంగా చక్కటి మెసేజ్‌తో సినిమాను తెరకెక్కించాం. ఫ్లై హై అనే పాటతో అందరినీ మెప్పించిన కాల భైరవ ఇప్పుడు రామ రామ అనే సాంగ్‌తో మన ముందుకు వచ్చారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు మంచి సాహిత్యాన్ని అందించారు. రోహిత్ ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. చాలా రోజుల తర్వాత భూమిక మా సినిమా ద్వారా...చాలా మంచి పాత్రలో రీ ఎంట్రీ ఇచ్చారు" అన్నారు.

## మిత్ర మండలి మొదటి గీతం

జన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. తాజాగా 'మిత్ర మండలి' నుంచి మొదటి గీతం 'కత్తందుకో జానకి'ని నిర్మాతలు విడుదల చేశారు. ఈ గీతావిష్కరణ కార్యక్రమం సాయంత్రం అమలాపురంలోని కిమ్స్ కాలేజ్ లో జరిగింది. రెబల్ స్టార్ కృష్ణంరాజు ఐకానిక్ డైలాగ్ 'కత్తందుకో జానకి'ని తీసుకొని, ఈ తరం మెచ్చేలా అద్భుతమైన పాటగా మలిచారు. ఆర్.ఆర్. ధ్రువన్ స్వరపరిచిన ఈ గీతం.. వినసొంపుగా, అందరూ సరదాగా పాడుకునేలా ఉంది. కాసర్ల శ్యామ్ మరోసారి తన కలం బలం చూపించారు. ఈ సరదా గీతాన్ని ఎంతో అందంగా, అర్థవంతంగా ప్రాశారు. ఇక రాహుల్ సిప్లిగంజ్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. 'మిత్ర మండలి' మొదటి గీతం 'కత్తందుకో జానకి'కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రధాన పాత్రధారులు ప్రియదర్శి, విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ల ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గీతం సాగింది. తమ గురించి తాము ఉల్లాసంగా పాడుతూ.. నేటి %+వట్ల % అలవాట్లయిన రీల్స్, రిలేషన్స్, పబ్జీ గేమింగ్ ఇలా ప్రతిదానిని ప్రస్తావిస్తూ 'కత్తందుకో జానకి' గీతం నడిచిన తీరు కట్టిపడేసింది. ఓ వైపు యువత తమ అలవాట్లను చెప్పుకుంటుంటే, మరో వైపు తల్లిదండ్రులు వారిని తరుముతూ 'కత్తందుకో జానకి' అనడం ఆకట్టుకుంది.



## "కొత్తగా ఉంది" పుట్టినరోజు వేడుకలు




తొలి సినిమా తికమక తండా తోనే సూపర్ హిట్ కొట్టిన హీరోలు రామ్%ం% హరి , సినీ రంగంలో తమదైన శైలిలో రాణిస్తున్న కవలలు ,నేడు యువ హీరోలు రామ్%ం% హరి యొక్క జన్మదిన వేడుకలు, బంగాళాఖాతానికి అతి సమీపంలోని తీర ప్రాంతం మండలంలో జన్మించిన ఇద్దరు కవలలు నేడు టాలీవుడ్ రంగంలో దూసుకుపోతూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుం టున్నారు, సముద్ర తీరానికి ఆనుకుని ఉన్న దివిసీమ ప్రాంతంలోని కోడూరు మండలానికి చెందిన యువ హీరోలు తిరుపతి రామ్%ం% హరి తొలి చిత్రంతో సక్సెస్ సాధించి సినీ రంగంలో రాణిస్తున్నారు. కవలలుగా పుట్టిన హీరోలు తొలి చిత్రంలో కూడా కవలలుగా నటించి ప్రేక్షకులు యొక్క మన్ననలు పొందుతున్నారు , కుమారులను ప్రోత్సహిస్తూ నిర్మాతకు మారిన తండ్రి...సినిమా రంగం మీద కుమారులకి ఆసక్తి ఉండటంతో యువ హీరోలు సినీ రంగ ప్రవేశంలో తండ్రి కీలక పాత్రను పోషించారు. టి ఎస్ ఆర్ గ్రూప్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు యువ హీరో ల రామ్ %ం% హరి తండ్రి కాగా, శ్రీనివాస రావు కుమారుల అభిరుచి అనుగుణంగా వారిని ప్రోత్సహించారు. టి ఎస్ ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై మొదటి సినిమా తికమకతాండ కు నిర్మాతగా వ్యవహరించి ఆ సినిమాలో వారి యొక్క కుమారులను హీరోలుగా పరిచయం చేసి తొలి సినిమాను రూపొందించారు. రామ్ %ం%హరి కవలలుగా నటించి ప్రేక్షకుల మెప్పించారు. వెండి తెరతో పాటు, ప్రస్తుతం ఈ సినిమా 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులకు మన్ననలను పొందుతుంది. మొదటి సినిమానే 119 థియేటర్లపైగా రిలీజ్ చేశారు.

## విజన్ స్టూడియోస్ ఐకాన్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమం

వివిధ రంగాల్లో ప్రతిభ చూపించిన వారి కృషికి మంచి గుర్తింపు ఇవ్వాలనే ప్రయత్నంతో విజన్ స్టూడియోస్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఐకాన్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 పేరుతో అవార్డ్స్ అందించారు. సినీ, విద్యా, వైద్యం, రియల్ ఎస్టేట్...ఇలా పలు రంగాల్లో ఈ అవార్డ్స్ అందించారు. విజన్ స్టూడియోస్ వారు మొదటి సారిగా నిర్వహించిన ఈ అవార్డ్స్ ఈవెంట్ హైదరాబాద్ లోని ఓ హోటల్లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ రంగంతో పాటు ఇతర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ ఈవెంట్ లో అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ - రమేష్ కింద స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తి. పట్టుదలతో కష్టపడే తత్వం కలవాడు. ఆయన విజన్ స్టూడియోస్ స్థాపించి 11 ఏళ్లు గా సక్సెస్ ఫుల్ గా నిర్వహిస్తున్నాడు. ఈ అవార్డ్స్ కార్యక్రమానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. హైదరాబాద్‌ను బాలీవుడ్ సహా అన్ని సినిమాలకు కేంద్రంగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు హైదరాబాద్ లో సినీ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయబోతున్నాం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.